శ్రీః

ఓం గం ఓం గణపతయే నమః

ఆత్మజ్యోతి

ప్రధాన సంపాదకులు : స్వామి అరుళానంద

విజయదశమి శుభాకాంక్షలు

ప్రకాశకులు

అరుళానంద పబ్లికేషన్స్

అరుళానందట్రస్ట్ - శ్రీ లలితానందాశ్రమము

వాడరేవు, చీరాల - 523157, ప్రకాశం జిల్లా, ☎ 08594 - 248237

ఆత్మజ్యోతి

సంపుటి - 11 సంచిక -12 | 1 అక్టోబర్ 2014

విషయసూచిక

		పుట సంఖ్య
శ్రీ మహాగణపతి స్తోత్రమ్		3
శ్రీ సేనాపతిధ్యానమ్	- శ్రీ కుమారతంత్రము నుండి	4
శ్రీ భగవద్గీతా భాష్యార్థప్రకాశికానువాదము		5
Sri Aravinda Sarith Sagara	- Dr. Prema Nandakumar	9
శ్రీ పరశమ్ముమహిమ్నఃస్తోత్రమ్	- వ్యాఖ్యాత - దోర్బల విశ్వనాథశర్మ	14
శ్రీకృష్ణచరితము	- డా॥ గాలి గుణశేఖర్	19
ముద్రలు		22
భగవద్గీత - యజ్ఞము	- సూర్యదేవర రవికుమార్	23
ధనగర్షణము - శివభజనము - అశ్వధాటీకావ్యమ్	- వ్యాఖ్యాత - గరిమెళ్ళ సోమయాజులుశర్మ	26
ఆనందసాగరస్తవః	- వ్యాఖ్యాత - డా॥ ఈ.వి.యస్.మూర్తి	30
బ్రహ్మసూత్రాలు	- వ్యాఖ్యాత - మెళ్ళచెర్వు వేంకటసుబ్రహ్మణ్యశాస్త్రి	33
కల్పనల కల్పవృక్షం - శైశవ లీలలు	- డా॥ రామడుగు వేంకటేశ్వరశర్మ	36
స్వామివారి సందేశము		43
వరదరాజస్తవః	- వ్యాఖ్యాత - డా॥ కె.లక్ష్మీనారాయణ	45
ఆదిత్యహృదయం	- వ్యాఖ్యాత - డా॥ ఈ.ఏ.శింగరాచార్యస్వామి	47
అచ్చతెలుగు కత	- వ్యాఖ్యాత - డా॥ పాపినేని శివశంకర్	53
మహాభారతం - మానవస్వభావచిత్రణ	- డా॥ అప్పజోడు వేంకటసుబ్బయ్య	56
ఆంధ్రనాయక శతక సౌందర్యము	- డా॥ కె. గిరిజాలక్ష్మి	58
నవదుర్గలు		62
శిశుపాలన	- డా॥ కోడూరు ప్రభాకరరెడ్డి	64
విదురనీతిసారము	- మొవ్వ వృషాద్రిపతి	67
గాయత్రీ జయరామమ్	- డా॥ ముళ్ళపూడి జయసీతారామశాస్త్రి	69
తిక్కన కీచకవధ	- డా॥ చింతలపూడి వేంకటేశ్వర్లు	80
శ్రీదేవీఖడ్గమాలా		83
యోగసూత్రాలు	- వ్యాఖ్యాత - చింతగుంట సుబ్బారావు	87
వేదాన్తముక్తావళ్యంతర్గతా 'కేనోపనిషత్'	- శ్రీ బెల్లంకొండరామరాయవిరచితమ్	89
శ్రీ పరాహసరసింహస్వామి అవతారము - విశేషములు	- ఏ.యస్.ప్రసాద్	93
వేదమంత్రము - ఋగ్వేదము	- వ్యాఖ్యాత - రామోరా	96
కామకలావిలాసమ్	- వ్యాఖ్యాత - వెలమకన్ని విశ్వనాథ్	99
వేమనశతకము - యోగరహస్యము	- వ్యాఖ్యాత - డా॥ వై.భానుభవాని	103
ఉమాకల్యాణము	- వ్యాఖ్యాత - రామోరా	108
తెలుగు సాహిత్యంలో ప్రకృతి	- ఆచార్య గోగినేని యోగప్రభావతీదేవి	110
అమరం	- మల్లాది హనుమంతరావు	115
మూలికలు	- స్వామి అరుళానంద	116
వృక్షరాజము : మామిడి చెట్టు - ఆమ్రవృక్షము		118
గ్రంథపరిచయం - గోమాహాత్మ్యము	- డా॥ టి. దక్షిణామూర్తిశాస్త్రి	123

RNI : New Delhi, APTEL 08725/01/12004-TC Rc.No.: C3 1789/2004

ఇందు ప్రచురించబడిన వ్యాసములందలి అభిప్రాయములు ఆయా రచయితలవే

D.T.P. by SANJAY GRAPHICS, Chirala. 9966156263 Printed at : SOWMYA OFFSET, Chirala, 9848088156

ఓం గం ఓం గణపతయే నమః

శ్రీ మహాగణపతి స్తోత్రమ్

శ్రీ తరుణ గణపతి ధ్యానము

శ్లో॥ పాశాంకుశపూపకపిత్థజంబు –
స్వదంతశాలీక్షుమపి స్వహస్తైః ।
ధత్తే సదా యస్తరుణారుణాభః
పాయాత్స యుష్మాంస్తరుణో గణేశః ॥

1. పాశ – త్రాడు; 2. అంకుశ – ఏనుగు కుంభస్థలమునందు బొడిచెడి యాయుధము; 3. పూప – పిండివంట (కుడుము); 4. కపిత్థ – వెలగపండు; 5. జంబు – నేరేడు పండు; 6. స్వదంత – తన దంతము; 7. శాలి – వరికంకులు; 8. ఇక్షు – చెఱుకుగడ – ఈ ఎనిమిదింటిని తన చేతులతో ధరించి బాలసూర్యునివలె ఎఱ్ఱనైన శ్రీతరుణగణపతి ఎల్లప్పుడు మమ్ము రక్షించునుగాక. ✦

శ్రీ గజవాహనస్వామి ధ్యానము

శ్లో॥ ఏకాననం ద్వినయనం వరకుక్కుటౌ చ
వామద్వయే నిశితశక్త్యభయద్వయం చ ।
బిభ్రాణమీశ్వరసుతం తపనాయుతాభం
నిత్యం నమామి గజవాహనమిష్టసిద్ధ్యై ॥

పరమేశ్వరపుత్రుడగు గజవాహనస్వామిని ఇష్టసిద్ధికొఱకు ఎల్లప్పుడు నమస్కరింతును. ✦

శ్రీ భగవద్గీతా భాష్యార్క ప్రకాశికానువాదము

*'శ్రీమద్భగవద్గీత'కు అపరశంకర బిరుదాంకితుడగు 'శ్రీ బెల్లంకొండ రామరాయకవి' రచించిన 'భాష్యార్క ప్రకాశికా' భాష్యము పరమప్రామాణికమైనదిగా పెక్కుఱుచే పేర్కొనబడినది. దీనికి **1956**లో బ్రహ్మశ్రీ మల్లావజ్ఝల వేంకటసుబ్బరామశాస్త్రిగారు ఆంధ్రానువాద మందించగా, దానిని బ్రహ్మశ్రీ కవితా సుబ్రహ్మణ్యం గారు అచ్చొత్తించి పలు గ్రంథాలయము లందు ఆంధ్రదేశమంతటా నిక్షిప్తము గావించి అఖండమైన మేలొనరించిరి. అలభ్యమగు అద్దానిని నేడు 'ఆత్మజ్యోతి పాఠకులకు' అందించుచున్నందుకు అమందానందమొందుచున్నాను.*

(7) – రామోరా

ద్వితీయాధ్యాయము

శ్లో॥ మాత్రాస్పర్శాస్తు కౌన్తేయ! శీతోష్ణసుఖదుఃఖదాః ।
ఆగమాపాయినోఽనిత్యా స్తాం స్తితిక్షస్వ భారత! ॥ **14**

అ. (మీయన్తే గృహ్యన్త ఇతి.) గ్రహింపబడుచున్నవి గాన మాత్రలనబడును. అనగా జ్ఞానేన్ద్రియపంచకమునకు విషయములగు శబ్ద స్పర్శ రూప రస గంధములని యభిప్రాయము. ఈ యవి ఇష్టవిషయములనియు, అనిష్టవిషయములనియును రెండు తెఱంగులు. అందు ఆత్మకు సుఖదాయకములగునవి ఇష్టవిషయములు. దుఃఖకరములగునవి యనిష్ట విషయములు. గ్రీష్మకాలమునందు శీతస్పర్శ సుఖము నిచ్చునట్టిది గాన ఇష్టము. అదియే శిశిరకాలమునందు దుఃఖము నిచ్చుచున్నందున అనిష్టమగును. శిశిర కాలమునందు ఉష్ణస్పర్శ సుఖమునిచ్చునుగాన ఇష్టమగును. అదియే గ్రీష్మకాలమునందు దుఃఖము నిచ్చుచు ననిష్టమగును. ఇట్లే సురభిగంధము సంయోగదశయందు ఇష్టము. అదియే విరహ దశయందు అనిష్టమగును. జ్వరపడినవానికి మధురరసము అనిష్టము. అదియే స్వస్థునకు సుఖకరమగుచు నిష్టమగును. ఈ ప్రకారము శ్రావ్యమగు శబ్దాదులు గూడ సుఖకరము లగునపుడు ఇష్టము లనియు, దుఃఖము నిచ్చునపుడు అనిష్టము లనియు గ్రహింపవలయును. ఇట్లుండ మాత్రాస్పర్శలు సుఖ దుఃఖములనిచ్చుచున్న వను విషయమే ఇచట వివక్షితము. శీతోష్ణపదము దృష్టాంతముకొరకు గ్రహింపబడినది. ఎట్లు శీతస్పర్శ సుఖదము, ఉష్ణస్పర్శ

దుఃఖదము అగుచున్నదో అట్లే **మాత్రాస్పర్శలు కాలానుగుణముగ సుఖదుఃఖముల నిచ్చునవియని యాశయము.** అట్లు గానిచో శీతోష్ణపదములు శ్రోత్రాది విషయములగు శబ్దాదులతోటిగూడ సంబంధించును. అయ్యది యనిష్టము. శీతశబ్దము, ఉష్ణశబ్దము, శీతగంధము, ఉష్ణగంధము, శీతరూపము, ఉష్ణరూపము అనునవి యప్రసిద్ధములు. ఈ యర్థమునందు **"శీతోష్ణే ఇవ సుఖదుఃఖదాః శీతోష్ణసుఖదుఃఖదాః"** శీతోష్ణములవలె సుఖదుఃఖములుగాన శీతోష్ణ సుఖదుఃఖదములు అని సమాసము చెప్పవలయును. లేనిచో మాత్రాస్పర్శలు సుఖదుఃఖముల నిచ్చుచున్నవనియు, స్పర్శవద్ద్రవ్యముతో సంబంధించిన త్వగింద్రియము శీతోష్ణస్పర్శల నిచ్చుననియు జెప్పవలయును.

ఇచట **మాత్రా** పదమునకు ఇంద్రియములని యర్థమును జెప్పి స్పర్శపదమునకు సంయోగమని యర్థమును జెప్పినచో (శబ్దాదిభిః) "శబ్దాదులతో" అను పదమును అధ్యాహారమును జేసికొనవలయును. అందు అరుచిచే పక్షాన్తర మవలంబింపబడినది.

శీత మొకానొకపుడు సుఖదము మరియొకపుడు దుఃఖదము. ఉష్ణ మొకానొకపుడు సుఖదము, మరియొకపుడు దుఃఖదము అగుచున్నవి. అందువలన శీతోష్ణములు నియతరూపములుకావు. సుఖదుఃఖములు మాత్రము యెల్లపుడు నియతరూపములు. సుఖ మొకానొకపుడు సుఖరూపము మరియొకపుడు దుఃఖరూపము గానేరదు. కనుక విషయేంద్రియ సంబంధము వలన కలుగు శీతోష్ణరూపద్వంద్వము, సుఖదుఃఖరూపద్వంద్వమున్ను అవర్జనీయమగుటవలనను, రాకపోకలు గలదగుటవలనను అనిత్యమగుటవలనను, సహింపదగినదని శ్లోకమునకు ఫలితార్థము. ఈ శ్లోకమునందు తితిక్షయను అధికారిధర్మ ముపదేశింపబడినది.

రామానుజ మతము : ఇచట రామానుజులు శబ్దస్పర్శాదులు తన్మాత్రలుగావనియు, అయ్యవి సాశ్రయములయి తన్మాత్రాకార్యము లగుటవలన తన్మాత్రలనబడుచున్నవనియు సూక్ష్మభూతములే తన్మాత్రలనియును జెప్పిరి.

అయ్యది అయుక్తము. **శబ్దస్పర్శాదులే తన్మాత్రలు.** సూక్ష్మభూతములు తన్మాత్ర లన్నను, తన్మాత్రలగు సూక్ష్మభూతములు సాశ్రయ శబ్దస్పర్శాదులే గాని వానికంటె వేరుగాదు. సాశ్రయ శబ్దాదులన మృదఙ్గ కుసుమాదులని యనదగదు. మృదఙ్గ కుసుమాదులు మహాభూత కార్యములుగాని తన్మాత్రాకార్యములు గావు. ఇక మహాభూతములే సాశ్రయ శబ్దాదులని యభిప్రాయ మయినచో నపుడు మహాభూతములనియే జెప్పవలెను. గాని సాశ్రయ శబ్దస్పర్శాదులని జెప్పుట వక్రోక్తియు, వ్యర్థవచనమును యగును. ఇంద్రియాదులుగూడ తన్మాత్రాకార్యములగుచుండ తన్మాత్రాకార్యములను గ్రహించుటలో భూతములను మాత్రమే గ్రహించుటకు నియామకముండనేరదు.

మరియు శబ్దస్పర్శాదులను గ్రహించునట్టి యింద్రియములే శబ్దాదుల కాశ్రయము లన్నచో నపుడు (మీయన్త ఇతి) గ్రహింపబడుచున్నవి గాన మాత్రలు అని ముఖ్యవృత్తియగు నభిధచేతనే నీయర్థమును జెప్పవచ్చును. లక్షణాశ్రయము వ్యర్థమగును. (తన్మాత్రాకార్యములు గాన తన్మాత్రలు) అని.

మరియు 'శీతోష్ణసుఖదుఃఖదాఃʼ అనుచోట శీతోష్ణరూపమయిన సుఖదుఃఖములను యిచ్చునట్టివి యని రామానుజులు అర్థమును జెప్పిరి. అదియును పొసగదు. శీతోష్ణములయొక్క కార్యములగు సుఖదుఃఖములు శీతోష్ణరూపములగుట యసంభవము. గాక యథాక్రమంబుగ శీతోష్ణములు సుఖదుఃఖములకు హేతువగుటకూడ పొసగనేరదు. శీతము హేమన్తకాలమున దుఃఖహేతువును, ఉష్ణము సుఖహేతువును అగుచున్నవి.

శ్లో॥ యం హి న వ్యథయన్త్యేతే పురుషం పురుషర్షభ! ।
సమదుఃఖసుఖం ధీరం సోఽమృతత్వాయ కల్పతే ॥ 15

అ. సుఖ దుఃఖముల యందు సమబుద్ధిగల యేపురుషుని, శీతోష్ణాది ద్వంద్వ పదార్థములు నిత్యాత్మజ్ఞానమునుండి చలింపజేయవో, ఆ పురుషుడు (అనగా నిత్యాత్మ దర్శననిష్ఠుడు ద్వంద్వసహిష్ణువు) ముక్తినొందుటకు సమర్థుడగును. ఇచట వ్యథధాతువు చలనార్థకము. చలనమునకు అపాదానము నిత్యాత్మదర్శనము. ఇందుచే శీతోష్ణాది ద్వంద్వములను సహించినంతమాత్రమున మోక్షము లేదనియు, నిత్యాత్మదర్శనముకూడ నుండిననే ముక్తి లభించుననియు దేలుచున్నది. అట్లుగానిచో శీతోష్ణాది ద్వంద్వములను సహించునట్టి మూఢులగు శూద్రాదులుగూడ ముక్తులు గావలసివచ్చును. ఆత్మజ్ఞానమునందు స్థైర్యముగలవాడే నిత్యాత్మదర్శన నిష్ఠుడగును. ద్వంద్వములను సహించలేక, సుఖదుఃఖములచే బుద్ధి విక్షిప్తమగుచుండ, నాత్మసాక్షాత్కారమునందు (ఆత్మజ్ఞానమునందు) నిష్ఠ నితరాం స్థితి, పురుషునకు దుర్లభమగును. **పురుషర్షభ** యను సంబోధనమువలన పురుష శ్రేష్ఠుడవగు నీకు పురుషాధమునకు వలె నిత్యాత్మదర్శననిష్ఠనుండి భ్రంశముగాని, ద్వన్ద్వ సహనము లేకుండుట గాని యుచితముగాదని వ్యంగ్యమగుచున్నది.

రామానుజ మతము : ఈ శ్లోకమునకు రామానుజు లిట్లర్థమును జెప్పిరి. ధైర్యము గలిగియుండి, పోగొట్టుగొన శక్యముగాని దుఃఖమును సుఖమునుగా దలచుచు తమ జాతి కుచితమగు యుద్ధాది కర్మలయందు ఫలేచ్ఛతోనుండక యున్న నేపురుషుని యుద్ధమధ్యమున (యుద్ధమునందు) జరుగు బాణప్రహారాదులు బాధనొందింపవో అట్టిపురుషుడే అమృతత్వమును (మోక్షమును) సాధించును. దుఃఖమును సహింపలేని నీబోటివాడు మోక్షమును సాధింపలేడు అని.

అయ్యది అసమంజసము. అట్టి పురుషుడు (రామానుజుల వ్యాఖ్యానమున బేర్కొనబడిన విశేషణములు గల పురుషుడు) యుద్ధమునందు మృతి జెందినచో వీరస్వర్గమును సాధించును. జయము నొందినచో పరరాజ్యమును సంపాదించును. లేనిచో నిత్యకర్మ ననుష్ఠించినందున చిత్తశుద్ధిని బొందును. ఇంతియకాని మోక్షమును మాత్రము బొంద

నేరడు. మోక్షము జ్ఞానముచే లభించునుగాని కర్మలచే లభింపనేరదు. మరియు సాంఖ్యప్రకరణమగు నిద్దానియందు కర్మస్వరూపమును జెప్పుట యనుచితము. గాక "పురుషర్షభ" యను పదము కాకుస్వరముచే పురుషాధమ యను నర్థమునుందు ప్రయోగింపబడినట్లు కల్పింపవలయును. పరమార్థము నుపదేశింప దలంచిన భగవంతుడగు శ్రీకృష్ణునకు కాకుస్వరసహితమగు సంబోధనమును జేయుట యెంతమాత్రము యుచితముకాదు. అర్జునుడు నిజముగ పురుషాధముడే యయినచో వానిని గురించి శాస్త్రోపదేశమే యుక్తముగాదు. గనుక రామానుజుల యర్థము అసమంజసమగుచున్నది. ✦ .... (సశేషం)

గణితం

రెండంకెల వర్గాలను సునాయాసంగా సాధించే పద్ధతులను పరిశీలిద్దాం.

5. 17^2; 57^2; ..... 97^2 మొదలైన వాటిని పరిష్కరించే పద్ధతి. పై వాటికి సమాధానంగా ఒకట్లస్థానంలో '9' వుంటుంది. తర్వాత సంఖ్య నుండి '3' తీసివెయ్యాలి.

ఉదా :-

17 × 17 ఒకట్ల స్థానంలో 9

రెండవ స్టెప్ 17−3 = 14

రెండవ స్టెప్‌లో వచ్చిన సంఖ్యను ప్రశ్నలోని పదుల స్థానంలో వున్న అంకెకు తర్వాతి పెద్ద అంకెతో గుణించినట్లయితే వచ్చే లబ్ధం సమాధానంలో పదుల, వందల, (వేల) స్థానాలుగా వుంటుంది.

9

14 × 2 = 28

అంటే 17 × 17 లబ్ధం 289

మరో ఉదాహరణ

57 × 57 ఒకట్ల స్థానం 9

పదుల స్థానం 57 − 3 = 54

వందల, వేల స్థానాలు 54 × 6

3 2 4

3 2 4 9

రచయితలు తమ రచనలను 30 రోజులు ముందుగా ఈ దిగువ చిరునామాకు చేరునటుల పంపగలరు. 'ఆత్మజ్యోతి' మాసపత్రిక ప్రతినెల - 1వ తారీఖుకు విడుదలగును.

చిరునామా :

రావి మోహనరావు, M.Sc., M.A., (Sanskrit)

గౌరవసంపాదకులు 'ఆత్మజ్యోతి'

404, జంజనం కాంప్లెక్స్, 1 టౌన్ పోలీస్‌స్టేషన్ ఎదురు,

చీరాల - 523 155, ప్రకాశం జిల్లా, ఆంధ్రప్రదేశ్.

Cell : 9440115411, E-mail : *ramorasans@gmail.com*

Website : www.samskruti.org/people/ramora/ramoraindex.html



SRI ARAVINDA SARIT SAGARA

- Dr. Prema Nandakumar,
Srirangam.

1. Mahasaraswati's Child

Sri Aurobindo was born on 15th August, 1872 at Calcutta. His father, Dr. Krishna Dhan Ghose was a physician. His mother was Swarnalata, daughter of Rishi Rajnarain Bose. Dr. Ghose already had two sons, Benoybhushan and Manomohan as also a daughter, Sarojini. Sri Aurobindo's younger brother was Barindra Kumar. Even in those distant days, Dr. Ghose had gone to England for higher education. He had been much anglicised and naturally wished for a complete English education for his children. At home he had engaged Miss Pagett to teach the children. Later, he sent his first three sons to the Loretto Convent School at Darjeeling. Here Sri Aurobindo was moving among English children and so was not exposed to his mother-tongue, Bengali.

In 1879, Dr. Ghose took his family to England. The boys were placed with the Rev. William H. Drewett and Mrs. Drewett in Manchester. Sri Aurobindo was hardly seven when he came to England and now began a period of intense learning of languages like English, Latin and French as also subjects like history, geography and arithmetic. No wonder he grew up practically as an English child. Having made the necessary arrangements for the education of his sons, Dr. Ghose returned to India.

Five years later, Sri Aurobindo went to London and joined St. Paul's School, London. Founded in 1509, the School had been giving value-based education for boys in their teens. When Sri Aurobindo joined it, it was known as one of the 'nine great public schools' of England. Here was a perfect student for a perfect school and Sri Aurobindo made rapid progress. He won the Butterworth Prize for Literature and Bedford Prize for history. The Head Master, Dr. Walker took special interest in him for the Indian boy showed exceptional talent not only in studies but in handling the English language creatively. By the time he was nineteen, Sri Aurobindo had quite a wide and deep knowledge of the Classics in Greek and Latin and had got acquainted with Italian and German as well.

Having procured a scholarship, Sri Aurobindo entered the King's College, Cambridge. Here too his academic work was very satisfactory and he even passed his preliminary test for the I.C.S. His brothers also were doing very well

in their studies. However, behind all these academic successes was the harsh reality of being left to fend for themselves in an alien land by their father. Dr. Ghose was a hard-working doctor but the income was not enough and there was an increasing burden on his resources, both financial and emotional, when his wife, Swarnalata became mentally unstable. The boys managed somehow with their scholarships though often it was terrible to survive the English winter with their poor clothing and inadequate food. For Sri Aurobindo these prolems that came upon him perhaps hardened him to face immense challenges successfully in the future.

Dr. Ghose, however, kept up a correspondence with his children. As the years passed, he became less of an anglophile and there were stirrings of patriotism when he saw the Britisher ill-treat the Indians and exploit them as well. In a bid to educate his sons to face the Indian conditions since they would be returning soon to take up jobs in their motherland, Dr. Ghose sent them newspaper cuttings of what was happening in India. Sri Aurobindo derived inspirations from this correspondence. This led to his giving nationalist speeches in the Indian Majlis, an organisation founded by Indian students in 1891 at the Cambridge University. Majlis is a Persian word meaning assembly and it was here that students debated and improved their skills in communicating through English language. Among such students mention may be made of Subhas Chandra Bose and Jawaharlal Nehru. The students were addressed by visiting Indian dignitaries like Lala Lajpat Rai and Gopal Krishna Gokhale. Sri Aurobindo was no doubt an 'eka-santha-graahi'. Along with his academic studies, he made rapid strides with his knowledge of the state of the Indian nation as well. The stirrings of nationalism in him had its quick effect on his immediate future. He rejected the Indian Civil Service as that would mean being a servant of our oppressors. Instead he took up service in the State of Baroda and returned to India in 1893, having passed the Classical Tripos in the First Division., and also secured a prize for Greek and Latin iambics.

Altogether, Sri Aurobindo had spent fourteen years in England all by himself not meeting even his parents. The only relations he knew in the foreign land were his two brothers but each of them was busy in his own way. Astonishingly, he was not de-nationalised at all. He may have dressed as an Englishman but he thought as an Indian. As an I.C.S. probationer, he had begun to learn his mother tongue, Bengali. Obviously he was clear about his future allegiance: it would be to Indian culture, not the West. He indicates this in a poem which he wrote on leaving England. He speaks of the poems he had written, poems which were basically a recreation of the Western ambience, chiefly Greek. But now he was going away, probably for good. The concluding lines of the poem, 'Envoi' makes it clear how he is turning from the West to the East:

"For in Sicilian olive-groves no more
Or seldom must my footprints now be seen,
Nor tread Athenian lanes, nor yet explore
Parnassus or thy voiceful shores, O Hippocrene.

Me from her lotus heaven Saraswati
Has called to regions of eternal snow
And Ganges pacing to the southern sea,
Ganges upon whose shores the flowers of Eden blow."

Two major experiences confronted Sri Aurobindo when he landed in Bombay. Probably he was worrying about the future and how he had remained totally alienated from his natal culture. But all anxieties were set at rest once he landed on the Indian soil. According to him, when he disembarked in Apollo Bunder "a vast calm descended upon him … and surrounded him and remained with him for long months afterwards." The child had come back to its mother, at long last.

His return also made him face a great tragedy. Dr. Ghose who had been ill and was looking forward eagerly to his son's return died of shock when he learnt that the ship in which the young man was traveling had sunk in the sea and all lives were lost. In a letter written to his brother-in-law some months earlier, Dr. Ghose had said proudly:

"Ara, I hope, will yet glorify his country by a brilliant administration. I shall not live to see it, but remember this letter, if you do. I tell you what Oscar Browning, the great son of the father, said to him when he was at tea with one of the dons of his college (he is at King's College, Cambridge now, borne there by his own ability): 'I have been examiner for scholarships for 13 years and during that time there was not presented papers like yours, and your essay was excellent.'"

Actually, Sri Aurobindo was traveling by another ship. If he had lost his father, his mother was also almost lost to him, as her mental illness had become acute and she could not recognize in the grown up young man her little Auro. It is not very clear what she was contending with; perhaps it was hysteria leading to fits and bouts of violence. Dr. Krishnadhan loved his beautiful wife who could write fiction and set up dramas. Whether it was a weakening of the physical frame due to repeated confinements or whether there had been a history of mental depression in the family, the result was sad. After reporting at Baroda, Sri Aurobindo went to Bengal to see her but she could not recognize him easily and she was convinced that this was her Auro only when shown the mark of a cut on his finger that he had sustained when very young. Swarnalata's father Rajnarain Bose and brother Jogendranath must have provided the healing touch for Sri Aurobindo in the days that followed.

Sri Aurobindo settled down to his work in Baroda. The Gaikwar of Baroda was pleased with his quick grasp of the various aspects of administration and ability to drawing up documents. Meanwhile Principal Tait of the Maharajah's College recognizing the multi-pronged scholarship of Sri Aurobindo suggested his helping in the College as Professor of English. By 1904, Sri Aurobindo had become the Vice-Principal of the College. Occasionally he would go to help the Maharajah with government work or fine-tuning the language of official documents and papers. Often the Maharajah would invite him for breakfast to talk over administrative matters. During his Baroda days Sri Aurobindo was taken by the Maharajah to at least two places for holiday, Naini Tal in 1901 and Kashmir in 1903.

As a teacher of English and French literature he became an instant success. He would be remembered for a long time as the best teacher they had come across by his students, as recalled by the famous politician, writer and visionary, K.M. Munshi. A students of those days, Mr. Patkar writes:

"In the beginning he used to give a series of introductory lectures in order to initiate the students into the subject matter of the text… After preparing the student to understand the text … he used to start reading the text, stopping wherever necessary to explain the meaning of difficult and obscure sentences. Then … dictate general lectures bearing on the various aspects pertaining to the text."[1]

Sri Aurobindo loved books, reading and writing. But he knew that the future of India lay in action, not in the hands of mere bookworms. Hadn't he benefitted from the exposure in the Indian Majlis? According to K.R. Srinivasa Iyengar,

"The influence Sri Aurobindo exercised on his students was not of course confined to the class-room, important as it was; he was, besides, the Chairman of the Baroda College Union and Debating Society, and this brought him into contact, though less frequently, with the entire student body. He had to introduce visiting lecturers to the Union; he had to regulate the course of debates in such a way that the best in the students came out and they didn't miss the spirit of intellectual inquiry in the excitement of the moment. His own speeches — though they were not many — were doubtless memorable events in the history of the Union.".[2]

One of the important steps he took when entering the Baroda service was to get a tutor to teach him Bengali. He could read and write in Bengali by now but naturally, he wanted to be good at it since that was a gateway to the best in Indian literature. Soon he was learning Marathi and Gujarati as well. He plunged into Sanskrit studies too and began to translate passages into English as part of his studies. He who had been engaged with Greek, French, Italian and English poetry now familiarized himself with Valmiki and Vyasa, Kalidasa and Bhartrihari. He had a very comfortable salary, a good bungalow to live in and enough space and more to keep his import of books for reading as he was now not only a professor but was also a journalist, having begun his innings in **Indu Prakash** a few months after he came to Baroda. All this gave him no interest in housekeeping as such and the home was a typical bachelor's establishment. His Bengali tutor Dinendra Kumar Roy who lived with him has left behind some reminiscences:: "Desireless, a man of few words, balanced in his diet, self-controlled, always given to study … Sri Aurobindo is not a man of this earth, he is a god come down from heaven by some curse."

All this is an understandable introduction to the life of the future Mahayogi. But, Sri Aurobindo had divine unpredictability about his life which came to the fore when he threw away the chance to become a member of India's Steel Frame, a member of the Indian Civil Service. Now we see him in 1901 advertising for a bride. Nothing to be wondered at though if we get at the

background of his writing exquisite romantic poetry on the theme of Ruru and Pramadvura. He personally selected Mrinalini, the beautiful fourteen-year old daughter of Bhupal Chandra Bose who was living in Ranchi. As desired by him, it was a Hindu marriage with Vedic rites. The great scientist Sir Jagadish Chandra Bose and his wife attended the wedding that was solemnized in April 1901. After traveling to Deogarh to meet his family, the newly weds spent a month in Naini Tal. As Mrinalini was very young, Sri Aurobindo's sister Sarojini also went with them to give the needed help.

It seems to have been a happy marriage with Mrinalini trying to become a perfect housewife, though she must have stood in awe of her husband. He was a very affectionate husband always addressing her as "dearest" and signing as "your loving husband" when writing letters. As the years passed by, however, Sri aurobindo's homelife became more irregular due to his political activism. He was going around giving lectures, sometimes would go away for several days on political work. During such sojourns he would leave her either in her natal home or with his people at Deogarh. Nirodbaran, a prime disciple of Sri Aurobindo writes that it was like the marriage of Sati and Shiva:

"Her entire married life of 18 years was practically passed alone. Her husband was plunged in political work, later in deep meditation on the Supreme in the far South while the wife exiled from him in the North-East lived meditating on him, her single thought dwelling upon her Shiva who had made her his companion, but who could not give her company nor any safe refuge of her own."

Then the day arrived in 1918 when Sri Aurobindo wrote to her that she could come and join him in Pondicherry. "My tapasya is fulfilled. I have attained Siddhi. Come, be a help in my vast work." As a very happy Mrinalini prepared to go to Pondicherry escorted by her father, she fell ill with Asian Flu in Kolkata and passed away on 17th December. She was 32. The loss touched Sri Aurobindo deeply as can be seen in his letter to his father-in-law: :I should be glad if you would send me two or three of her books, especially if there are any in which her name is written. I have of her only her letters and a photograph."

It may be remembered that when Sri Aurobindo was in Alipore jail (1908-1909), a distraught Mrinalini was taken to Mother Sarada Devi. The Mother spoke to her loving words that calmed her and assured her that Sri Aurobindo will be declared innocent and released. However, she added that "he will not lead a worldly life."

Though Sri Aurobindo wrote letters to Mrinalini full of love, the idealistic content could not have brought her any comfort. But she had total faith in him and loved him no end. She did what she was told to do and helped the followers of Sri Aurobindo when they were in need. Nor did Sri Aurobindo ever forget her place in his life as may be seen in the paen to loving togetherness we find in the Book of Love in **Savitri**.

✦ .... to be Contd.

శ్రీ దూర్వాసోముని విరచిత

శ్రీ పరశమ్భుమహిమ్నః స్తోత్రమ్

వ్యాఖ్యాత - దోర్బల విశ్వనాథశర్మ, రామాయంపేట.

ఉపోద్ఘాతప్రకరణమ్

అవతారిక : పై శ్లోకమున అజ్ఞానమునుండి విముక్తుడైన వానికి మృత్యుంజయత్వము కలుగునని చెప్పబడినది. ఈ శ్లోకమున అజ్ఞానముయొక్క పరిణామములైన షట్కోశములతో కూడిన పిండమునందే (జీవించియుండ గానే) పరశమ్భు విజ్ఞానము కలుగవలెనని అట్టివానికే విశ్వరూపత్వము (సర్వాత్మకత్వము) పరశమ్భువునకువలె నేర్పడునని చెప్పబడుచున్నది.

శ్లో॥ పిండే షాట్కోశికేఽ స్మిన్నవవివరపురే పంచభూతేంద్రియాఢ్యే
పుంస్కే స్త్రైణే చ షాండే శివగురువచనైరత్ర విజ్ఞాయసే చేత్ ।
కేనాప్యన్నాసుచిత్తప్రమితినిరుపమానందకోశాంతరాశి-
స్త్వం షోఢాభిన్నమూర్తిః పరశివ స బుధో విశ్వరూపత్వమీయాత్ ॥ 8

ప్రతిపదార్థము : అస్మిన్ = ఈ, షాట్కోశికే = ఆఱు కోశములు గల, నవవివరపురే = తొమ్మిది రంధ్రముల పట్టణమైన, పంచభూతేంద్రియాఢ్యే = అయిదు భూతములతో ఇంద్రియములతో కూడిన, పుంస్కే = పుంలింగము గల, స్త్రైణే = స్త్రీ లింగముగల, షాండే = నపుంసక లింగము గలదియు నైన, అత్ర = ఈ, పిండే = పిండాండమున, షోఢాభిన్నమూర్తిః = ఆఱు విధములైన మూర్తులు గల, అన్నాసుచిత్త ప్రమితి నిరుపమానంద కోశాంత రాశిః = అన్నమయ ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ కోశములు, సాటిలేని ఆనందమయ కోశము చివఱగా గల కోశముల సమూహము గల, త్వమ్ = నీవు, కేన అపి = ఎవని చేతనైన, శివగురువచనైః = పరశివుడే అని చెప్పదగిన గురువు యొక్క మాటలతో, విజ్ఞాయసే చేత్ = తెలియబడిన వాడవగుదువేని, సః = ఆ, బుధః = తెలిసినవాడు, విశ్వరూపత్వమ్ = విశ్వమే రూపముగా గల ఈశ్వరత్వమును, ఈయాత్ = పొందును.

తాత్పర్యము : ఈ పిండాండము ఆఱుకోశములతో నవరంధ్రములతో పంచభూతములతో ఇంద్రియములతో కూడినట్టిది. ఇందులో ఆఱువిధములుగా భిన్నములైన మూర్తులు గలిగిన శమ్భువున్నాడు. పిండాండమని పిలువబడు ఈ దేహమునందే ఆ శమ్భువునెఱిగిన వాడు విశ్వరూపుడైన ఆ శమ్భువే కాగలడు.

వివరణము : ఆత్మ పంచకోశాంతర్వర్తి అని, ఆ పంచకోశములు, అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, ఆనందమయ, నామములు గలిగినది. ఆత్మ పంచకోశ విలక్షణుడని, పిండాండము పంచకోశమని అద్వైత గ్రంథములన్నింటిలో దాదాపుగా ఇట్లే చెప్పబడినది. ఈ శ్లోకమున పిండము (పిండాండము) షాట్కౌశికమని చెప్పబడినది. ఈ శ్లోకమున గూడ ఐదు కోశముల పేర్లే చెప్పబడినవి. ఆఱవ కోశము పేరు చెప్పబడలేదు. కాని షట్కోశములలో ఆత్మ షోఢాభిన్నమూర్తియై ఉన్నదని చెప్పబడినది. అజ్ఞానము మాయా విద్యారూపమున ద్వివిధమై యుండును. వానిలోని అవిద్యారూప (నిద్రాకారణ) ఆనందకోశమైదవది గావున మాయారూప (మహాకారణ) కోశము ఆఱవది యని చెప్పనగును. శ్రీమద్భాగవత శ్రీధరీయ వ్యాఖ్య యందు త్వగ, రుధిర, మేధో, మజ్జా, అస్థి, మాంసము లాఱు కోశములని చెప్పబడినది కావున పిండము షాట్కౌశికము. 2. జీవ దేహములు (పిండములు) త్రివిధములు (1) పుంలింగము, (2) స్త్రీలింగము, (3) నపుంసకలింగము. వానిలో మానవ దేహము నవవివరపురము అని శ్లోకమున చెప్పబడినది. నవవివరములనగా నవరంధ్రములు. వానిలో నొకటి ఊర్ధ్వమున అనగా శిరోమధ్యమున గల బ్రహ్మరంధ్రము. మధ్యమున అనగా ముఖమున గల రెండు చెవులు, రెండు కన్నులు, రెండు ముక్కు పుటములున్ను ఒక నోరు మొత్తమేడున్నవి. అధో రంధ్రములు మలమూత్రములు విసర్జించు నవి రెండు మొత్తము తొమ్మిది రంధ్రములు గల దేహము నవద్వారములుగల నగరము; నగరమును రాజేలు నట్లు దేహము నా జీవుడేలుచుండును అని పురశబ్దముచే తెలియబడుచున్నది. పిండాండము బ్రహ్మాండమును షాట్కౌశికమే అని చెప్పవలెను కాని అవిద్యారూప (నిద్రానందకారణ) కోశమీశ్వరునకు లేదని ఆఱవ కోశము యొక్క పేరు చెప్పకపోవుటచే తెలియుచున్నది. కాని షోఢా భిన్నమూర్తిః అని చెప్పుటచే అన్నమయాద్యానందమయాంత పంచకోశోపాధులలోని ఐదు ఆత్మభేదములు వాని వంటి మాయామయకోశోపాధికే ఈశ్వర భేదమను కలుపుకొన వలెనని షోడా అను పదముచే తెలియజేయబడినది. 3. **'అన్నాసు చిత్త ప్రమితి నిరుపమానంద కోశాంతరాశిः'** అను సమాసమున పంచ కోశముల పేర్లు చెప్పబడినవి. 'ఆనందకోశము నిరుపమమని విశేషింపబడినది. జాగ్రదవస్థలో జీవునకన్నమయ కోశాభిమానముండును. అన్నమయకోశాభిమాన మనగా స్థూల దేహాభిమానము. అది జాగ్రదవస్థాభిమానము కూడ. ఆ అవస్థలో జీవుడు పంచేంద్రియములతో శబ్దస్పర్శ రూప రసగంధముల ననుభవించును, అవి అనుకూలములైనప్పుడు సుఖము ననుభవించును. ఆ సుఖము విషయానంద మనబడును. అది క్షణికము. ఒక్కొక్కప్పుడు దుఃఖమిశ్రము కూడ నగుచుండును. ఆ సుఖానుభవక్షణమునకు ముందు వెనుకల దుఃఖముండును. అందుచే విజ్ఞులు దానిని

సుఖాభాసమందురు. జాగ్రదవస్థలో వలె స్వప్నావస్థలోను విషయానంద ముండును. కాని నిద్రావస్థలో అనగా ఆనందమయ కోశమున ప్రతికూల విషయానుభవాభావమువలన దుఃఖానుభవ ముండదు. కావున అప్పుడదియే ఆనందముగా తోచును. అట్టి ఆనందమునకు సాటిలేదు. కావుననే ప్రతి జీవుడు నిద్రించి ఆ ఆనందము ననుభవించగోరుచున్నాడు. అది కనీసము కొన్ని గంటలైనను ఉండును. కావున జాగ్రత్స్వప్నములలో క్షణిక విషయానందమున కన్న అది విలక్షణముగా నుండును. కావున ఆ ఆనందము నిరుపమమని చెప్పబడినది. 4. శివుడు షోఢాభిన్నమూర్తి అని చెప్పబడినాడు. పంచ భూతములు, చిత్తము మొత్తము ఆఱు శివునకు పీఠములు. మూలాధారాది ఆజ్ఞాపర్యంత చక్రములాఱు. అవియు శివుని పీఠములు; ఈ పీఠము లాఱింటిలో శివుడు ఆఱు విధములైన భిన్నరూపములు ధరించి యున్నట్లుపాసకులు భావించెదరు.

కూడెను లింగమున్ మఱియు ఁగూడిన దింద్రియపంచకమ్మిటన్
కూడిన వైదుభూతములు కోశములాఱు నవోరురంధ్రముల్
కూడిన యిట్టి పిండమునఁ గూడిన షడ్విధ భిన్నమూర్తి యె
వ్వాడొకొ వాని సద్గురుకృపన్ గను విజ్ఞుడు విశ్వరూపుడౌ.

అవతారిక : పై శ్లోకమున తన షాట్కౌశిక పిండమునందే శివుని సాక్షాత్కరించు కొనిన జ్ఞాని విశ్వరూపత్వమును పొందునని చెప్పబడినది. ఈ శ్లోకమున ఆ విశ్వరూపత్వము వివరింప బడుచున్నది.

శ్లో॥ సర్వేశ! శ్రీపురేశ! త్రిభువనభవనవ్యక్తయః శక్తయస్తే॒
నంతాద్యాః శ్రీపరాద్యాః నిరవధివిభవా మాతృకాంతాః క్షకాంతాః ।
విజ్ఞాతాః స్యుః స్వరూపే యది శివగురుణా విశ్వదృశ్యప్రపంచాః
స్వాత్మజ్యోతిర్విలీనాన్ విదధతి విదుషో యోగినః సైవ ముక్తిః ॥ 9

ప్రతిపదార్థము : సర్వేశ! = ఓ సర్వేశ్వరా!, శ్రీపురేశ = శ్రీపురప్రభూ!, త్రిభువనభవన వ్యక్తయః = లోకత్రయము అను భవనమును వెలయించు, నిరవధివిభవాః = అంతులేని వైభవముగల, అనంతాద్యాః = అనంత మొదలగు, క్షకాంతాః = క్ష అంతమందుగల, మాతృకాంతాః = వర్ణమాలాభిమాని కాంతలు, శ్రీ పరాద్యాః = శ్రీ పర మొదలైన, మాతృకాంతాః = మాతృకచివఱగల శక్తులు, తే = నీయొక్క, శక్తయః = శక్తులు, శివగురుణా = శివగురువు యొక్క అనుగ్రహము చేత, స్వరూపే = స్వరూపము నందు, విజ్ఞాతాః స్యుః = తెలియబడిన వైనచో, విశ్వదృశ్యప్రపంచాః = దృశ్యప్రపంచములనన్నింటిని, స్వాత్మజ్యోతిర్విలీనాన్ = తన ఆత్మయను వెలుగున విలీనమైన వానినిగా, విదధతి =

చేయును, సా ఏవ = అదియే, విదుషః = జ్ఞానియైన, యోగినః = యోగికి, ముక్తిః = ముక్తి.

తాత్పర్యము : ఓ సర్వేశ్వరా! శ్రీపురేశ్వరా! పరా, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా, కుండలినీ, మాతృకా అను పేర్లు గల శ్రీపరాదులు (శక్తులు) అంతులేని విభవము గలవి. అనంతాదిమాతృకల అంతమున క్ష అనుమాతృక ఉండుటచే ఆ అనంతాదులు క్షకాంతములు. అవియన్నియు గురుకృపచే స్వరూపమున తెలియబడిన వైనచో విశ్వమందలి దృశ్యప్రపంచములన్నియు స్వాత్మజ్యోతి విలీనములగునట్లు ఆ శ్రీపరాదులు అనంతాదులునైన మాతృకలు (మాతృకాంతలు) చేయును. అట్లు చేయుటలో వాని విభవము నిరవధికము. అవి త్రిభువన భవనమును వ్యంజింపజేయగల శక్తులు. కావుననే విశ్వ స్వరూపముననే అవి యన్నియు విలీనములగుట జ్ఞానియైన యోగికి ముక్తి లభించుట.

వివరణము : శ్రీ శమ్భువు సర్వేశ్వరుడు. బ్రహ్మాండముల అవతలనున్న శ్రీపురమునకు ఆతడు ప్రభువు. పరా, ఇచ్ఛా, క్రియా, జ్ఞాన, కుండలినీ, మాతృకా అను నామములు గల్గి పర ఆదియందు మాతృక అంతమందుగల ఆతని శక్తులు త్రిభువనమను భవనమును వ్యంజింపజేయును. తిరిగి దానిని స్వాత్మజ్యోతి యందు విలీనము చేయును. వాని వైభవము నిరవధికము. ప్రలయకాలమున ఆ శక్తులు సమస్త దృశ్యప్రపంచములను స్వాత్మరూపుడైన శివుని యందు లయింపజేసి తిరిగి సృష్టికాలమున బహిర్గతము చేయుచుండును. ఆ శమ్భువే నేనను జ్ఞానము కల యోగికి కూడ దృశ్య ప్రపంచముల విలీనమొనరించి ముక్తిని కలిగించున వాశక్తులే. 2. శబ్దమే అర్థప్రపంచమును సృజించు మాతృక కావున అకారాది క్షకారాన్త వర్ణములకు మాతృక అని లేక మాతృకలు అని పేరు ఏర్పడియున్నది. ఆ శబ్దప్రపంచమున కంతటికి మూల శబ్దము వాక్కు **పర** యనబడును. అది సృష్ట్యాదిలో శ్రీశమ్భువునందే లీనమై యుండును. అతనికి త్రిభువనముల సృజించునిచ్ఛ ఏర్పడినప్పుడు ఆ పరా (శబ్ద) శక్తి **పశ్యంతి** యగును. అది శ్రీశమ్భువు యొక్క ఇచ్ఛాశక్తి పరిణామము. తరువాత ఆ పశ్యంతి **మధ్యమ** యగును. ఆ దశలో 'ఇచ్ఛాశక్తిచే ఉచ్ఛ్వానమైన (ఉబ్బిన) బీజము ద్విధాభూత మగును. శబ్దము అర్థము అను భేదమును పొందును. అట్లు భేదింప బడినప్పుడు దృగ్దృశ్య భేదమేర్పడును అనగా జ్ఞానశక్తి వికసించును. ఆ తరువాత ఆ మధ్యమ **వైఖరిగా** పరిణమించును. ఆ వైఖరి యే అకారాది క్షకారాన్త మాతృక. ఇది శ్రీశమ్భువు యొక్క క్రియాశక్తి రూపము కావున సమస్తమైన అర్థప్రపంచము సృజించుటకు హేతువు. అందుచేతనే అకారాది క్షకారన్త మాతృకలు విశ్వమునకు మాతలు అనగా మాతృక (కాంత)లు. మాతలైన కాంతలు అని శ్లోకమున పేర్కొనబడినది. మరొక విధముగా,

పరాశక్తి, ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియాశక్తి, కుండలినీశక్తి, మాతృకాశక్తి అను ఆఱు శక్తులు పరాద్యులు మాతృకాంతలు. భిన్నభిన్న తంత్రశాస్త్ర గ్రంథములలో మాతృకల పేర్లు భిన్నభిన్నముగానున్నవి. శ్రీలలితా సహస్ర నామ స్తోత్రమున విశుద్ధి చక్రములోని మొదటి మాతృక 'అ'. దాని పేరు **అమృత** అని, అమృతాది మహాశక్తి సంవృతా అను నామము తెలియజేయగా ఈ స్తోత్రమున దాని పేరు **అనంత** అని చెప్పబడినది. చివర మాతృక 'క్ష' దాని పేరు **క్షక** అని చెప్పబడినది. క్షక శబ్దము స్వార్థక ప్రత్యయాంతము. 2. ప్రపంచసారమున ఏబదివర్ణములు ఓంకార ప్రభవములని చెప్పబడినది. అనగా మాతృక (వర్ణమాల) ఓంకార ప్రభవము అని చెప్పినట్లైనది. ఓంకారము నందలి అకారము నుండి పది బ్రహ్మకలలు, ఉ కారము నుండి పది విష్ణుకలలు, మకారము నుండి పది రుద్రకలలు, బిందువు నుండి నాలుగు (ఈశ్వర) కలలు, నాదము నుండి 16 (సదాశివ) కలలు పుట్టినట్లు చెప్పబడినది. ఈ శ్లోకమున అనంతాద్యాఃఅని వర్ణ(మాల) దేవతలలో అనంత మొదటిదని చెప్పబడగా ప్రపంచసారమున ఆమె చివరి దేవతగా చెప్పబడినది. ప్రపంచసారము ననుసరించి **అనంతాద్యాఃఅను** పాఠమును **అనంతాంతాఃఅని** సరిచేసికొనవచ్చును. లేదా దూర్వాసోమహర్షి చెప్పిన అనంతాద్యకలలు తంత్రాంతరమునకు సంబంధించినవి కావచ్చును.

ఆదులు క్షాంతలై చను ననాదులనంతలు శ్రీపరాది వి
శ్వాది నిశాంతబోధక మహావిభవాధిక శక్తి మాతృకల్
సాదరదేశికోక్తుల నిజాత్మ వసించెదరం చెఱింగినన్
వేది చిదగ్ని దృశ్యముల వ్రేల్తురు ముక్తియనంగ నిద్దియే. ✦ .... (సశేషం)



శ్రీకృష్ణ చరితం

డా॥ గాలిగుణశేఖర్, తిరుపతి.

మూడవ స్కంధం

ప్రాకృత సృష్టులు ఆరు. అవి –

1. మహత్తత్త్వం – పరమేశ్వర సాన్నిధ్యంలో గుణభేదం పొందుతుంది.

2. ద్రవ్యజ్ఞాన క్రియాత్మకమైన అహంకార తత్త్వం.

3. శబ్ద స్పర్శ రూప రసగంధాలనే పంచ తన్మాత్రల ద్రవ్యశక్తితో కూడిన పంచభూతాల సృష్టి.

4. కర్మ జ్ఞానేంద్రియాల సృష్టి.

5. సాత్త్విక – అహంకారాల వల్ల పుట్టిన దేవతా గుణాలు – ఇది మనోమయం.

6. ప్రాణి సమూహానికి అజ్ఞాన కృతాలైన ఆవరణ విక్షేపాలు కలిగించే తామస సృష్టి.

వైకృత సృష్టులు మూడు

7. పూలు పూయకనే ఫలించే రావి, మేడి, పనస, మఱ్ఱి మొదలైన వనస్పతులు, పూచి ఫలించిన వెంటనే నశించే వడ్లు, యవలు, పెసలు మొదలైన ఓషధులు, పైకి ఎగబ్రాకటానికి వీలులేని మాలతి, మల్లె మొదలైన తీగలు, దృఢమైన వేళ్ళతో నేలపై వ్యాపించే దుబ్బులు, పొదలు, పుష్పించి పండ్లనిచ్చే మామిడి మొదలైన చెట్లు, అవ్యక్త చైతన్యంతో పైకి తిరుగుతూ తమోమయాలై లోపల మాత్రమే స్పర్శజ్ఞానం కలిగి కదలలేనివైన (కొండ మొ॥) ఈ **ఆరూ ఏడవ సృష్టి.** 8. రేపు అనే జ్ఞానం లేకుండా, ఆహారాదులందు మాత్రమే ఆసక్తి కలిగి, వాసన చూసి తెలుసుకోగల వాటిని గ్రహిస్తూ మనస్సులో ఆలోచన చెయ్యలేనివి :– చీలిన గిట్టలున్న ఎద్దు, బఱ్ఱె, మేక, జింక, పంది, ఒంటె, గురుపోతు, నల్లచారల దుప్పి, పొట్టేలు మొదలైన తొమ్మిది, చీలని గిట్టలున్న గాడిద, గుర్రం, కంచరగాడిద, గౌరమృగం, శరభమృగం, చమరీమృగం మొదలైన ఆరు, అయిదుగోళ్ళున్న కుక్క, నక్క, తోడేలు, పులి, పిల్లి, కుందేలు, ఏదుపంది, సింహం, కోతి, ఏనుగు, తాబేలు, ఉడుము మొదలైన పన్నెండు – ఇవన్నీ నేలమీద సంచరించేవి. మొసలి మొదలైన జలచరాలు, రాబందు, గద్ద, కొంగ, డేగ, తెల్లపిట్ట, గబ్బిలం, నెమలి, హంస, బెగ్గురు పక్షి, జక్కవ, పిట్ట, కాకి, గుడ్లగూబ మొదలైన ఆకాశంలో తిరిగే తిర్యక్కులు – అయిన ఇరవై ఎనిమిది **భేదాలు ఎనిమిదవ సర్గ** (సృష్టి.)

9. మానవసృష్టి – ఇది రజోగుణంతో ప్రేరేపింపబడి, కర్మలు చెయ్యడంలో నేర్పుగలిగింది. దుఃఖంలోనూ సుఖం కోరేది.

దేవసర్గం

ఎనిమిది విధాలు 1. విబుధులు 2. పితృదేవతలు 3. సురలు 4. గంధర్వులు, అప్సరసలు 5. యక్షులు, రాక్షసులు 6. భూతప్రేత పిశాచాదులు 7. సిద్ధచారణ విద్యాధరులు 8. కిన్నర కింపురుషులు

కల్పారంభంలో ఇలాగే తన్ను తాను సృష్టించుకుంటూ, రజోగుణంతో కూడినవాడై, సృష్టికర్తగా తన స్వరూపమే అయిన విశ్వాన్ని కల్పించాడు. ఈశ్వరుడి మాయా విశేషంవల్ల ఈ సృష్టి – నదుల్లోని నీటి సుడులలో తిరిగే చెట్లవలె ముందు వెనుకలు తెలియకుండా ఉంటుంది.

ప్రపంచం పుట్టుకను గురించి ఈ విధంగా తెలియజేసిన మైత్రేయుడు తర్వాత కాల లక్షణాన్ని వివరిచాడు.

కాలస్వరూపం

భగవంతుడి సృష్టికి అంతులేదు.

సూర్యకాంతి ప్రసరించే సమయంలో మన కంటికి కన్పించే చిన్న చిన్న రేణువులలోని ఆరవ భాగానికి **పరమాణువు** అని పేరు. ఆ పరమాణువు మీద సూర్యకిరణం ఒకవైపు నుంచి మరొక వైపుకు పయనించే కాలానికి **సూక్ష్మకాల**మని పేరు. రెండు పరమాణువులు ఒక **అణువు.** మూడు అణువులు ఒక **త్రసరేణువు.** మూడు త్రసరేణువులు ఒక **త్రుటి.** నూరు త్రుటులు **వేధ.** మూడు వేధలు **లవం.** మూడు లవాలు ఒక **నిమేషం.** మూడు నిమేషాలు ఒక **క్షణం.** అయిదు క్షణాలు ఒక **కాష్ఠ.** పది కాష్ఠలు ఒక **లఘువు.** పదిహేను లఘువులు ఒక **నాడి.** రెండు నాడులు ఒక **ముహూర్తం.** ఆ నాడికలు ఆరు లేదా ఏడు అయితే ఒక **ప్రహరం.** దాన్నే **యామం లేదా జాము** అంటారు. నాలుగు జాములు ఒక **పగలు.** మరో నాలుగు జాములు **రాత్రి.** ఈ రెండూ కలిసి మానవులకు ఒక దినం అవుతుంది. పదిహేను దినాలు ఒక **పక్షం. శుక్ల, కృష్ణ** పక్షాలు అని రెండు పక్షాలు. ఆ రెండూ కలిస్తే ఒక నెల. ఇది పితృదేవతలకు ఒక దినం. రెండు నెలలు ఒక **ఋతువు.** ఆరునెలలు ఒక **అయనం. ఉ**త్తర దక్షిణ అయనాలని రెండు కలిస్తే పన్నెండు నెలలున్న ఒక **సంవత్సరం** అవుతుంది. ఈ సంవత్సరం **దేవతలకు** ఒక దినం. (సూర్యుడు మేషం మొదలైన పన్నెండు రాశులలో పయనించే కాలం సంవత్సరం. దీన్నే **మహత్కాలం** అంటారు.) నూరు సంవత్సరాలు మానవుల పరమాయువు.

సూర్యగమనం వల్ల **సౌరమానం, చాంద్రమానం, నక్షత్రమానం** అనే భేదాలతో సంవత్సరకాలం ఏర్పడుతుంది. ఇది **సంవత్సరం, పరీవత్సరం, ఇడావత్సరం, అనువత్సరం, వత్సరం** అనే అయిదు భేదాలు కలిగి ఉంటుంది.

సూర్యుడు కాలరూపమైన తన శక్తితో జీవ సృష్టిని అనుకూలం చేసుకుంటూ ఆయుస్సును హరిస్తూ, మానవుల విషయాసక్తిని పెంచుతూ, కోరికలు కలవారికి యజ్ఞాల ద్వారా స్వర్గఫలాన్ని సమకూరుస్తూ ఆకాశంలో పరుగెడుతుంటాడు. అటువంటి సూర్యభగవానుణ్ణి ఆరాధించమని మైత్రేయుడు విదురునితో అన్నాడు.

దేవతల 360 రోజులు (మానవుల 360 సంవత్సరాలు) ఒక **దివ్య సంవత్సరం** అవుతుంది. **కృతయుగం** నాలుగువేల దివ్యసంవత్సరాల ప్రమాణం కలిగి ఉంటుంది. దాని సంధ్యాకాలం ఎనిమిది వందల దివ్యవత్సరాలు. మొత్తం 4800 దివ్యవత్సరాలు. **త్రేతాయుగం** 3000 దివ్య వత్సరాలు. సంధ్యాకాలం 600 దివ్య వత్సరాలు. మొత్తం 3600 దివ్య సంవత్సరాలు. **ద్వాపరయుగం** 2000 దివ్య సంవత్సరాలు. సంధ్యాకాలం 400. మొత్తం 2400 దివ్య వత్సరాలు. **కలియుగం** 1000 దివ్యవత్సరాలు. సంధ్యాకాలం 200. మొత్తం 1200 దివ్యవత్సరాలు. సంధ్యాంశల మధ్యకాలంలో ధర్మం అధికంగా ప్రవర్తిల్లుతుంది. సంధ్యాంశలో అల్పంగా ఉంటుంది.

భూలోకం, భువర్లోకం, స్వర్లోకం కంటే పైన **సత్యలోకం** ఉంటుంది. అందులోని బ్రహ్మకు వెయ్యి చతుర్యుగాలు. (12000 దివ్య సంవత్సరాలు, 43,20,000 మానవ వత్సరాలు ఒక చతుర్యుగం. 432 కోట్ల మానవ సంవత్సరాలు వెయ్యి చతుర్యుగాలు) గడిస్తే ఒక పగలు అవుతుంది. అలాగే రాత్రిపూట కూడా. బ్రహ్మ నిద్రిస్తే ప్రళయం వస్తుంది. మేల్కొంటే లోకాలు మళ్ళీ పుడతాయి.

71 చతుర్యుగాలు ఒక **మన్వంతరం.** అంటే ఒక మనువు జీవితకాలం. ఇటువంటి 14 మన్వంతరాలు బ్రహ్మకు ఒక్కదినం. దేవతలు, మునులు, సప్తర్షులు భగవంతుడి అంశలో మనువులుగా పుట్టి లోకాలను పాలిస్తారు. ఈ మన్వంతరాలలో శ్రీహరి పితృ, దేవ, పశు, పక్షి, మానవరూపాల్లో జన్మించి ఆత్మశక్తితో పౌరుష ప్రతాపాలతో విశ్వాన్ని పరిపాలిస్తాడు.

బ్రహ్మ రాత్రి రాగానే నిద్రిస్తాడు. అప్పుడాతని శక్తిసామర్థ్యాలు అంధకారంతో ఆవరింపబడతాయి. విష్ణువు యొక్క శక్తిరూపమైన **సంకర్షణాగ్ని** విజృంభిస్తుంది. ఆ అగ్ని జ్వాలలు ముల్లోకాలను దహించి వేస్తాయి. ప్రళయ కాలంలో ప్రచండ వాయువులు వీస్తాయి. ఆ వాయు వేగానికి ఉప్పొంగిన సముద్రజలాలు అన్నింటిని ముంచివేస్తాయి. ఆ

మహాసముద్రం మధ్య శేషశయ్యమీద యోగనిద్రాముద్రితుడై శయనించి ఉన్న విష్ణువు ఉదరంలో అన్ని లోకాలు విలసిల్లుతుంటాయి.

మానవుల ఆయుస్సు నూరుసంవత్సరాలైనట్లే బ్రహ్మదేవుడి పరమాయువు కూడా వంద సంవత్సరాలే. అందులోని మొదటి సగాన్ని **పూర్వ పరార్ధం** అని, రెండవ సగాన్ని **ద్వితీయ పరార్ధం** అంటారు. పూర్వ పరార్ధకాలం **బ్రహ్మకల్పం** అవుతుంది. కల్పం మొదట్లో బ్రహ్మ పుట్టడం వల్ల దానికాపేరు. దీన్నే **శబ్దబ్రహ్మం** అని కూడా పేర్కొంటారు.

అన్ని లోకాలకు ఆశ్రయమై ఉండే పద్మం పంకజనాభుడి నాభి అనే సరస్సు నుండి ఉద్భవించిన కాలం **పద్మకల్పంగా** ప్రసిద్ధి గాంచింది. ద్వితీయ పరార్ధం మొదట శ్రీహరి వరాహరూపం ధరించినప్పుడు **వరాహకల్పం** అవుతుంది. ఆ వరాహకల్పమే ప్రస్తుతం జరుగుతూ ఉంది. ✦ .... (సశేషం)

ముద్రలు

6. PRANA MUDRA - MUDRA OF LIFE



Method:

Bend ring finger and little finger and touch the tip of thumb with their tips keeping the remaining two fingers stretched.

Speciality:

As it is the mudra of life, it improves the power of life. Weak people become strong. It reduces the clamps in blood vessels. If we practice it regularly, we will become active.

Time Duration:

No specific time duration. One can practice it any time.

Benefits:

It improves immunity.

Improves the power of eyes and reduces eye elated diseases.

It removes the vitamin deficiency and fatigue.

భగవద్గీత - యజ్ఞము

- డా॥ సూర్యదేవర రవికుమార్, గుంటూరు.

భగవద్గీత పాఠకులకు బోధించే విషయాలలో యజ్ఞాచరణము ఒకటి. "జుషీధామ్ యజ్ఞమ్" - యజ్ఞాన్ని సేవించు - అని వేదము ఉపదేశిస్తున్నది. (అథర్వ -5-2-6-8) 'యజ్ఞో వై శ్రేష్ఠతమం కర్మ' అన్న శతపథబ్రాహ్మణవచనాన్ని బట్టి యజ్ఞమనగా అత్యుత్తమ కార్యము. లోకానికి మేలు కలిగించే కార్యాలన్నీ కూడా యజ్ఞములు గానే భావించవచ్చు. యజ్ఞాచరణవలన జ్ఞానసముపార్జన కూడా కలుగుతుందని యత్+జ్ఞ అన్న శబ్దనిష్పత్తి తెలుపుతున్నది. దేవపూజ, సంగతికరణము, దానము అన్న అర్థాలు గలిగిన 'యజ' ధాతువు వలన కూడా యజ్ఞ శబ్దము ఏర్పడుతుంది. ఈ ధాత్వర్థమును బట్టి యజ్ఞమున దేవతలకు సత్కారము, వివిధ ఉత్తమ పదార్థాల సేకరణ, దానము జరుగునని గ్రహించగలము. భగవద్గీత యజ్ఞమును గూర్చి ఇలా చెపుతున్నది.

యజ్ఞదానతపఃకర్మ న త్యాజ్యం కార్యమేవ తత్ ।
యజ్ఞో దానం తపశ్చైవ పావనాని మనీషిణామ్ ॥ (18-5)

యజ్ఞము చేయదగిన కర్మ. ఇది మనుష్యులను పవిత్రులుగా తీర్చిదిద్దుతుంది అని దీని భావము.

మానవుడు ప్రతిదినము పంచమహాయజ్ఞాలను చేయాలన్నది శాస్త్రనిర్దేశము. బ్రహ్మయజ్ఞము, దేవయజ్ఞము, పితృయజ్ఞము, అతిథియజ్ఞము, వైశ్వబలిదేవయజ్ఞము అనబడే ఈ పంచమహాయజ్ఞాలలో **దేవయజ్ఞమును** గురించి **భగవద్గీత** బోధించే విషయాలను గమనిద్దాం.

యజ్ఞమునకు అగ్నిహోత్రము తొలి మెట్టు. అగ్నిహోత్రక్రియకే దేవయజ్ఞమని పేరు. అనగా దేవతల కొరకు చేయబడే కర్మ. మరి దేవతలంటే ఎవరు?

"అగ్నిర్దేవతా వాతో దేవతా సూర్యో దేవతా చంద్రమా దేవతా వసవో దేవతా రుద్రా దేవతా ఆదిత్యా దేవతా మరుతో దేవతా విశ్వేదేవా దేవతా బృహస్పతిర్దేవతా ఇంద్రో దేవతా వరుణో దేవతా" (యజు. 14-20)

అని మొత్తం 34 మంది దేవతలు (8మంది వసుదేవతలు, 11 మంది రుద్ర దేవతలు, 12 మంది ఆదిత్య దేవతలతో కలిపి) పై మంత్రములో చెప్పబడ్డారు. వీరు దివ్యగుణము గలవారు గనుక దేవతలైనారు. "దేవో దానాద్వా ద్యోతనాద్వా దీపనాద్వా ద్యుస్థానో భవతీతి వా" అని యాస్కమహర్షి నిరుక్తములో దేవత లక్షణాన్ని నిర్వచించాడు. ఈ దేవతలు మానవుని నిత్యజీవితముతో సంబంధము గలవారు. మానవులకు సహాయకారులు. మానవులకే కాదు సమస్తప్రాణులకు కూడా సహాయకారులు. ఉదాహరణకు భూమి ఒక దేవత. ప్రాణుల జీవికకు ఆవశ్యక పదార్థాలనిన్నటిని భూమే సమకూర్చుతుంది. అలాగే అగ్ని, వాయువు మొదలైనవి. ఈ దివ్యగుణములు గల దేవతలను మనం నిత్యం ఉపయోగించుకొంటూ వాటిని అపవిత్రం చేస్తున్నాం. ఆహారాన్ని మలంగాను, జలాన్ని మూత్రంగాను, శుద్ధవాయువును బొగ్గుపులుసువాయువుగాను మార్చుతున్నాం. మలిన పరచ బడిన యా దేవతలను సంస్కరించటానికే **అగ్నిహోత్రక్రియ** ఏర్పాటు చేయబడింది. ఈ యజ్ఞక్రియలో అగ్నిని ప్రతిష్ఠించి ప్రజ్వలింపజేసి దానిలో నేతిని, ఓషధులను ఆహుతులుగా ఇస్తారు. అగ్నిలో ఆహుతి చేయబడిన ఈ పదార్థాలు వ్యర్థాలు కావు. అవి అగ్నివలన సూక్ష్ములై గాలిలో కలిసి తద్వారా ప్రాణుల శరీరంలో చేరి వాటికి ఆరోగ్యాన్ని, బలాన్ని చేకూర్చటమే కాక లోకానికంతటికీ శ్రేయస్సును కలిగిస్తాయి. ఈ విషయం ఈ క్రింది గీతా శ్లోకంలో చెప్పబడింది.

దేవాన్ భావయతానేన తే దేవా భావయంతు వః ।
పరస్పరం భావయంతః శ్రేయః పరమవాప్స్యథ ॥ (3-11)

మానవులారా! ఈ యజ్ఞముతో మీరు దేవతలను భావింపుడు. అనగా సంస్కరింపుడు. అప్పుడు ఆ దేవతలు మిమ్ములను ఆదరించుతారు. అనగా వృద్ధి చెందించుతారు. ఈ విధమైన పరస్పర భావనలతో – ఆదరసత్కారాలతో పరమ శ్రేయస్సును అనుభవింతురు గాక! అని గీత ఉపదేశిస్తున్నది.

యజ్ఞక్రియ వలన సంస్కరించబడిన భూమి, వాయువు మొదలైన దేవతలు యజ్ఞకర్తలకు, తదితరులకు ఇష్టభోగాలను ఇస్తారు. కాబట్టి ఆ దేవతలచే ఇవ్వబడిన పదార్థాలను మరల యజ్ఞం ద్వారా వాటికి అర్పించకుండా మనం అనుభవించటం శ్రేయస్కరం కాదు. అలా చేసినవారు దొంగతనము చేసినవారే అవుతారని గీత ప్రవచిస్తున్నది.

ఇష్టాన్ భోగాన్ హి వో దేవా దాస్యంతే యజ్ఞభావితాః ।
తైర్ దత్తానప్రదాయైభ్యో యో భుంక్తే స్తేన ఏవ సః ॥ (3-12)

పూర్వం ఇంటింటా యజ్ఞక్రియ జరుగుతూ ఉండేది. కాలక్రమేణ

నిత్యాగ్నిహోత్రులు కొందరే ఉండేవారు. ఇతరులు ఇళ్ళలో వండిన ఆహారాన్ని పొయ్యి మీద నుండి క్రిందికి దించే ముందు ఆ ఆహారంలో కొద్ది భాగాన్ని అగ్నిలో (పొయ్యిలో) వేసేవారు. ఇలా అగ్నిహోత్రక్రియ గృహస్థుల ఇళ్ళలో ఒక రూపాంతరంలో మొన్నమొన్నటి వరకు జరుగుతూ ఉండేది. ఈనాడు ఆ ఆచారరూపం కూడా అదృశ్యమైంది.

ఈ యజ్ఞక్రియ గృహస్థులకే కాక సంన్యాసులకు, యోగులకు కూడా కర్తవ్యకర్మ అని గీత చెపుతున్నది.

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సంన్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్ న చాక్రియః ॥ (6-1)

కర్మఫలాన్ని ఆశించకుండా కర్తవ్యకర్మలను ఆచరించేవారు సంన్యాసి, యోగి అనబడతారు. అయితే అగ్నిహోత్రము వంటి నిత్యకర్మలను ఇతర విహితకర్మలను విడిచి పెట్టిన వాడు సంన్యాసి కాని యోగి కాని కాడు అని పై శ్లోక భావం. అగ్నిహోత్రక్రియను శాస్త్రవిధానాన్ని అనుసరించి చేయాలి. వేదమే ఈ యజ్ఞక్రియను ప్రతిపాదించింది కనుక అందులో చెప్పబడిన విధంగానే దానిని ఆచరించాలి. ఉత్తములు ఇలాగే ఆచరిస్తారు. ఫలితాన్ని పొందుతారు. మదోన్మత్తులు ఆడంబరులై శాస్త్రవిధానాన్ని పాటించక అశ్రద్ధతో చేస్తారు. వారికి తగిన మేలు కలుగదు.

అశ్రద్ధయా హుతం దత్తం తపస్తప్తం కృతం చ యత్ ।
అసదిత్యుచ్యతే పార్థ! న చ తత్ ప్రేత్య నో ఇహ ॥ (17-28)

అంతేకాదు. ఈ అగ్నిహోత్రక్రియను చేయని వాని జీవితము నిరర్థకమని కూడా గీత చెపుతున్నది. "మోఘం పార్థ! స జీవతి" అని (3-16)

ఇటువంటి యజ్ఞము వలన లోకానికి కలిగే ఉపకారాన్ని గీత ఇలా వివరిస్తున్నది.

యజ్ఞాత్ భవతి పర్జన్యో యజ్ఞః కర్మసముద్భవః । (3-14)
అనేన ప్రసవిష్యధ్వమేష వోఽస్త్విష్టకామధుక్ । (3-10)

మానవులు నిత్యము యజ్ఞము చేయుట వలన మేఘములు సకాలములో ఏర్పడి వర్షాలు కురుస్తాయి. ప్రాణులకు ఆహారము లభిస్తుంది. ఇటువంటి యజ్ఞము కర్మవలన సంపన్నమవుతుంది. యజ్ఞము మానవుల కోరికలను తీర్చి వృద్ధి కలిగిస్తుంది. ✦

ఏషా భగవతీ సర్వతత్త్వాన్ ఆశ్రిత్య తిష్ఠతీ । – దేవీ భాగవతమ్.
This Divinity dwelling in all the principles of Existence.

శ్రీ పండితేంద్ర జగన్నాథ విరచితమ్

అశ్వధాటీకావ్యమ్

వ్యాఖ్యాత – గరిమెళ్ళ సోమయాజులుశర్మ,
విజయవాడ.

ధనగర్వణము – శివభజనము

అవతారిక : నీవు ధనమును సంపాదించుటకై పట్టణముల వెంబడి తిరుగుచు నెండల కెండి వానలకుఁ దడిసి యేల యవయుచున్నావు? శివుని భజింపు మని యుపదేశించు చున్నాఁడు.

శ్లో॥ గాధా త్వయా సపది-రాధాపురీ వసుని-బాధావబద్ధరతినా
సోధా తథా తపన-గాఢాఽఽతపప్రసర-రూఢాతివృష్టివితతిః ।
మూఢాపి కిమ్ ఫల మ-గూఢా జరైవ శిర-సోఢా కుతో న వినుతో
ద్రోఢా జనే ర్జనిత-షోఢాముఖః సమితి-వోఢా స హాటకగిరేః ॥ ౭

వ్యాఖ్య : మూఢ! = ఓరి మూర్ఖుఁడా! వసుని = ధనమునందు; బాధ = ఎక్కువగా; అవబద్ధ = నిలుపఁబడిన; రతినా = ప్రేమ గల వానిచే; త్వయా = నీచే; రాధా పురీ = రాధా పట్టణము; గాధా = ప్రవేశింపఁ బడినది. ధనము నందలి వ్యామోహముచే నీవు రాధా పట్టణములోఁ బ్రవేశించితి వని భావము. తథా = అట్లు; తపన = సూర్యుని యొక్క; గాఢ = మిక్కుటమైన; ఆతప = ఎండ యొక్క; ప్రసర = ప్రసారముచే; రూఢ = ఎక్కువ యైన; అతివృష్టి = తెఱపి లేని పెద్ద పెద్ద వానల యొక్క; వితతిః = సమూహము; సోధా = సహింపఁబడవలయును. 'షమూ–హర్షణే' –అని ధాతువు. పట్టణములలో నెండ లెక్కువగాఁ గాయుటచే వానలు కూడా నెక్కువగాఁ గురియును. ఆ యెండలను వానలను నీవు సహింప వలె నని భావము. అపి కిం ఫలమ్? = ఇట్టి బాధలు సహించి కూడ నేమి ఫలితము నొందెదవు? అగూఢా = వ్యక్తముగా నున్న; జరా = ముసలితనము; శిరసా = తలచే; ఊఢా = ధరింపఁబడినది. నీవు ముసలివాఁడ వగుచున్నా వని భావము. జనేః = పుట్టుకకు; 'జని రుత్పత్తి రుద్భవః' –అని యమరము. ద్రోఢా = ద్రోహము చేయు వానిని; ఇది శివునకు విశేషణము. 'జని' యనునది మరణాదుల కుపలక్షకము. పుట్టుక, చావు మొదలగు సంసారబాధలు లేకుండఁ జేయువాఁడు శివుఁడని భావము. జనిత = పుట్టింపఁబడిన; షోఢాముఖః = ఆఱు ముఖములు గల కుమారస్వామి గలవాఁడు.

షణ్ముఖునకు జనకుఁ డని భావము. సమితి = యుద్ధములో; 'సమిత్యాజి సమిద్యుధః' –అని యమరము. హాటకగిరేః = బంగారు పర్వతము యొక్క; వోఢా = వాహకుఁడు. త్రిపురాసుర సంగ్రామములో మేరుపర్వతమును విల్లుగా వహించిన వాఁ డని భావము. సః = ఆ ప్రసిద్ధుఁ డగు శివుఁడు; కుతః = ఎందువలన; న వినుతః = నీచే స్తుతింపఁబడఁడు? అట్టి శివుని నీ వెందువలన నుతించుటలేదని భావము.

తాత్పర్యము : ధనము సంపాదించుట యం దెక్కువ ప్రీతి గలవాఁడవై నీవు రాధాపురము వెళ్ళితివి. ఆ పట్టణములో మండుటెండల కెండి ముసురువానలలోఁ దడిసితివి. ఈ విధముగాఁ గష్టము లనుభవించుట వలన నీకేమి ఫలము దక్కినది? నీవు మిక్కిలి మూర్ఖుఁడవు. ఈ పట్టణప్రయాణములతో బడలి ముసలివాఁడ వైతివి. ఈ జంజాటమును మాని పరమశివుని నీవేల స్తుతింపవు? అతఁడు జననమరణరూపము లగు సంసారబాధలను రూపుమాపు వాఁడు. షణ్ముఖములు గల కుమారస్వామినిఁ గన్న తండ్రి. యుద్ధములో మేరుపర్వతమును విల్లుగా ధరించినవాఁడు. అట్టి శివుని నీవు కొలిచినచో నీ కష్టము లన్నియుఁ దీరు నని భావము.

విశేషములు :

ఇక్కడ **'ద్రోఢా జనోఃʼ** అను ముద్రితపాఠ మపపాఠము. 'జను ర్జనన జన్మాని' –అని యమర వైజయంతీకోశములలో నుండుటచే సకారంత మగు జనుశ్శబ్దము నుకారాంతముగా వాడుటకు మూలము మృగ్యము. ఇది వ్రాయసగాండ్ర లేక పరిష్కర్తల పొరపాటు. 'జని రుత్పత్తి రుద్భవఃʼ –అను కోశముచే 'ద్రోఢా జనేఃʼ –అనునదే కవిపాఠము.

రాధా పురి :

ఇది పశ్చిమబెంగాలు నందలి పట్టణము. ప్రాచీనకాలము లో దీనికి 'సుహ్మ'దేశ మని వ్యవహారము. శ్రీకృష్ణమిశ్రుల ప్రబోధచంద్రోదయములో రాధా ప్రశంస గలదు.

రాధా – స్త్రీ – సుహ్మాః శోభా ఇతి మేదినీ। పుర విశేషః। యథా–

శ్లో॥ గౌడం రాష్ట్ర మనుత్తమం నిరుపమా తత్రాపి రాధాపురీ
భూరిశ్రేష్ఠకనామధామ పరమం తత్రోత్తమో నః పితా ।
తత్పుత్రాశ్చ మహాకులా న విదితాః కస్యాత్ర తేషా మపి
ప్రజ్ఞాశీలవివేకధైర్యవినయాచారై రహం చోత్తమః ॥ (ప్రభోధ–2–7)

ఇతి ప్రబోధచంద్రోదయే దంభవాక్యాత్ ॥ అని శబ్దకల్పద్రుమము.

ఇది యహంకారవాక్యము కాని దంభవాక్యము కాదు.

రాఢా. Radha. F. beauty. splendour, L. (Some times wirtten rara. Name of a district in the West of Bengal. C = Suhma)

(A Sanskrit - English Dictionary : Sir M.M.Williams.)

మేరు ధనువు :

శివుఁడు త్రిపురాసురులతో యుద్ధము చేసి నపుడు భూమి రథమైనది. సూర్యచంద్రులు చక్రము లయినారు. వేదములు గుఱ్ఱములైనవి. బ్రహ్మ సారథి యైనాఁడు. మేరుపర్వతము విల్లైనది. వాసుకి వింటినారి యైనాఁడు. శ్రీమహా విష్ణువు బాణ మైనాఁడు. ఈ కథ పురాణ ప్రసిద్ధము.

శ్లో॥ మౌర్వీ మూర్ధ్ని రథః శరాసన శిరఃసంచారి చక్రద్వయం
చక్రాంత ర్నిహితః శర స్తదుదరే సూత స్తదాస్యే హయాఃl
తేషా మేవ శిరః పదేషు వసతిః స్వస్యేతి యస్య శ్రుతం
దేవ శ్చిత్రపరిచ్ఛదః స భగవాన్ కుర్యాత్ సదా మంగళమ్ ॥

అను శ్లోకము ప్రసిద్ధమైనదే. శివుని వింటికి వాసుకి నారి యైనాఁడు. ఆ వింటినారి (వాసుకి) తలపై రథము (భూమి) గలదు. సర్పము భూమిని మోయుచున్నది గదా! మేరుపర్వతము విల్లైనది. మేరు పర్వత శిరస్సునకుఁ బ్రదక్షిణము చేయువారు సూర్యచంద్రులు. వారు రథచక్రము లైరి. చక్రము లోపల నున్నవాఁడు శరమైనాఁడు. సూర్యుఁడు చక్రము. సూర్యునిలో నున్నవాఁడు శ్రీమహావిష్ణువు. 'ధ్యేయః సదా సవితృమండల మధ్యవర్తీ' –అని ధ్యానశ్లోకము. ఆ విష్ణువే శివునకు బాణమయినాఁడు. ఆ విష్ణువు నుదరమం దున్నవాఁడు సూతుఁ డైనాఁడు. విష్ణువు నాభీపద్మము నందున్న బ్రహ్మ సారథి యైనాఁడు. ఆ సారథి ముఖములో గుఱ్ఱము లున్నవి. బ్రహ్మ నాలుగు ముఖము లందు నాలుగు వేదములు నున్నవి గదా! ఆ హయముల (వేదముల) శిరః స్థానముల (ఉపనిషత్తుల) యం దెవనికి నివాసమో యట్టి వ్యాఘ్ర చర్మాంబరధారి యైన భగవంతుఁడగు శివుఁడు మా కెల్లప్పుడు మంగళము చేకూర్చుఁగాక! యని యీ శ్లోకమునకు భావము.

చ॥ అదలని తేరు; తేరి పయి నాదరువై తగు విల్లు; వింటికిం
గుదురగు నారి; నారికిని గూర్కు శరంబు; శరంబు బొడ్డునన్
బొదలు నియంత; యంత ముఖముల్ నిజవాసము లైన గుఱ్ఱముల్
చెదరక నీకు నెట్టి పని చేయునయా? గిరిజాధినాయకా!

అని రంగనాథుని చాటుధార.

కదలని రథము – భూమి (అచల). తేరిపై నాధారముగా నున్నది విల్లు – మేరువు. భూధరములు భూమికిc బైనున్నను భూమిని ధరించునవే కదా! ఆ వింటికిc జుట్టకుదురువలెc జుట్ట చుట్టుకొని యుండు వాసుకి (పాము) నారి. ఆ నారిలో (సర్పములో) నిద్రించు వాcడు (విష్ణువు) బాణము. ఆ బాణము (విష్ణువు) యొక్క బొడ్డు నుండి పుట్టిన వాcడు (బ్రహ్మ) సారథి. సారథి (బ్రహ్మ) ముఖములలో నివాస మున్నవి (వేదములు) గుఱ్ఱములు. యుద్ధములో నీ సాధనములు చెదిరిపోకుండ నీకెట్లు పనిచేసిన వయ్యా! శివా! చెప్పుము. అని యీ పద్యమునకు భావము. పద్య మంతట ముక్త పదగ్రస్తము.

త్రిపురాసుర సంహారగాథకు సంబంధించిన శివస్తుతులలో నిట్టి చమత్కారపద్యము లనేకములు గలవు. ✦ .... (సశేషం)

వచ్చే సంచికలో...

శ్రీ కుణ్డలినీసహస్రనామమ్

– రుద్రయామలాంతర్గతమ్

శ్రీ నీలకణ్ఠదీక్షితవిరచిత

ఆనందసాగరస్తవః

– వ్యాఖ్యాత – డా॥ ఈ.వి.యస్.మూర్తి, బాపట్ల

అవతారిక : అమ్మా! నీవు ఈ జన్మలోనే మోక్షాన్ని ప్రసాదిస్తావు. సందేహం లేదు. అయినా, నా శరీరం పరమ పవిత్రమైన కాశీలోని మణికర్ణికా ఘట్టంలో పడిపోయేటట్లు చెయ్యమ్మా! అని కవి వేడుకుంటున్నాడు.

శ్లో॥ అత్రైవ దాస్యసి విముక్తిమథాపి యాచే
మాతః శరీరపతనం మణికర్ణికాయామ్ ।
అస్తు స్వకృత్యమనుకమ్పనమీశ్వరాణాం
దాసస్య కర్మకరతైవ తథా స్వకృత్యమ్ ॥ 26

పదవిభాగము : అత్ర, ఏవ, దాస్యసి, విముక్తిమ్, అథ, అపి, యాచే, మాతః, శరీరపతనమ్, మణికర్ణికాయామ్, అస్తు, స్వకృత్యమ్, అనుకమ్పనమ్, ఈశ్వరాణామ్, దాసస్య, కర్మకరతా, ఏవ, తథా, స్వకృత్యమ్.

అన్వయము : మాతః అత్ర ఏవ విముక్తిం దాస్యసి. అథ అపి మణికర్ణికాయాం శరీరపతనం యాచే. ఈశ్వరాణామ్ అనుకమ్పనం స్వకృత్యమ్ అస్తు. తథా దాసస్య కర్మకరతా ఏవ స్వకృత్యమ్.

అర్థము : మాతః = అమ్మా! అత్ర ఏవ = భూలోకమందే / ఈ జన్మలోనే, విముక్తిమ్ = మోక్షమును, దాస్యసి = ఇస్తావు, అథ అపి = అది నిండు సత్యమైనప్పటికీ, మణికర్ణికాయామ్ = కాశీక్షేత్రమందలి మణికర్ణిక యను స్నానఘట్టమున, శరీరపతనమ్ = శరీరాన్ని విడిచిపెట్టాలని, యాచే = వేడుకుంటున్నాను, ఈశ్వరాణామ్ = ప్రభువులకు, అనుకమ్పనం = దీనులను దయతో రక్షించటం, స్వకృత్యమ్ = తమ కర్తవ్యము, అస్తు = కానిమ్ము, తథా = అదే విధంగా, దాసస్య = సేవకునకు, కర్మకరతా ఏవ = చేయవలసిన పనిని చేయుటయే, స్వకృత్యమ్ = తాను చెయ్యవలసిన పని అవుతుంది కదా! అమ్మా!

భావము : అమ్మా! నీవు యీ జన్మలోనే నాకు మోక్షం యిస్తావు. దాన్ని సందేహించను. కాని అమ్మా! నా యీ శరీరాన్ని కాశీక్షేత్రంలోని మణికర్ణికాస్నానఘట్టంలో విడిచిపెట్టేటట్లు అనుగ్రహించమని ప్రార్థిస్తున్నాను. ప్రభువులకు దయచూపటమే స్వధర్మం. అలాగే దాసులకు కూడా తాము చెయ్యవలసిన పనిని చక్కగా నిర్వర్తించటమే కదా అమ్మా! చేయవలసిన ధర్మం?

విశేషములు : 1. అమ్మకు దయచూపటమే స్వభావం ధర్మం ప్రవృత్తి కూడా. కనుకనే జగన్మాత ప్రతితనయునకూ ముక్తి లభిస్తుంది. అలాగే బిడ్డకు దానునికో స్వధర్మం ఉంటుంది. అమ్మలాగే బిడ్డకూడా దానుడుకూడా స్వధర్మాన్ని పాటించటం చేసి తీరాలి. అని విన్నవించటం ద్వారా నీలకంఠ దీక్షితులు **"స్వధర్మే నిధనం శ్రేయః"** అన్న గీతావాక్యాన్ని గుర్తు చేస్తున్నారు. అమ్మపట్ల తనకున్న భక్తిని శ్రద్ధను కూడా విశదపరుస్తున్నారు. బిడ్డకు కన్నతల్లి పట్ల భక్తియే కదా పరమధర్మం.

2. అనాది కాలంగా కాశీక్షేత్రం విశ్వేశ్వరునికీ అన్నపూర్ణకు నివాసమని, కాశీలో నివసిస్తూ, మణికర్ణికా స్నానఘట్టంలో శరీరాన్ని విడిచిన వారికి పరమశివుడే స్వయంగా తారకమంత్రాన్ని ఉపదేశించి మోక్షాన్ని అందిస్తాడని, పురాణాలు ఆప్తులు ప్రవచిస్తున్నారు. కనుక మణికర్ణికాఘట్టంలో శరీరాన్ని విడిచిపెట్టాలని అమ్మను దీక్షితులవారు ప్రార్థిస్తున్నారు. అడగందే అమ్మ అయినా పెట్టదు. అనే నానుడి గుర్తు వచ్చి ఉంటుంది. తాను స్వయంగా కాశీక్షేత్రాన్ని సందర్శించగలనో లేదో! అనే సందేహం కూడా కల్గి ఉంటుంది. భగవంతుని ఆజ్ఞ లేకుండా ఆకు కూడా స్వయంగా కదలలేదనే నమ్మకం దీక్షితుల వారిని ఇట్టి ప్రార్థనకు పురికొల్పింది. ఇది మనందరమూ ప్రార్థించవలసిందే కదా!

వ్యాకరణ విశేషాలు :

సంధులు : అత్ర + ఏవ, అ + ఏ = ఐ = అత్రైవ, వృద్ధిసంధి
అథ + అపి , అ + అ = ఆ = అథాపి, సవర్ణదీర్ఘసంధి
కర్మకరతా + ఏవ = ఆ + ఏ = ఐ = కర్మకరతైవ, వృద్ధిసంధి

సమాసాలు : శరీరస్య పతనం = శరీరపతనం, షష్ఠీతత్పురుష సమాసము
స్వస్య కృత్యం = స్వకృత్యం, షష్ఠీతత్పురుష సమాసము

క్రియా పదాలు : **దాస్యసి** – దాస్యథః – దాస్యథ. లృట్ లకారము, మధ్యమపురుష – ఏకవచనము. డు దా ఞ్ = దానే అని ధాతువు, ఇచ్చుట అని అర్థము

యాచే – యాచావహే – యాచామహే. లట్ లకారము, ఉత్తమ పురుష, ఏకవచనం.

అస్తు / స్తాత్ – స్తామ్ – సన్తు; అస = భువి, ఉండుట – అని అర్థము, లోట్ లకారం, ప్రథమ పురుష, ఏకవచనం. ✦...(సశేషం)

సర్వం మాయేతి యత్‌జ్ఞానమజ్ఞానమ్ । To know all as Maya is ignorance;
సర్వం శివ ఇతి జ్ఞానం జ్ఞానమ్ । To know all as God is knowledge.
– 'త్రిపురారహస్యమ్'

వానుమ మహిమ

వానుమను పూజించినంతనే
పాపాలు తాపాలు తొలగించుతాడు
వానుమను ప్రార్థించినంతనే
కీశలు కీశయాలు అంతించుతాడు ...

వానుమను స్మరించినంతనే
తప్పులు ముప్పులు తప్పించుతాడు
వానుమను ధ్యానించినంతనే
శక్తులు యుక్తులు కలిపించుతాడు ...

వానుమను అర్చించినంతనే
కష్టాలు నష్టాలు పరిమార్చుతాడు
వానుమను అర్థించినంతనే
అష్ట ఐశ్వర్యాలు సమకూర్చుతాడు...

మనసున నిలిపిన వారికి భక్తి
వానుమను కొలిచిన వారికి ముక్తి ...

— రచన : బొగ్గరపు రాధాకృష్ణమూర్తి
నెల్లూరు

బ్రహ్మసూత్రాలు (8)

బ్రహ్మసూత్రశాఙ్కరభాష్యమ్
ఆన్ధ్రభాషానువాదేన సమఞ్చితమ్

వ్యాఖ్యాత - మేళ్ళచెఱువు వేఙ్కట సుబ్రహ్మణ్యశాస్త్రి, తెనాలి.

జిజ్ఞాసువుల కొఱకు 'బ్రహ్మసూత్రముల'కు జగద్గురు శ్రీ శంకరాచార్యులవారు అందించిన భాష్యము, దానికి మేళ్లచెర్వువారు చేసిన ఆంధ్రానువాదము - 'ఆత్మజ్యోతి' పాఠకులకు అందించబడుతున్నవి. శాస్త్రగ్రంథము కావున సునిశిత దృష్టితో అధ్యయనము చేస్తూ ఆస్వాదించవలసినదని భావిస్తూ.... - రామోరా.

సాధనగ్రంథమండలి, తెనాలి వారి ద్వారా గ్రంథరూపము సంతరించుకొన్నది. అవసరమైన సంప్రదించగలరు. ఫోన్ నెం. 7799804683. వెల : రూ. 650/-

భాష్యమ్ 33 : అపి చ "బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి" (ము.ఉ.3.29) "**క్షీయన్తే చాస్య కర్మాణి తస్మిన్ దృష్టే పరావరే**" (ము.ఉ.2.28) "**ఆనన్దం బ్రహ్మణో విద్వాన్ న బిభేతి కుతశ్చన**" (తై.ఉ.2.9), "**అభయం వై జనక ప్రాప్తోఽసి**" (బృ.ఉ.4.2.4) "**తదాత్మానమేవావేదహం బ్రహ్మాస్మీతి, తస్మాత్తత్సర్వమభవత్**" (వాజసనేయి బ్రహ్మణోప. 1.4.10), "**తత్ర కో మోహః కః శోకః ఏకత్వ మనుపశ్యతః**" (ఈ.ఉ.7) ఇత్యేవమాద్యాః శ్రుతయో బ్రహ్మవిద్యానన్తరం మోక్షం దర్శయన్త్యః మధ్యే కార్యాన్తరం వారయన్తి. తథా "**తద్ధైతత్పశ్యన్ ఋషిర్వామదేవః ప్రతిపేదే-హం మనురభవం సూర్యశ్చ**" (బృ.ఉ.1.4.10) ఇతి బ్రహ్మదర్శనసర్వాత్మ భావయోర్మధ్యే కర్తవ్యాన్తరవారణాయోదాహార్యమ్. యథా తిష్ఠన్ గాయతీతి తిష్ఠతిగాయ త్యోర్మధ్యే తత్కర్తృకం కార్యాన్తరం నాస్తీతి గమ్యతే. "**త్వం హి నః పితా, యోస్మాక మవిద్యాయాః పరం పారం తారయసి**" (ప్ర.ఉ.6.8), "**శ్రుతం. హ్యేవ మే భగవద్దృశేభ్యస్తరతి శోకమాత్మవిత్**" ఇతి, "**సోఽహం భగవః శోచామి తన్మా భగవాన్ శోకస్య పరంపారం తారయతు**" (ఛా.ఉ.7.13), "**తస్మైమృదితకషాయాయ తమసః పరం పారం దర్శయతి భగవాన్ సనత్కుమారః**" (ఛా.ఉ.7.26.2) ఇతి చైవమాద్యాః శ్రుతయో మోక్షప్రతిబన్ధ నివృత్తిమాత్రమేవాత్మజ్ఞానస్య ఫలం దర్శయన్తి. తథా చాచార్యప్రణీతం న్యాయోపబృంహితం సూత్రమ్ - "**దుఃఖజన్మప్రవృత్తిదోషమిథ్యాజ్ఞానానాముత్తరోత్తరాపాయే తదనన్తరాపాయా దపవర్గః**" (న్యా.సూ.1.1.2) ఇతి. మిథ్యాజ్ఞానాపాయశ్చ బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానాద్భవతి.

అను 33 : ఇంతేగాక "బ్రహ్మము నెరిగినవాడు బ్రహ్మమే అగును" (ము) "బ్రహ్మదర్శనం తర్వాత సకల కర్మలు నశించును(ము) బ్రహ్మానందమును పొందినవాడు దేనికీ భయపడడు(తై) "జనకా! అభయమును పొందితివి (బృ) "నేను బ్రహ్మమునని ఆత్మను గుర్తించెను, అందువలన అదంతా అయ్యెను (సా॥బ్రా) "అచ్చట ఏకత్వమును గుర్తించిన వానికి మోహ మేమిటి? శోకమేమిటి? (ఈ) మొదలగు శ్రుతులు బ్రహ్మవిద్యానంతరం మోక్షమును తెలుపుచున్నవి. మధ్యలో ఇతర కార్యములను నిషేధించుచున్నవి. అలాగే "ఆయీ బ్రహ్మమును గమనించిన వామదేవ మహర్షి పలికిన "నేను మనువునయితిని, నేను సూర్యుడనయితిని" (బృ) అని ఆత్మానుభూతి వచనములను బట్టి గూడా బ్రహ్మదర్శనము, దానివలన వచ్చిన సర్వాత్మకత్వముల మధ్యలో వేరు కార్యము లేవీ లేవని తెలియుచున్నది. ఎలాగంటే "నిలచి పాడుచున్నాడు" అన్నచోట నిలబడటానికి పాడటానికి మధ్యలో గానకర్త మరొకపనిచేసినట్లు కనబడదు. "నీవు మా తండ్రివి, నీవు మమ్ములను అవిద్యకు ఆవలి ఒడ్డును చేరుస్తున్నావు. (ప్ర), "మీ వంటి బ్రహ్మ ద్రష్టలనుండి విన్నాను – ఆత్మవేత్త శోకమును దాటుతాడు (భా), "భగవన్! నేను శోకంతో ఉన్నాను. నన్ను తమరు శోకమునుండి ఆవలి ఒడ్డుకు చేర్చుడు" (భా) "చిత్తకషాయం తొలగిన నారదుని భగవాన్ సనత్కుమారుడు అజ్ఞాన పారమును దాటించాడు – (భా) – ఇలాంటి శ్రుతులు ఆత్మజ్ఞానానికి ఫలము మోక్షప్రతిబంధకములను (దేహాద్యభిమానము, దానివలన వచ్చే రాగద్వేషాదులు) తొలగించటం మాత్రమని చెప్పుతున్నవి. న్యాయదర్శనాచార్యుడయిన **గౌతముడు** "దుఃఖ, జన్మ ప్రవృత్తి దోష, మిథ్యాజ్ఞానాలు ఒక్కొక్కటి పోతూ తర్వాతవి పోతుంటే చివరకు అపవర్గము (మోక్షము)" అని సూత్రించాడు. మిథ్యాజ్ఞానం మాత్రము "తాను బ్రహ్మమే" అన్న సత్యజ్ఞానం వలననే పోతుంది.

భాష్యమ్ 34 : న చేదం బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానం సంపద్రూపమ్, యథా "**అనన్తం వై మనో-నన్తా విశ్వేదేవా అనన్తమేవ స తేన లోకం జయతి**" (బృ.ఉ.3.1.1) ఇతి. న చాధ్యాసరూపమ్ – యథా "**మనో బ్రహ్మేత్యుపాసీత**" (ఛా.ఉ.3.18.1) "**ఆదిత్యో బ్రహ్మేత్యాదేశ**" (ఛా.ఉ.3.19.1) ఇతి చ మన ఆదిత్యాదిషు బ్రహ్మదృష్ట్యధ్యాసః నాపి విశిష్టక్రియా యోగనిమిత్తమ్ – "**వాయుర్వావ సంవర్గః ప్రాణోవావ సంవర్గః**" (ఛా.ఉ.4.3.1) ఇతివత్. నాప్యాజ్యావేక్షణాది కర్మవత్ కర్మాఙ్గసంస్కార రూపమ్. సంపదాదిరూపే హి బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానే–భ్యుపగమ్యమానే "**తత్త్వమసి**" (ఛా.ఉ.6.8.7), "**అహం బ్రహ్మాస్మి**" (బృ.ఉ.1.4.10), "**అయమాత్మా బ్రహ్మ**" (బృ.ఉ.2.5.19) ఇత్యేవమాదీనాం వాక్యానాం బ్రహ్మాత్మైకత్వవస్తు ప్రతిపాదనపరః పదసమన్వయః పీడ్యేత. "**భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః**" (ము.ఉ.2.2.8)

ఇతి చైవమాదీన్య విద్యానివృత్తిఫలశ్రవణాన్యుపరుధ్యేరన్. "**బ్రహ్మ వేద బ్రహ్మైవ భవతి**" (ము. 3. 2. 9) ఇతి చైవమాదీని తద్భావావత్తివచనాని నంవదాదివక్షే న సామఞ్జస్యేనోపపద్యేరన్. తస్మాన్న సంపదాదిరూపం బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానమ్.

అను 34 : 'బ్రహ్మము ఆత్మ ఒక్కటే' అని ప్రతిపాదింపబడినది. ఈ విజ్ఞానము స్వతంత్రమయినదే గాని సంపద్రూపంకాదు. (**సంపత్** అంటే అల్పమయిన విషయాన్ని గొప్పదానితో అభిన్నంగా భావిస్తూ ఉపాసన చేయటం) ఉదా॥ మనస్సు అనంతం. విశ్వేదేవతలు అనంతము. "మనస్సును విశ్వేదేవతలుగా ఉపాసన చేయువాడు అనంతలోకాన్ని గెలుచుకొంటాడు" (బృ) (ఇందులో అల్పమయిన మనస్సును విశ్వేదేవతలతో సమానంగా చేయటం సంపత్, అలా ఆత్మను బ్రహ్మంగా గొప్పచేసి చెప్పటం కాదు) ఆలాగే ఇది అధ్యాసరూపం కాదు. (ఒక వస్తువు నందు ఇతరవస్తువును భావించటం అధ్యాస) ఉదా॥ "మనస్సును బ్రహ్మముగా ఉపాసించండి", "ఆదిత్యుని బ్రహ్మముగా ఉపాసించండి" (ఛా).

ఇలా మనస్సుమీద ఆదిత్యాదులమీద బ్రహ్మదృష్టిని అధ్యాస చేయుట. ఒక విశిష్ట క్రియతో ఉన్న సంబంధాన్ని బట్టి చెప్పటం కాదు. ఉదా॥ వాయువు సంవర్గము ప్రాణము సంవర్గము(ఛాం) (సంవర్గమంటే ఉపసంహరించేది. వాయువు ప్రలయంలో అగ్ని మొ॥ తనలోకి ఉపసంహరించుకొంటుంది. ప్రాణం నిద్రలో వాక్కు మొ॥ వాటిని తనలోకి ముడుస్తుంది. సంవర్గం చేయటం వలన ప్రాణాన్ని వాయువుగా ఉపాసించాలి. అలా 'బ్రహ్మం అంటే వృద్ధి' అని అర్థం కనుక వృద్ధి అనే క్రియతో సంబంధం వలన జీవులను బ్రహ్మంగా ఉపాసించమని చెప్పటం కాదు). అలాగే 'నేతిని యజమానురాలు చూడవలెను' అన్న విధిలాగా కర్మకు కావలసిన నేతివంటి పదార్థాల సంస్కారము కొఱకు విధించినది కాదు. అలా జీవబ్రహ్మ – అభేదజ్ఞానము ఏకర్మాంగపదార్థమునకూ సంస్కారం గాదు.

ఈ బ్రహ్మాత్మాభేదజ్ఞానం పైన చెప్పిన సంపత్ మొదలగు వాటిలో ఏదో ఒక రూపమయితే వేదాంత వాక్యసమన్వయం కుదరదు. "బ్రహ్మమునీవే" (ఛాం) "నేను బ్రహ్మమును" (బృ) "ఈ ఆత్మ బ్రహ్మ" (బృ) మొదలగు వాక్యములు బ్రహ్మాత్మలొక్కటేనని చెప్తున్నాయి. "బ్రహ్మదర్శనమయితే హృదయసంబంధమయిన అహంకారమమకార రూపమయిన అజ్ఞానగ్రంధి విడిపోతుందని సర్వసంశయములు విచ్ఛిపోతాయని (ముం) చెప్పిన అవిద్యా భంగరూపమయిన ఫలశ్రుతి వాక్యాలు కుదరవు "బ్రహ్మము నెరిగిన వాడు బ్రహ్మమే అగును" (ముం) మొదలగు ఫలశ్రుతులు సరిగా కుదరవు. కనుక బ్రహ్మాత్మాభేద జ్ఞానం సంపత్, అధ్యాసలవంటివికాదు. ✦ .... (సశేషం)

కల్పనల కల్పవృక్షం - శైశవలీలలు

– డా॥ రామడుగు వేంకటేశ్వరశర్మ, గుంటూరు.

ఈ వ్యాసాన్ని ఆసాంతం చదివి 'నాన్నతనం, అమ్మతనం' అనుభవింతురు గాక. –రామోరా

అయోధ్యలో పుత్రకామేష్టి జరిగింది. కౌసల్య, కైక, సుమిత్ర పాయస భక్షణం చేశారు. రామ–లక్ష్మణ, భరత–శత్రుఘ్నులుద్భవించారు.

కం॥ జోజో! కమలదళేక్షణ! జోజో! మృగరాజమధ్య! జోజో! కృష్ణా!
శ్రీజేతృదిలీపాన్వయ భూజాని లతాగ్రభాసి పూవా! జోజో! ॥" (అ.ఖం. – పుట 78)

అని అంతఃపుర స్త్రీలు జోలపాడారు – ఈ పద్యం పూర్వభాగం – పోతనగారి భాగవతం లోని కందపద్య పూర్వభాగమే (10 స్కం – 189 ప). రామాదులు – విశ్వనాథవారి ఈ జోలపాట పద్యంలోని పూర్వభాగం విని నిద్రపోతారట. ఉత్తరభాగం విని నిద్రపోతున్న రామాదులు ఉలిక్కిపడి లేచి కూర్చుంటారట – అని మా గురువర్యులు ఆచార్య బేతవోలు రామబ్రహ్మంగారు ఒకసారి చమత్కరించారు. అయితే – భావపరంగా చూస్తే – 'కర్షతీతి కృష్ణ' అందర్నీ ఆకర్షించేవాడు రాముడన్నమాట. **'పుంసాం మోహనరూపాయ'** గదా! – రాముడు. రామకృష్ణాదులకు అభేదం చెప్పడం అసలు ఉద్దేశం. విశ్వనాథవారు – పోతన భాగవతంలోని బలరామకృష్ణుల శైశవలీలలను, తులసీదాసు రామచరితమానస్‌లోని రామాదుల శైశవలీలను దృష్టిలో పెట్టుకొనియో ఆ ప్రేరణతో కల్పవృక్షంలో రామాదుల శైశవలీలల్ని వర్ణించారు. ఈ దృష్టితో చూస్తే ఈ పై కందంలోని రెండవ పాదంలోని భావం నిజంగా అనాఘ్రాతకుసుమమే. దిలీపవంశరాజులనే తీగల కొసపై ప్రకాశించే పూవుగా బాలరాముని భావించారు – సంభావించారు – విశ్వనాథవారు. రాముడు పుట్టక పూర్వం – దిలీపాది రాజులతో కూడినదైనా ఆ వంశ లత సన్నగానేదే! రాముడు పూవై పుట్టిన తర్వాతనే ఆ వంశం ప్రకాశించింది. ఇటువంటి భావన అనాఘ్రాతకుసుమం. పై కందంలో మొదటి పూర్వపాదంలో ఉన్న మార్దవం, లాలిత్యం – శబ్దపరంగా, రెండు భాగంలో ఉత్తర భాగంలో మన చెవులకు వినపడదు. అందుకు కారణం – విశ్వనాథవారిలో ఒక్కొక్కప్పుడు "భావము నిల్వదు శబ్దమేరగన్".

తే.గీ॥బోరగిలఁబడనేర్చిన భూపసుతులుతలయు, కాల్సేతులిట్టె కదల్చుచుండ
నీళ్లు త్రవ్వుక చన్న తాబేళ్ల పోల్కిశాంతకొడుకమ్మతో కేకిసలుగ చెప్పు"(అ.ఖం.– పుట 78)

శాంత – సురభి అనుగ్రహంతో దశరథునికి పుట్టిన కూతురనీ, రోమపాద మహారాజు దత్తపుత్రిక అనీ, ఋష్యశృంగ మహర్షి భార్య అనీ చెబుతారు. శాంత కొడుకు పేరేమిటో తెలియదు. మన ఇళ్లలో కొంచెం పెద్ద పిల్లలు – ఇంట్లో ఉన్న పసిపిల్లల చేష్టల్ని – కళ్లు పెద్దవి చేసుకొని వింతగా చెబుతూ ఉండడాన్ని చూస్తూ ఉంటాం. అదిగో! ఆ విషయాన్నే చెప్పారు – విశ్వనాథవారు – పై పద్యంలో. ఇది విశ్వనాథవారి నిశిత పరిశీలనాదృష్టికి నిదర్శనం.

"శిశువుల్ నాటికి నాఁడు దీపకళికాశ్రీ మాత్రమే కాక ము
గ్ధశనైర్దృష్టులఁ బల్కరించు జనులన్ గాంచంగ, నవ్వంగనున్
గుశలత్వంబున నేర్చి గబ్బువెడలన్ గూర్చుండి రోంకారస
ర్వశ ఆద్యాకృతులై – త్రిలింగ విషయవ్యాహార ప్రాగ్రేఖలై ॥"(అ.ఖం. – పుట 79)

ఆ బాలరామాదులు కూర్చుండేటప్పుడు తెలుగుదేశంలో వ్యాప్తిలో ఉన్న 'ఓం'కార స్వరూపులుగా ఉన్నారట. జాగ్రత్తగా కూర్చుండే పసిపిల్లల్ని పరిశీలించండి. 'ఓం' ఆకారంగానే ఉంటారు – వాళ్ల శిరస్సులు నిలువుగా ఉన్న ఆ దేహాలూ – నేలకు ఆనిన ఆ పిరుదు భాగాలూ అవన్నీ. ఇది విశ్వనాథవారి వస్తు పరిశీలనాశక్తికి తార్కాణం. అసలు – రాముడు – విష్ణువు అవతారం. ఓంకార స్వరూపమేగదా! విష్ణ్వంశలైన లక్ష్మణ, భరత శత్రుఘ్నులు గూడ ఓంకార స్వరూపులే. సందేహమేముందీ? ఇందులో.

కం॥ "తన చంకనెత్తుకొననీ–యనిచో నేడ్చును; 'సరే' యటన్నను తా మో
యనుఁజాలక ధరఁబడవే–యును బిడ్డల – శాంత కొడుకు ఉఱక ఎగురుచున్" (పుట79)

మన ఇళ్లల్లో పసిపిల్లల్ని ఎత్తుకొనడానికి ప్రయత్నించే పెద్ద పిల్లల ధోరణి వ్యక్తమౌతోంది – ఈ పద్యంలో – ముగ్ధమోహనభావంతో. పాఠకులకు చక్కని అనుభూతి నిస్తోంది.

మ॥ **"ధరణీనేత కుమారులన్ నలువురన్ దాఁజూచుఁదాఁజూచు; భా**
సురులన్ మువ్వురు రాణులన్ బిలుచుచున్ జూపించుఁ జూపించుఁద
త్కరపద్మంబులనిచ్చి కన్ను లురలం గాంక్షించుఁ గాంక్షించుఁ జం
దిరు క్రొవ్వెన్నెలకుల్యలంబలె దెసల్ త్రిప్పంగ నవ్వించుచున్ ॥" (పుట 79)

లేక లేక చాలాకాలానికి కలిగిన సంతానాన్ని, అందునా పసివారిని చూసుకుంటున్న ఓ వృద్ధ పిత పొందే ఆనందాన్ని ఈ పద్యంలో దశరథుని పరంగా తెలియజేస్తున్నారు. తానొక్కడే పొందడం కాదు – తన భార్యల్ని మువ్వురినీ పిలిచి చూపించి మరీ ఆ పిల్లల చేష్టలకు మురిసిపోతున్నాడు. ఈ పద్యంలోని "తాఁజూచు", "తాఁజూచు", "చూపించు", "చూపించు", "కాంక్షించు", "కాంక్షించు", ఈ క్రియాపదాలు – పైకి పునరుక్తి పదాలుగా కనిపిస్తున్నాయే కాని ద్విగుణీకృతమైన దశరథుని ఆనందానుభూతికి దర్పణాలు. ఇంతకీ దశరథుడు ఏనుగెక్కినంత ఆనందాన్ని పొందాడనడానికి సూచకంగా ఇచట మత్తేభవృత్తాన్ని వాడడం అనేది విశ్వనాథవారి ఛంద ఔచిత్య పరిజ్ఞానాన్ని చాటి చెబుతోంది.

కం॥ **"బిడ్డల చేతులు మెడకును। నడ్డముగా వేసికొంచు నాస్యాస్యమ్మున్**
గడ్డము గడ్డమ్మునుగా। బుడ్డికపోలము కపోలముగఁ బతిచొక్కున్॥ (పుట 80)

ఈ పద్యం వృద్ధ దశరథుని అతీతమైన పుత్రవాత్సల్యరూపపారవశ్యచేష్టకు అక్షర చిత్రం. ఈ పద్యాన్ని చదివి, ఆ భావాన్ని మనం గూడా అనుభూతిలోనికి తెచ్చుకొని ఆనందించవలసిందే! కరుణశ్రీ అన్నారు గదా! "అనుభూతి లేని వాని వాణి – ముదుసలి మగడు తాళి కట్టిన అందాల

రాణి" అని – ఈ సందర్భంలో ఇది విశ్వనాథవారి అనుభూతి కవిత్వానికి తార్కాణమే అవుతుంది. ఇటువంటి పద్యాలు ఈ శైశవ చేష్టావర్ణనలో చాలా ఉన్నాయి.

తే.గీ॥ "రామచంద్రుండు సర్వమూర్ధంబు చేతులొత్తి చూచును – బూరుషు లెత్తికొనిన
లక్ష్మణుఁడు ముక్కులును జెవుల్ తడిమిజూచునెవ్వరేనంగనలు దన్నునెత్తికొనిన" (పుట 80)

సాధారణంగా ఏడాదిలోపు వయస్సుగల పసిపిల్లలు – వాళ్లను ఎవరైనా ఎత్తుకుంటే చాలు – వారి శిరస్సులనూ, ముక్కూ చెవుల్ని తడిమి చూస్తారు. ఇది మనందరికీ అనుభవమే. అదిగో! ఆ దృశ్యాన్ని విశ్వనాథవారు పై తేటగీతి పద్యంలో తేటతెల్లం చేశారు. అయితే – విశిష్టంగా ఈ చేష్టల ద్వారా భవిష్యత్కథను సూచన చేశారు. పురుషులెవరైనా ఎత్తుకుంటే చాలు – ఆ పసి రాముడు – ఆ పురుషుల తలల్ని తన రెండు చేతులతో ఒత్తి చూస్తాడట. అంటే భవిష్యత్తులో రావణుని తలల్ని అలవోకగా ఖండిస్తాడని సూచన. అలాగే ఎవరైనా స్త్రీలు ఎత్తుకుంటే చాలు – లక్ష్మణుడు – వాళ్ల ముక్కూ చెవుల్ని తడిమి చూస్తాడట. అంటే భవిష్యత్తులో లక్ష్మణుడు – శూర్పణఖ ముక్కు చెవుల్ని ఖండించబోతున్నాడని కవి తెలియజేస్తున్నారన్నమాట. వర్ణనల్లో భావి కథా సూచన చేయడం అనేది సత్కావ్యలక్షణం గదా!

"తల్లి చంకనుండి తండ్రిపై కుఱుకును। తండ్రి చంకనుండి తల్లిపైకి
నుఱుకునంతసేపు నూగిసల్ నవ్వులు। నిదియు రామునకును నేమొ యాట" (పుట80)

ఈ పద్యంలో రాముడు ఎత్తువారి చేతిబిడ్డగా కనిపిస్తున్నాడు. ఇది బాలరాముడికి ఆటకాబట్టే ఈ చేష్టను విశ్వనాథవారు ఆటవెలది పద్యంలో వర్ణించారు. భావానికి అనుకూలమైన, స్ఫూర్తిని గలిగించే ఛందస్సీకరణం చేయడం ఇందలి విశేషం.

"నడువగ నేర్చిరంతలలనల్ నడిపింపగ రామచంద్రులున్
గడుకొని యంగనల్ కరముఁగైకొని మధ్యనుఁ బట్టువీడినన్
జడనుగ నవ్వుచున్ జని పసందుగ శ్రీరఘురామమూర్తి మూఁ
డడుగులు వేసి క్రిందఁ బడు నట్టె త్రిలోకము లాఁచినట్టుగన్" (పుట 80)

బాలరాముడు అడుగులు వేసి నడవడానికి ప్రయత్నిస్తున్నాడు. ఆయన స్వయంగా ప్రయత్నించడంలేదు. అంతఃపురకాంతలు చేయి పట్టుకొని నడిపిస్తున్నారు. మధ్యమధ్యలో ఆ స్త్రీలు చేయి వదులుతున్నారు. నవ్వుతూ బాలరాముడు స్వయంగా మూడు అడుగులు వేసి ఉన్నట్లుండి క్రిందపడుతున్నాడు. ఆ పడటం ఎలాఉంది? మూడు లోకాల్నీ ఆక్రమించినట్లుగా ఉంది. ఈ శైశవలీలలో విశ్వనాథవారు వామనావతారాన్ని స్ఫురింప జేస్తున్నారు. వామనుడికి త్రివిక్రముడని పేరుందిగదా! క్షత్రియుడైన శ్రీరామచంద్రుడు భవిష్యత్తులో రావణాది దుష్టరాక్షసుల్ని సంహరించి అవక్రపరాక్రమంతో త్రివిక్రముడు కానున్నాడని తెలియజేయడమే. అంతేకాదు, ధర్మవిగ్రహుడైన శ్రీరాముడు విష్ణుని అవతారం గదా! **"విష్ణుర్వ్యాపనశీలః"** అని గదా! అర్థం. ఆ వ్యాపనశీలత్వం ఆ బాలరాముని బుడిబుడి నడకలలో, వామనావతార రూపమైన పోలికలో

స్ఫురిస్తోంది. ఇంతటి భావ పరిమళాన్ని చంపకమాలలో ఇంపు సొంపులతో వ్యక్తీకరించిన విశ్వనాథవారు నిజంగా కవిసమ్రాట్టులే గదా!

ఉ॥ "దారుమయాల్పఖడ్గము లుదార నవారుణ వర్ణరమ్యముల్
శ్రీరఘురామచంద్రునకుఁ జేతి కొసంగఁగ నాడుకో ముఖాం
భోరుహమందుఁ గోసలనుఁ బూంచుచుఁ గేళి విచిత్ర ఖడ్గధా
రారుచి కోఱలై వనవరాహముగా బెదరించుఁగాంతలన్" (పుట 81)

బాల శ్రీరఘురామచంద్రునికి ఆడుకోడానికి ఆడవాళ్లు – కొయ్యతోనూ, ఇత్తడితోనూ తయారు చేయబడిన, నూతనమైన ఎర్రని కాంతులు గలిగి మనోహరంగా ఉన్న చిన్నచిన్న కత్తుల్ని ఇచ్చారు. అప్పుడా బాలరాముడు వాటిని తన ముఖం అంచుల్లో అమర్చుకున్నాడు. అప్పుడవి పెదవుల వద్ద కోఱలు వంటివి కాగా అడవిపందిగా తిరుతుగూ ఆ అంతఃపుర కాంతల్ని బెదరించాడు. బెదిరింపుతో గూడిన బాలరాముని ఈ చిలిపి చేష్టలో ఆదివరాహావతారస్ఫూర్తి ఉత్పలమై పరిమళించింది – ఈ పద్యంలో.

ఉ॥ "ఇక్కడనున్న రాముఁ డిపు డిక్కడ లేఁడని యింతలోన నే
దిక్కున కేగెనో యని మతిన్ గుదుసుళ్ళుగ నాల్గుమూలలన్
ద్రొక్కిసలాడు తల్లికినిఁ దోచును రాముఁడు వేల్పుటింటిలో
నిక్కడి విగ్రహం బచట నిక్కడ నక్కడిదిన్ గ్రహించుచున్" (పుట81)

ఇంతకు ముందున్న బాలరాముడు ఇపుడిక్కడ కనిపించడం లేదు. ఎక్కడికి వెళ్లాడని తల్లి కౌసల్య – ఆలోచనలతో సుడులు తిరిగి ఇంటి నాలుగు మూలల వెదకి చూసింది. చివరికి కనిపించాడు. ఎక్కడ? పూజామందిరంలో. ఏం చేస్తున్నాడు? ఇక్కడి విగ్రహాలనక్కడా, అక్కడి విగ్రహాలనిక్కడా పెడుతున్నాడు. మరి – రాముడే దేవుడు గదా! ఆ కాలం నాడు విగ్రహాలుండడం ఏమిటి? అంటే రాముడు కేవలం విష్ణుంశరూపమైన అవతారపురుషుడు. నారాయణుడు, రంగనాథుడన్న పేర్లతో దశరథుని కాలంలో గూడా విగ్రహాలు ఉన్నాయి. దేవుని బొమ్మలతో ఆటలాడడం – దేవుని వంటి పిల్లల మనస్తత్వమే. మా మానుమడు చి॥ కార్తీక్ కూడా మా ఇంట్లో పూజామందిరంలో ఉండే చిన్నచిన్న దేవుడి బొమ్మల నన్నింటినీ ఒకచోట పేర్చి – ఏదో వాడికి తోచిన ఆట ఆడుతూ ఉంటాడు. గోస్వామి తులసీదాసుని బాలరాముడు కూడా పూజామందిరంలోని నైవేద్యం పెట్టడానికై సిద్ధంగా ఉన్న ప్రసాదాన్ని తింటూ మూతి నిండా పూసుకున్నాడు. అసలు – 'దేవుడు' అనేది సంస్కృత పదం. ప్రకాశమానరూపుడని దాని అర్థం. కాని ఆ 'దేవుడు' అనే పదాన్ని తెలుగుపదంగా చూస్తే 'వెదకండీ!' అని అర్థం. అనాదిగా వెదకబడే వాడు దేవుడే గదా! ఆ దేవుణ్ణి నిరంతరమూ వెదికేవాడు మానవుడే గదా! ఈ ఆధ్యాత్మిక పారమార్థిక దృష్టితో చూస్తే కౌసల్య, యశోద – వంటి మాతృమూర్తులు చేసిన పని అదే గదా! వారెంత ధన్యజీవనులో గదా! అని అనిపిస్తుంది – మనకు. కనుక ఈ పసిచేష్ట ఎంతో ఆధ్యాత్మిక స్ఫూర్తిమంతం అని గ్రహించాలి.

ఉ॥ **"ఒక్కెడ నుండ వేమిర! శిశూ! యదియేమిటిరయ్య! సేఁత; నీ**
కక్కఱలేని దంచుగలదా? యొకఁడే పనియైన రాఘవా!
యక్కడఁబోవరాదు; మదిరయ్య! ప్రభూ! ప్రభు! రంగనాథుఁడీ
దిక్కున నుండె; నీవు నరుదెమ్మిటకున్ బసితండ్రి! వేగమే" (పుట 81)

పూజామందిరంలోకి చేరి ఇక్కడి విగ్రహాల నక్కడ, అక్కడి విగ్రహాలనిక్కడ పెడుతున్న బాలరాముణ్ణి వెదకి పట్టుకొని కౌసల్య నానా హైరానా పడుతూ మందలిస్తోంది – సహజసుందరంగా – ఈ పద్యంలో. 'ప్రభూ!' అన్న సంబోధనం ఆమె తెలియకుండానే పరమాత్మవాచకం అయింది ఇక్కడ. ఆ బాలరాముణ్ణి వారిస్తూ అలా పిలవగానే ఆ పసివాడు చప్పట్లు కొడుతూ నవ్వుతాడు. కౌసల్య ఆనందిస్తుంది. కానీ – అంతటితోనే రాముడు ఆగాడా? – ఊహూఁ! లేదా!

"తూనీగంబలెఁ బోయి నీళ్ళులనుఁ జిందున్ - జిమ్ముఁ - జిల్కున్ - శర
స్నానంబున్ బుడిసిళ్ళుగాఁ గొను రఘుస్వామిన్ విలోకించి తం
ద్రీ! నారాయణ! యేమి మీవని? యటం చేకారి - కౌసల్య ర
త్నానూనంబగుపయ్యెదన్ దుడుచు యత్నానూనసాధ్యున్ శిశున్"

ఉన్నట్టుండి తప్పించుకొని తుళ్ళుత పరుగెత్తే పిల్లల్ని – విశ్వనాథవారు తూనీగతో పోల్చడం ఎంతో సహజసుందరంగా ఉంది. నీళ్లను చిందగొడుతూ, చిమ్ముతూ, తలస్నానం చేయడానికి పుడిసిట్లో నీళ్లను తీసుకున్న బాలరాముణ్ణి కౌసల్య వారిస్తూ "నారాయణా!" అని సంబోధిస్తూ "ఏమిటి మీ పని?" అని మందలిస్తోందట. ఇచట "నారాయణా!" అన్న సంబోధనం ఔచితీమహితం. 'నారాయణ' అంటే "నారం అయనం యస్య సః" అంటే నీరు నివాసంగా గలవాడు, జ్ఞానమే నివాసంగా గలవాడు" అని రెండర్థాలూ ఉన్నాయి. తనకు తెలియకుండానే రాముణ్ణి విష్ణువుగా సంబోధించింది. రత్నాలకాంతి గల తన పయ్యెదతో – ఆ శిశువు శరీరాన్ని తుడుస్తుందట. ఇక్కడ విశ్వనాథవారు రాముణ్ణి వర్ధిశిశువని అనలేదు. "యత్నానూనసాధ్యున్ శిశున్" అని అన్నారు. అంటే ఎంత ప్రయత్నించినా తుడవడానికి సాధ్యంకాని విశిష్ట దేహం కలవాడన్నమాట బాలరాముడు. తాను తుడవడానికి ఉపయోగించే పయ్యెద ఎంతరత్నానూనమైనా ఆ శిశురాముడు మాత్రం "యత్నానూన సాధ్యుడే అయినాడు – ఇక్కడ రెండు సార్లు ప్రయోగింపబడిన "అనూన" పునరుక్తి దోషయుక్తం కాదని గ్రహించాలి. ఈ సన్నివేశాన్ని విశ్వనాథవారు – పోతనగారి భాగవతంలో బాలకృష్ణుని కట్టడి చేయడానికై యశోద శ్రమపడిన సంఘటనను ప్రేరణగా తీసుకొని రచించారు. విశ్వనాథవారే అన్నట్లుగా ఇంతటి ఆకర్షణీయ సన్నివేశాలను భక్తి భావయుక్తంగా రచించిన **"పోతన్న తెలుగుల పుణ్యపేటి"** గదా! నిజంగా.

శా॥ "తానో 'లాములు'; తండ్రి పేరెవరయా? "దాచాతమాలాలు; 'నా
లే-నాపేర'; 'నమ్మగాల'నఁగ; నోలిందల్లి 'కౌసల్యఁ దం
డ్రీ!' 'నాగా - ననఁబోయిరాక కనులన్ నీర్వెట్టఁ; 'గౌసల్య నేఁ
గానే కానులె; యమ్మనే' యని ప్రభున్ గౌసల్య ముద్దాడెడిన్" (పుటలు 81,82)

ఇందులో కౌసల్య - తన పసిరాముడికి మాటల్ని పలికించే తెలుగు తల్లిగా కనిపిస్తుంది. రాముడు వచ్చీరాని పలుకులను - ముద్దులు మూటలు గట్టేలా మాటాడే తెలుగు పసివాడుగా కనిపిస్తాడు. ఒక్కొక్కప్పుడు ఆ మాటల్ని పలుకలేకపోతే ఏడ్చే బాలరాముడిగా కూడా కనిపిస్తాడు - తల్లి కౌసల్య 'నీ పేరేమిట'ని అడిగింది. 'రాముడు' అనడానికి బదులుగా 'రాములు' అన్నాడు. 'సరే, తండ్రిగారి పేరేమిటి? 'అని అడిగింది. 'దశరథమహారాజు' అనడానికి బదులుగా 'దాచాతమాలాలు' అన్నాడు. పరిశీలిస్తే పసివాళ్లకి చాలామందికి తెలుగులో రేఫను పలుకలేరు. దానికి బదులుగా 'ల' కారాన్ని పలుకుతారు. అప్పట్లో వారి ఉచ్చారణావయవం అలానే ఉంటుంది. మరి! 'సరేలే! నా పేరేమిటి?' అని అడిగింది. 'కౌసల్య' అని పలకడానికి బదులుగా 'అమ్మగాలు' అన్నాడు. 'అమ్మగార'ని ఆ పసివాడి ఉద్దేశం. 'కాదు నా పేరు కౌసల్య' అన్నది. ఆ మూడక్షరాల్ని బాలరాముడు కళ్లనీరు పెట్టుకున్నాడు. అప్పుడా మాతృమూర్తి కౌసల్య 'నేను కౌసల్యను కానులే! అమ్మనే' అని ఆ బాలరామున్ణి ముద్దాడుతుందట. అసలు - ఆలోచిస్తే 'కౌసల్య' అన్న శబ్దం చాలా మెలికలు గలిగిన సంయుక్త వర్ణంతో కూడినది. పిల్లలు పలుకలేరు. అంతేకాదు - ఆధ్యాత్మిక పరంగా మరో విశేషం ఉంది. విశ్వనాథవారు - బాలకాండం - ఇష్టిఖండంలో దశరథుని ముగ్గురు భార్యల్ని గురించి పరిచయం చేస్తూ "కౌసల్య ముక్తి కాంతాసమానకార" (7 పద్యం) అని అన్నారు. పరిణత ప్రజ్ఞులకు లభించే ముక్తి కాంత పసివాడికి ఎలా లభిస్తుంది? చెప్పండి! అందుకే బాలరాముడు 'కౌసల్య' అన్న శబ్దాన్ని పలుకలేక కళ్లనీరు పెట్టుకున్నాడు.

అసలు - బాలరాముడికి - తల్లి కౌసల్యదగ్గర కంటే కూడా పినతల్లి కైక దగ్గరే చనువు ఎక్కువ. ఆ విషయాన్ని విశ్వనాథవారు అనేక పద్యాల్లో చెప్పారు. మచ్చుకో పద్యాన్ని చూడండి :

"దాగుడుమూతలాడుదురు తానునుఁ గైకయు రామచంద్రు లె
చ్చోఁ గనిపింపకుండఁ జనుచో – వెనువెంటనె పోవు లక్ష్మణుం
డాగఁగరాని వేగమున నందెల సవ్వడి మందగించుచున్
బోఁగల రాము కన్పడమి మూర్తము నోర్వని తల్లికుందఁగన్" (పుట 82)

అప్పుడప్పుడూ కైకేయీ బాలరామచంద్రులు దాగుడుమూతలాట ఆడుతూ ఉంటారట. ఆ సమయంలో ఎవరికీ కనపడరట. అప్పుడు బాల లక్ష్మణుడు ఆగరాని వేగంతో అందెల సవ్వడి మందగిస్తూ ఉండగా – రాముని విరహాన్ని ఒక ముహూర్తం కూడా తట్టుకోలేక వెదకడానికి పోతాడట – తన తల్లి బాధపడుతూ ఉండగా చూశారా! భవిష్యత్తులో అరణ్యవాసం చేసేటప్పుడు రాముణ్ణి వెదకడానికి సీత ఆజ్ఞపై వెడలిన లక్ష్మణుడు కనిపిస్తున్నాడు పై పద్యంలో. ఇందులోని "తల్లికుందగన్" అనే పదం కూడా భవిష్యత్కథా పరమైన సూచనగా సీతాదేవి బాధపడుతూ ఉండగా అన్న అర్థరూపంలో అందగించింది. **ఇలా రామాదుల శైశవలీలల్లో భవిష్యత్కథా సన్నివేశాల్ని సహజ సుందరంగా సూచన చేయడం అనేది కవి సమ్రాట్ వంటి రచనానుభవజ్ఞులకే సాధ్యం.**

అసలు – దశరథుని కుమారులలో రామలక్ష్మణులకూ, భరతశత్రుఘ్నులకూ అనుబంధం ఎక్కువ. ఇటువంటి రామలక్ష్మణుల అనుబంధాన్ని కూడా పై పద్యంలో విశ్వనాథవారు సూచించారు. శ్రీమిన్నికంటి గురునాథశర్మ గారు కూడా ఈ క్రింది పద్యంలో

"గిలగిలయేడ్తువ; మ్మయెదిగిళ్లకు నిల్వవు హొన్నుగజ్జియల్
గలగలమ్రోగఁదన్నుదు; చొకాటపు బొమ్మలొసంగఁజిట్టి చే
తులపడద్రోతువి; ద్దివిని తోడనె రాగ సుమిత్ర – చంకలోఁ
గులికెడి లక్ష్మణుం బుణికి కొంచును నవ్వెదవేల? రాఘవా!"

(శ్రీరామనామక్షేత్రం – గుంటూరు – మోక్ష సాధని పత్రిక – రజతోత్సవ సంచికలో ప్రచురితం) అని ఏడుస్తున్న బాలరాముడు – సుమిత్ర చంకలో కులికే బాలలక్ష్మణుని చూసి కొంటెగా నవ్వుతాడని చెప్పి వారిరువురి అనుబంధాన్ని చంపకమాలలో పరిమళింపజేశారు – మనోజ్ఞంగా.

కం॥ "ఒక నవ్వు నవ్వ రాముం। డొక కన్ననుఁ బెట్ట – రాముఁడొక నడనడువన్
వికచనయనుఁడై దశరథుఁ । 'డకటా! యజులుట్టిపడిర!' యని తనుమఱచున్" (పుట 83)

మనం కూడా ఈ శైశవలీలా సన్నివేశాల్ని చదివి దశరథునితో పాటుగా మనల్ని మనం మరచిపోతాం. మన బాల్యదశావిశేషాలు కొన్నైనా మనమదిలో మధురస్మృతులు గా మెదిలి తీరతాయి. **కౌసల్యాదుల అమ్మతనం, దశరథుని నాన్నతనం** – ఈ ఘట్టంలో కట్టలు తెంచుకుని మరీ ప్రవహించింది. కేవలం సంపాదన దృష్టితో యాంత్రిక జీవనం చేసే నేటి కుటుంబాలకు మానవసంబంధాలు ఎలా ఉండాలి? అన్న విషయాన్ని ఈ ఘట్టంలోని అక్షరాక్షరమూ చాటిచెబుతోంది. పఠితలనందరినీ ఆనం**"దాత్మజ్యోతి"** స్వరూపులుగా తీర్చిదిద్దుతోంది. ఇదంతా విశ్వనాథవారి **"సకలోహవైభవసనాథత్వా"**నికి ఆదర్శ నిదర్శనమే. ✦ .... (సశేషం)

స్వామివారి సందేశము

అప్పుడు స్వామివారికి కొన్ని విషయములు గుర్తుకు వచ్చాయి. రామక్రిష్ణ అనే పేరుతో అవతరించి సదాశివం అనే పేరుతో గురువు దగ్గర దీక్ష తీసుకుని స్త్రీల ముఖం చూడకుండా వారికి దూరంగా ఉంటూ రాముడి గురించి కృష్ణుడు గురించి పాడి, మౌనంగా, ఏకాంతంగా ఉన్న శ్రీ సదాశివబ్రహ్మేంద్ర స్వామిని తన లీలాకటాక్షంతో యుక్త వయస్సులో ఉన్న ఒక ఆడపిల్ల వేషములో వెళ్ళిన దుర్గ అమ్మవారు తన మీద పాట పాడమని అడిగితే స్వామివారు అడిగినది అమ్మవారని తెలియక, ఆ మాటలు వినిపించిన వైపు కూడా కనీసం చూడకుండా వెళ్ళిపోతారు. అప్పుడు అమ్మవారి శాపం వల్ల స్వామి వారికి వళ్ళంతా అమ్మ పోస్తుంది. అప్పుడు స్వామివారు వచ్చినది ఎవరా! అని చూడగా అమ్మవారు దుర్గాదేవిగా దర్శనం ఇచ్చి తంజావూరు వద్ద పున్నైనల్లూరులో పుట్టమట్టితో విగ్రహం చేసి తనను ప్రార్థించమని ఆజ్ఞ ఇస్తారు. అమ్మవారి ఆజ్ఞ ప్రకారం స్వామివారు అక్కడకు వెళ్ళి పుట్టమట్టితో తన తపోబలం వల్ల విగ్రహం చేసి యంత్రప్రతిష్ఠ చేసి కొన్ని రోజులు అక్కడే ఉండి అమ్మవారి మీద కొన్ని శ్లోకాలు కూడా వ్రాశారు. ఈ సంఘటన అనంతరం స్వామివారి శక్తి అడవిలో అంటుకున్న నిప్పువలె ఆ ఊరంతా వేగంగా వ్యాపించినది. ఆ ప్రాంతం పుదుక్కోట రాజ్యం క్రింద ఉన్నది. ఆ మహారాజు స్వామివారి భక్తులయ్యారు. రోజు రోజుకి భక్తుల రాక ఎక్కువ అయినది. దీనినుండి బయట పడుటకు స్వామివారికి కొంత కాలం పట్టింది. తర్వాత అమ్మవారి ఆశీస్సులతో నెరూర్ వెళ్ళారు. అదేవిధంగా శ్రీ రామకృష్ణ పరమహంస చిన్న బాలకునిగా ఉన్నప్పుడు ఆయన తండ్రి అతనిని గుడిలో ఉంచి తాళం వేసి వెళ్ళటం, అమ్మవారి ముందు పెట్టి ఉన్న ప్రసాదం అమ్మవారు తీసుకోలేదని చూసి చిన్నపిల్లవాడయిన రామకృష్ణుడు విగ్రహ రూపంలో ఉన్న అమ్మవారిని తినమని ప్రసాదం ఇవ్వటం, అమ్మవారు తినటం ఇట్లా ఒక మాయ అమ్మవారే సృష్టించి రామకృష్ణను ఒక జ్ఞానిగా ప్రపంచానికి మంచి దారి చూపించేటట్లు చేశారు. అలాగే ఆదిశంకరులు మొదలు ప్రతిజ్ఞాని జీవితము లోను ఏదో ఒక ఘట్టంలో శక్తిస్వరూపిణి అయిన అమ్మవారు వేర్వేరు రూపాలతో వేర్వేరు నామాలతో అనుగ్రహించి ఎందరో జ్ఞానులను తమ శక్తిద్వారా లోకానికి పరిచయం చేశారు. అన్నీ మాయే అని అనుకుని శూన్యంలో సుఖం వెతుకుతూ ఉన్న నాకు ఫారెస్ట్ అధికారి అయిన ఒక శిష్యుని పంపి అతని ద్వారా తన ఆత్మశక్తి అయిన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన ఈ సమయములో, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి తండ్రికే గురువుగా ఉపదేశం చేసిన ఈ క్షేత్రంలో దయానిధి అయిన కామాక్షి అమ్మవారు తనకు సంబంధం లేని ఈ పని చేయిస్తున్నారే. ఇంకా ఎన్నెన్ని లీలలు అమ్మవారు చేయాలని అనుకుంటున్నారో. ఎట్లాగో నేను ఇక్కడికి వచ్చి జనం మధ్య ఇరుక్కుపోయాను. సుబ్రహ్మణ్యేశ్వరస్వామియే నన్ను ఇందునుండి బయట పడవేయమని తల్లికి చెప్పాలి.

ఇట్లా అన్నీ గుర్తు చేసుకుంటూ తనపైన దయ చూపమని కళ్ళు మూసుకుని సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని ప్రార్థిస్తూ ఉన్నారు. కొంతసేపు కళ్ళు మూసుకున్న తర్వాత కాళ్ళ గజ్జెల శబ్దం, స్త్రీల నవ్వు శబ్దం వినిపించాయి. కళ్ళు తెరిచి చూశారు. ఏమీ కనిపంచలేదు. ఎవరూ లేరు. ఒక అశరీరవాణి మాత్రం వినిపించింది. ఒక వారం పాటు ఇక్కడే ఉండు. ఇక్కడి నుండి తంజావూరు ఈశ్వరుని దేవాలయం సమీపములో స్వర్ణ కామాక్షి అనే పేరుతో వెలసి ఉన్నాను. ఆదిశంకరులు నన్ను ప్రతిష్ఠించినారు. నువ్వు అక్కడికి రా అని వినిపించినది. అది విన్న తర్వాత కూడా స్వామివారు అక్కడ ఉన్నవారు ఎవరికీ ఏమీ చెప్పకుండా మౌనంగా కూర్చొన్నారు. ఆరోజు రాత్రి స్వామివారికి కలలో "తిరువణ్ణామలైలో అమ్మవారి భుజంపైన రామచిలుక రూపములో ఉన్న అరుణగిరినాథుని దర్శనం లభించినది మరియు ఈ సంఘటన వల్ల నీకు ఎటువంటి ఇబ్బంది రాదు. అమ్మవారు నీకు పరిపక్వత లభించుట కోసమే ఇవి అన్నీ చేస్తున్నారు. నన్ను చూడు అమ్మవారి అనుగ్రహంతో నేను సదా ఆమె సన్నిధిలోనే ఆమె భుజంపైనే భక్తులకు దర్శనం ఇస్తూ ఉన్నాను" అనే సందేశం లభించినది. ఇవి అన్నీ విన్న తర్వాత కూడా స్వామి మనస్సులో ప్రశాంతత కనిపించలేదు. బోయవాని వలలో పడ్డ జింకవలె అనుభూతి చెందారు. ఏదో ఒకరకంగా దీనినుండి బయటపడాలనే ఆలోచన ఎక్కువ అయినది.

మర్నాడు సాయంత్రం షుమారు గం॥ 5-00 లు అయినది. గుడి పూజారి వచ్చి పూజా కార్యక్రమాలకు సిద్ధం చేసి వచ్చే భక్తులకు అమ్మవారికి పూజచేసి ప్రసాదం ఇస్తూ ఉన్నారు. స్వామివారి వద్దకు భక్తులు రావటం దర్శనం చేసుకుని వెళ్ళటం జరుగుచున్నది. సాయంత్రం షుమారు గం॥ 7-00 ల సమయములో ఒక ముసలి వ్యక్తి చేతికి కర్ర సహాయంతో నడుస్తూ వచ్చి స్వామివారి ముందుకు వచ్చి ఆయనను చూసి మందహాసం చేశారు. మిగిలిన వివరాలు వచ్చే సంచికలో తెలుసుకుందాం..



శ్రీమతే రామానుజాయనమః

శ్రీమదప్పయ్యదీక్షితేన కృతః

వరదరాజస్తవః

వ్యాఖ్యాత - డా॥ కె. లక్ష్మీనారాయణ, నెల్లూరు.

పద్మములు ఆప్తమిత్రములు

శ్లో॥ అఙ్ఘ్రిద్వయస్య తవ సన్తతమన్తరఙ్గమ్
అమ్భోజవర్గమిహ యోజయతి శ్రియా తత్ ।
ఉత్కోచదానమిదముష్ణకరస్య బాల్యాత్
తత్కాన్తిరత్నచయచోరణతత్పరస్య ॥ 39

ప్రతిపదార్థము : తవ = నీయొక్క, అఙ్ఘ్రి-ద్వయస్య = శ్రీపాదముల జంటకు, సన్తతమ్ = ఎల్లప్పుడును, అన్తరఙ్గమ్ = మిక్కిలి ఆత్మీయమైన, అమ్భోజ-వర్గమ్ = పద్మముల సమూహమును, శ్రియా = శోభయను సంపదతో, యోజయతి = (సూర్యుడు) కూర్చుచున్నాడు. తత్ ఇదమ్ = ఇట్లు శోభను కలిగించుట అనునది, బాల్యాత్ = చిన్నతనము వలన, తత్-కాన్తి-రత్న-చయ-చోరణ-తత్పరస్య = శ్రీచరణముల కాంతియనెడు రత్నరాశిని అపహరించుటలో అమితమైన ఆసక్తి గల, ఉష్ణకరస్య = సూర్యునియొక్క, ఉత్కోచ-దానమ్ = లంచమును ఇచ్చుటయే అగును.

తాత్పర్యము : ఓ వరదరాజప్రభూ! నీ శ్రీచరణములకు సర్వదా తమతో సమానమైనంత ఆప్తవర్గములోనివి కమలములు. అట్లు నీకు ఆత్మీయములైన అరవిందములకు సూర్యుడు ఉదయముననే శోభాసంపత్తిని కూర్చి వికసింపజేయుచున్నాడు. అట్లు చేయుటకు కారణము అతడు బాల్యమున అజ్ఞానముచే నీ శ్రీపాదకాంతులనెడు రత్నములను అపహరింపదలచి వాటి మిత్రములైన సరోజములను ఆకట్టుకొనుటకు వాటిని లంచమిచ్చుటయే కావచ్చునని తోచుచున్నది.

తత్త్వవేది : వెనుకటి శ్లోకమునందు **"అహస్కరతస్కరః"** అని సూర్యుని చోరునిగా పోల్చుట వలన వరదుని శ్రీపాదకాంతులు సూర్యదీప్తులతో సమానమైనవని తెలియజేయడమైనది. ఈ శ్లోకమున తస్కరుడైన సూర్యుని చౌర్యక్రియానిర్వహణ నైపుణ్యమును వర్ణించుచు శ్రీపాదములకు పద్మము ఆప్తమిత్రములు అనుటద్వారా పద్మశోభాసామ్యమును కవివరులు తెలుపుచున్నారు.

లోకములో కొందరు వ్యక్తులు ఉన్నతులైన - వారి వద్దనున్న సంపదను వారికి తెలియకుండగనే అపహరించి స్వాధీనము చేసికొన దలచుచుందురు. అట్టివారు ఆ సంపదకు యజమానులైనవారి యొక్క మిత్రులను, సన్నిహితులను తనకు అనుకూలమైన వారినిగా

చేసికొనుటకు ప్రయత్నింతురు. అందుకై వారికి కానుకలను, లేక లంచములను అక్రమ పద్ధతిలో ఇచ్చుచుందురు. ఇట్టి వ్యవహారము లోకములో ప్రసిద్ధమే. ఇట్టి వ్యవహారమును మనసులో నుంచుకొని ఇచట సూర్యుడు పద్మములను వికసింపజేయుటయను ఉపకారము కూడా లంచమును ఇచ్చుట వంటిదేయని చమత్కరించుచున్నారు. భగవంతుని చరణములు కమలములను పోలినవని తెలుపుట యిందుకు ఫలము.

"సఞ్చిన్తయేత్ భగవతశ్చరణారవిన్దమ్" – భాగ. 3. 28. 21,

"వామపాదామ్బుజాఙ్గుష్ఠనఖస్రోతో వినిర్గతా" – వి.పు. 2. 8.

"తవామృతస్యన్దిని పాదపఙ్కజే నివేశితాత్మాకథమన్యదిచ్ఛతి" – స్తోత్రరత్నమ్

ఇత్యాదిగ పురుషోత్తముని చరణద్వంద్వము అరవిందసదృశమని మహర్షులు, మహాభక్తులు కొనియాడుట ప్రసిద్ధము. కనుక, పద్మములు భగవంతుని శ్రీపాదములతో సమాన ధర్మములు గల ఆప్తమిత్రములు.

బాల్యాత్ తతాన్తి.... తత్పరస్య : భగవానుని శ్రీచరణకాంతియే ఇచట రత్నసమూహముగ వర్ణింపబడినది. ఆ రత్నరాశిని ఎట్లైనను తస్కరించి తాను పొందవలెనని సూర్యుడు అవివేకమువలన అభిలషించినాడు. అక్రమముగా చేయు అట్టి సంపాదనకై వరదుని పాదములకు మిత్రములైన పద్మములను తనకు సహాయకారులుగ భావించినాడు. వాటికి అతిశయమును కలిగించి ఆనందింపజేసి, అటుపైన వాటిద్వారా తనకు అభిలషితములైన వరదరాజ శ్రీపాదదీప్తి యను రత్నములను సంపాదింపవలెనని తలచినాడు.

ఉత్కోచదానమ్ : సూర్యుడు పైవిధమైన తన కార్యమును నెఱవేర్చుకొనుటకై ప్రతిదినము ఉదయకాలమున పద్మములను వికసింపజేయుచు వాటికి ఉత్కోచమును అనగా లంచమును ఇచ్చుచున్నాడట. అట్లు వికాసమును పొంది ఆనందించిన కమలములు తమ మిత్రములైన శ్రీపాదముల కాన్తి రత్నములను ఎవఱికిని తెలియకుండునట్లు తెచ్చి తనకిచ్చునని సూర్యుని ఆశయమట. ✦ .... (సశేషం)

ఆదిత్యహృదయం

(7) డా॥ ఈ.ఏ. శింగరాచార్యస్వామి, తిరుపతి.

10) ఆదిత్యః సవితా సూర్యః ఖగః పూషా గభస్తిమాన్ ।
సువర్ణసదృశో భానుః హిరణ్యరేతా దివాకరః ॥

భూమికి నాయకుడు, లోకాలను సృష్టించేవాడు, ప్రాణులను ప్రేరేపించే వాడు, ఆకాశంలో సంచరించేవాడు, వర్షంద్వారా లోకాలకు బలాన్ని కల్గించేవాడు, కిరణాలను కలవాడు, హిరణ్మయుడు, ప్రకాశించేవాడు, హిరణ్మయమైన బ్రహ్మాండాన్ని నిర్మాణం చేసేవాడు అయిన ఈ ఆదిత్యుడు పగటికాలానికి కారణమైనవాడు.

వ్యాఖ్యానం : ఈవిధంగా ఇంతవరకు ఆదిత్యుని స్వరూపాన్ని ఉపదేశించి, ఆ ఆదిత్యునకు చెందిన ఆదిత్యహృదయస్తోత్రాన్ని ఈ శ్లోకంనుండి అగస్త్యుడు ఉపదేశిస్తున్నాడు. ఈ ఆదిత్యహృదయస్తోత్రం "ఆదిత్యః", "సవితా" ఇత్యాదిగా ఆరంభమై, "లోకసాక్షిణే" (21వ శ్లోకం లోని) అనే పదంతో పూర్తి అవుతున్నది. ఈ స్తుతిలోని "ఆదిత్యః సవితా" ఇత్యాదిగా కొన్ని నామాలు ప్రథమావిభక్తిలో ఉన్నాయి. వీటికి "త్వమ్" అనే దాన్ని చేర్చుకొని, "నీవు ఆదిత్యుడవు, సవితవు" అని అర్థాన్ని చెప్పాలి. కొన్ని చతుర్థీ విభక్తిలో ఉన్నాయి. వాటికి "నమః" అనే పదాన్ని చేర్చి, "అటువంటి నీకు నమస్కారం" అనే అర్థాన్ని చెప్పాలి.

(ఆదిత్యః) – అదితికి కుమారుడు ఆదిత్యుడు. లేక, "అదితి" అంటే అఖండమైన భూమండలం. దానికి పతి కనుక ఆదిత్యుడనబడుతున్నాడని కూడా చెప్పవచ్చు. ఈ నామాన్ని శ్రీ పరాశరభట్టర్ తమ సహస్రనామభాష్యంలో ఆదిత్య మండలాంతర్యామి అయిన భగవానుని పరంగా వివరించారు.

(ఆదిత్యః) – "స్వవాచకాత్ ఆవర్ణాత్ ఆత్ ఇత్యః ప్రాప్యః ఇతి ఆదిత్యః" (సంకర్షణుని బోధించు బీజాక్షరమైన 'ఆ' అనే వర్ణం వల్ల పొందదగినవాడు) అనే భట్టర్ వివరణం స్మరణీయం.

(సవితా)–జగత్తును ప్రభవింపజేసేవాడు. ఇది ద్వాదశాదిత్యనామాలలో ఒకటి.

(సవితా) – "సూర్యద్వారా వృష్టిసస్యాదికం సూతే ఇతి సవితా" (సూర్యుని ద్వారా వర్షం, దానిద్వారా సస్యాలను కల్గిస్తాడు కనుక సవిత)–అనే భట్టర్ వివరణం గ్రాహ్యం.

"సర్వేషాం సాక్షాత్ జనయితా సవితా" – చేతనాచేతనాత్మక ప్రపంచానికి సాక్షాత్తు ఉత్పాదకుడు – అని భట్టర్ చేసిన ఇంకొక వివరణం కూడా స్మరణీయం.

(సవితా) – "సువతి – ప్రేరయతి ఇతి సవితా" – తనకిరణాలతో లోకాలకు ప్రేరణ కల్గిస్తున్నాడు.

(సూర్యః) – "సువతి – ప్రేరయతి కర్మాణి" – జగత్తును అంతటిని తన కిరణాల ద్వారా ప్రేరణను కల్గించేవాడు – అని అర్థం. లేక "సుష్మ ఈరయతి" – ఏ ప్రయోజనాన్ని ఆశించకుండా నిర్హేతుకంగా అందఱిలో ఉండి చక్కగా ప్రేరణ చేసేవాడు – అని అర్థం.

(సూర్యః) – స్థావరజంగమాత్మకజగత్తుకు అంతర్యామి – అని అర్థం. "సూర్య ఆత్మా జగత స్తస్థుషశ్చ" అని అంటూ శ్రుతి ఈ విషయాన్ని తెల్పింది – అని తనిశ్లోకి వివరణం.

(ఖగః) – లోకోపకారంకోసం ఆకాశంలో సంచరించేవాడు.

(పూషా)–వర్షంతో లోకాన్ని పోషించేవాడు. (సూర్యుని తాపమే వర్షానికి కారణం)

(గభస్తిమాన్) – కిరణాలను కలవాడు. "గభస్తి" అంటే సూర్యకిరణం. దివ్యాయుధాలను కలవాడని కూడా అర్థం. గభస్తి పదానికి సుదర్శనమనే అర్థాన్ని భట్టర్ సహస్రనామభాష్యంలో తెలియజేశారు.

(సువర్ణసదృశః) – బంగారు వన్నెను కలవాడు. ఆదిత్యమండలంలో వేంచేసి ఉండే భగవానుని ఛాందోగ్యోపనిషత్తు "హిరణ్యశ్మశ్రుః హిరణ్యకేశ ఆప్రణఖాత్ సర్వ ఏవ సువర్ణః" (బంగారు రంగులోని మీసాలను కలవాడు, బంగారు రంగులోని కేశాలను కలవాడు, నఖాల పర్యంతం పూర్తిగా బంగారు వన్నెను కలవాడు) అని తెలిపింది.

(భానుః) – "సర్వనిర్మాణే–పి అవికుర్వాణో భాతీతి భానుః" – అనంత ప్రపంచాన్ని సృష్టించినా ఏవికారం లేకుండా ప్రకాశించేవాడు కనుక భానువు అనే భట్టర్ వివరణం ఇక్కడ గ్రాహ్యం. దీని ద్వారా భగవానుని వీర్యగుణం తెలుపబడింది. "వీఱిరున్దేళు లకుమ్ తనిక్కోల్ శెల్ల వీవిల్ శీర్ ఆట్రల్ మిక్కాళుమమ్మాన్" (తిరువాయ్–4–5–1) అని ఆళ్వార్ల సూక్తి.

(భానుః)– "అతిభాస్వరేణ సహస్రాంశునా–ప్యుపజీవ్యతే భాభాతి ఇతి భానుః" – "యస్యాదిత్యో భాముపయుజ్య భాతి ఇతి" (గొప్ప తేజస్సును కల సూర్యునకు కూడా ప్రకాశాన్ని కల్గించేటట్లు గొప్పగా వెలిగేవాడు కనుక భానువు) అనే భట్టర్ వివరణం కూడా స్మరణీయం. "తిఙ్గళుమ్ ఞాయిఱుమాయ్ చ్చెళుమ్ పల్ శుడరాయ్ మాయా" (పెరియ తిరు–7–8–2) అనే దివ్యసూరి సూక్తి భావ్యం.

(హిరణ్యరేతాః) – బంగారు వన్నెను కల బ్రహ్మాండాన్ని సృష్టించినవాడు.

"తదండమభవత్ హైమం సహస్రాంశుసమప్రభమ్" (ఆ బ్రహ్మాండం బంగారు వన్నెను కల్గినదై సూర్యుని కాంతివంటి కాంతిని కల్గినది అయినది) అని మనుస్మృతి లోని వచనం ఈ శ్లోకంలో ఒక అక్షరం అధికంగా ఉన్నా, అది మహర్షి ప్రోక్తం కనుక దోషం లేదు.

(దివాకరః) – పగటి కాలాన్ని కల్గించేవాడు – అని కాని, పగటికాలంలో ప్రాణులను ప్రేరేపించేవాడు – అని కాని భావం.

మహేశ్వరతీర్థవ్యాఖ్యానాదివిశేషాలు

(ఆదిత్యః) – "యస్మాత్సర్వమాదత్తే తస్మాదాదిత్యః" (ఎందువలన అన్నిటిని గ్రహిస్తున్నాడో అందువల్ల ఆదిత్యుడనబడుతున్నాడు) అనే వ్యుత్పత్తివల్ల సమస్త విషయాలను అనుభవించేవాడు, గ్రహించేవాడు ఆదిత్యుడు. సర్వభోక్తకదా భగవానుడు. "యస్య బ్రహ్మ చ క్షత్రం చ ఉభే భవత ఓదనమ్" అనే శ్రుతి ఈ విషయాన్ని పల్కింది.

(సవితా) – సమస్తజగత్తును ప్రసవించేవాడు.

(సూర్యః) – అందఱిని ఆయా కర్మలలో ప్రేరేపించేవాడు –అని గాని, చక్కగా ప్రేరేపించేవాడు – అని గాని దీని అర్థం. ప్రేరేపించడంలో భగవానునకు గల గొప్పతనం ఏమంటే – అది సహజమై ఉండడం. "అంతఃప్రవిష్టః శాస్తా జనానామ్ సర్వాత్మా" అని, "యస్సర్వాణి భూతాన్యంతరో యమయతి" అనికదా వేదసూక్తి.

(ఖగః) పరమాకాశ మనబడే పరమపదంలో సంచరించేవాడు, అక్కడ వేంచేసి ఉండేవాడని అర్థం. "యో అస్యాధ్యక్షః పరమే వ్యోమన్" అనే శ్రుతి దీనిని తెలియ జేస్తున్నది.

(గభస్తిమాన్) – అన్ని దిశలలో వ్యాపించి ప్రకాశిస్తున్నది "గభస్తి". అంటే – లక్ష్మీదేవి. ఆమెను కల్గినవాడని అర్థం. లక్ష్మీవిశిష్టుడని తాత్పర్యం. ఈపదంలోని "మతుప్" ప్రత్యయం నిత్యయోగాన్ని సూచిస్తుంది. భగవానునివలెనే లక్ష్మీదేవికూడా ఆ భగవానునితో పాటు సర్వత్ర వ్యాపించి ఉంటుందనే విషయం "యథా సర్వగతో విష్ణు తథైవేయం ద్విజోత్తమ!" అనే విష్ణుపురాణసూక్తివల్ల తెలుస్తున్నది.

(సుపర్ణ..) – "ద్వా సుపర్ణా సయుజా సఖాయౌ" ఇత్యాదిగా ముండకోనిషత్తులో చెప్పబడిన రీతిలో సుపర్ణశబ్దంచే తెలుపబడే పరమాత్మ – అని అర్థం.

(తపనః) – శత్రువులను తపింపజేసేవాడు. "సుఖసుప్తః పరంతపః" అనే శ్రీరామాయణసూక్తి స్మరణీయం.

(భానుః) గొప్పగా ప్రకాశించేవాడని అర్థం. "తమేవ భాంత మనుభాతి సర్వమ్" అనే శ్రుతి స్మరణీయం. ప్రకాశించే ద్రవ్యాలన్నీ ఇతనినిబట్టే ప్రకాశిస్తున్నాయి.

(దివాకరః) – అజ్ఞానాన్ని నివర్తిపజేయడంద్వారా పగలును – అంటే – జ్ఞానాన్ని కల్గించేవాడని అర్థం. ✦ .... (సశేషం)

సంస్కృతభాషాపూర్ణిమ

शुभाषितम्

सत्यं माता पिता ज्ञानं धर्मो भ्राता दया स्वसा ।
शान्तिः पत्नी क्षमा पुत्रः षडेते मम बाधन्वाः ।।

A Common man asks from a saint who sits in a divinely blessed mood about his family. The saint replies, giving introduction of his family, "Truth is my mother, Knowledge is my sire, Religion is my brother, Mercy is my sister, Peace is my life and Tolerance is my son. All these six make my family." (कौटिल्यस्य नयः-१२)

पठामि संस्कृतं नित्यं वदामि संस्कृतं सदा
ध्यायामि संस्कृतं सम्यक् वन्दे संस्कृतमातरम्।
संस्कृतस्य प्रसाराय नैजं सर्वं ददाम्यहम्
संस्कृतस्य सदा भक्तो वन्दे संस्कृतमातरम्।
संस्कृतस्य कृते जीवन् संस्कृतस्य कृते यजन्
आत्मानमाहुतं मन्ये वन्दे संस्कृतमातरम्।

पितृ शब्दरूप			
विभक्तिः / वचनम्	एकवचनम्	द्विवचनम्	बहुवचनम्
प्रथमा	पिता	पितरौ	पितरः
द्वितीया	पितरम्	पितरौ	पितॄन्
तृतीया	पित्रा	पितृभ्याम्	पितृभिः
चतुर्थी	पित्रे	पितृभ्याम्	पितृभ्यः
पंचमी	पितुः	पितृभ्याम्	पितृभ्यः
षष्ठी	पितुः	पित्रोः	पितॄणाम्
सप्तमी	पितरि	पित्रोः	पितृषु
सम्बोधन	हे पितः।	हे पितरौ।	हे पितरः।

पुष्पाणि
कर्णिकारः
कमलम्
पारन्ती
उत्पलम्
सेवन्तिका
द्रोणपुष्पम्
ओलिया
चंपकम्
सूर्यकान्तिः
पाटलपुष्पम्
जपा
शतकुंभः
मल्लिका
नागपुष्पम्
मन्दारम्
अशोकम्


निन्दन्तु नीतिनिपुणाः यदि वा स्तुवन्तु
लक्ष्मीः समाविशतु गच्छतु वा यथेष्टम्।
अद्यैव वा मरणमस्तु युगान्तरे वा
न्याय्यात् पथः प्रविचलन्ति पदं न धीराः॥
THE BRAVE PEOPLE NEVER WITHDRAW
FROM THE RIGHT WAY.



అచ్చ తెలుగు కత

మొలను దోలుఁ దలను జాలు మొనల వాలు నిండువె
న్నెలలఁ బోలు నొడలిడాలు నీటు దేలు చిల్కు మైఁ
జెలఁగు నాలు మలను బ్రోలుఁ జెడని మేలు గల్గి ని
చ్చలును సోలుకొనుచుఁ గ్రాలు జగము నేలు వేలుపా!

– కూచిమంచి తిమ్మకవి, నీలాసుందరీ పరిణయము

పురుషులందు పుణ్యపురుషులు వేరయా! అన్నట్టు తెలుగులో అచ్చతెలుగు వేరు. తెలుగు భాషలో ఎన్నో ఇతర భాషా పదాలు చేరినట్టు మనకు తెలుసు. పండితులకు సంస్కృతం మీద గౌరవం ఎక్కువ. సంస్కృతకావ్యాలు విరివిగా చదువుకొని ఉండటం చేత, వాటిని తెలుగులోకి విరివిగా అనువాదం చెయ్యటం చేత ఆ భాషాపదాలు గూడ విరివిగా తెలుగులో చేరాయి. వీటినే 'తత్సమాలు' అంటారు. 'సంస్కృత ప్రాకృత భాషా తుల్యంబగు భాష తత్సమంబు' (చిన్నయసూరి, బాలవ్యాకరణము). ఈ తత్సమాలు తెలుగులో కోకొల్లలు. నన్నయ మొదలు దాదాపుగా ప్రాచీన కవులంతా మార్గపద్ధతికి చెందినవారు. అంటే సంస్కృత భాషా సంప్రదాయానికి బద్ధులైనవారు. కనుక వారి రచనల్లో ఆ భాష నుండి దిగుమతి అయిన మాటలే ఎక్కువగా చోటు చేసుకొన్నాయి. అందువల్ల తెలుగు కావ్యాల్లో తెలుగుదనం కోసం వెతుక్కోవాల్సిన కర్మ దాపురించింది. నన్నెచోడుడు, తిక్కన, అన్నమయ్య, వేమన మొదలు కొద్దిమంది కవులే దీనికి మినహాయింపు.

దేశికవిత్వశాఖకి చెందిన పదాలు, పాటల్లోనే తెలుగుదనం గుబాళించింది. అయితే వాటికి కావ్యగౌరవం లభించలేదు. ఇటువంటి పరిస్థితిలో మధ్యయుగానంతర కాలంలో కొద్దిమంది కవులు తెలుగుకు పట్టంగట్ట దలచారు. సంస్కృతం ఆధిపత్యాన్ని త్రోసిరాజని అచ్చతెలుగు కావ్యాలు మొదలుపెట్టారు. అంటే ఈ రచనల్లో ఈ గడ్డమీద పుట్టి పెరిగిన మాటలే తప్ప పరభాషా పదాలుండవన్నమాట. దీనితో కవితాకన్య కాస్త తెలుగు గాలి పీల్చగలిగింది.

ఈ వరసలో క్రీ.శ. 17-18 శతాబ్దాన గోదావరీ మండలంలో కందరాడ కరణమైన కూచిమంచి తిమ్మకవి 'నీలాసుందరీ పరిణయము' అనే అచ్చ తెలుగు కబ్బం వ్రాశాడు. పిఠాపురం రాజు రావు మాధవరాయ మహీపాలుడి చేత సన్మానం పొందాడు. అయితే రాజు కోరికను కూడా కాదని తన కావ్యాలన్నీ పిఠాపురంలోని తన ఇష్టదైవం కుక్కుటేశ్వర స్వామికే అంకితం చేశాడు. కవి సార్వభౌమ బిరుదాంచితుడైన తిమ్మకవి *రసికజన మనోభిరామము, సర్వలక్షణసారసంగ్రహము, కుక్కుటేశ్వర శతకము, అచ్చతెలుగు*

రామాయణము వంటి విలక్షణ రచనలు చేశాడు. 'నీలాసుందరీ పరిణయము'లో తిమ్మకవి అచ్చతెలుగులో చేసిన శివప్రార్థన విందాం.

మొలను దోలుc దలను జాలు మొనల వాలు నిండువె
న్నెలలc బోలు నొడలిడాలు నీటు దేలు చిల్కు మైc
జెలంగు నాలు మలను బ్రోలుc జెడని మేలు గల్గి ని
చ్చలును సోలుకొనుచుc గ్రాలు జగము నేలు వేలుపా!

– కూచిమంచి తిమ్మకవి, నీలాసుందరీ పరిణయము

మొలపై తోలు వస్త్రం గలవాడు శివుడు. వ్యాఘ్రాసురుడిని, గజాసురుడిని సంహరించి పులిచర్మం, ఏనుగు చర్మం వస్త్రాలుగా ధరిస్తాడు.

తలమీద నీటి జాలు – గంగాప్రవాహం గలవాడు. మూడు మొనలు గల వాలు (ఆయుధమైన త్రిశూలం) గలిగినవాడు. నిండువెన్నెల వంటి తెల్లని వన్నెగలవాడు.

నీలైన తలుపు గొళ్లెం (చిల్కు) లాగా శరీరానికి హత్తుకొని పోయింది భార్య పార్వతీదేవి. శివుడు అర్ధనారీశ్వరుడుగదా!

మల అంటే కొండ. ప్రోలు అంటే పట్టణం. వెండికొండ మీద పరమేశ్వరుడి నివాసప్రవేశం.

చెడని మేలు – ఎన్నటికీ నశించని హితం కలిగి, కలిగిస్తాడు ఈశ్వరుడు. నిరంతరం యోగముద్రలో పరవశుడై ఉంటాడు.

సర్వలోకాల నేలే ఆ వేల్పును కొనియాడాడు తిమ్మకవి.

ఈ పద్యం **ఉత్సాహవృత్తం.** వడివడిగా ఉత్సాహంగా నడుస్తుంది. నడవటం కాదు, పరిగెత్తుతుంది. పద్యంలో తోలు – జాలు – వాలు – డాలు – ఆలు – ప్రోలు – క్రాలు శబ్దాలు ఆయా పదాల చివర రావటం చేత అంత్యాను ప్రాసాలంకారం ఏర్పడింది. అందువల్ల పద్యం చెవికింపుగా ఉంది. అందమైన ఈ వర్ణనలో అగ్నినేత్రం ఎందుకనుకొన్నాడేమో ముక్కంటి కంటిమంట గురించి ప్రస్తావించలేదు కవి.

గజచర్మం, గంగాప్రవాహం, త్రిశూలం, అర్ధనారీశ్వరుడు, కైలాసపర్వతం, పరమేశ్వరుడు – ఇటువంటి ప్రసిద్ధ పదాలన్నీ తత్సమాలు. మరి అచ్చతెలుగు కబ్బంలో అవి పనికిరావు. అందువల్ల కవి వాటికి మారుగా సరికొత్త పదబంధాలు కల్పించుకొన్నాడు. ఒక్కొక చోట అవి విచిత్రంగా ఉన్నా కవి ఆశయం వల్ల అవి తప్పలేదు. దెందపు దమ్మి (హృదయ పద్మం), చుట్టు కైదువు (చక్రాయుధం), సిరి పెనిమిటి (లక్ష్మీవల్లభుడు, విష్ణువు) తెఱగంటి దొర (రెప్పలల్లార్చని దేవతల రాజు, ఇంద్రుడు) – ఇట్లాంటి ప్రత్యేకమైన మాటలెన్నో

కల్పించాడు తిమ్మకవి.

యాదవ నాయకుడైన కుంభకుడు, ధర్మద అనే వారి సంతానం నీల. ఆమెను శ్రీకృష్ణుడు పెండ్లాడిన కథ యిది. నీలా(ళా) దేవి భూదేవి అవతారమే అని వైష్ణవుల నమ్మకం. గోదాదేవి రూపమే ఈమె అని కూడా భావిస్తారు.

ఇంతా జేస్తే 'నీలాసుందరీ పరిణయము' అనే పేరు తత్సమపదం గదా? 'నీల పెండిలి కత' అనేది అచ్చతెలుగు పేరు. 'నీల యను పేరఁ దేఱున నివ్వటిల్లు నింతి పెండిలి కత' అని తిమ్మకవి కథా ప్రారంభంలో చెప్పాడు. ✦

–డా॥ పాపినేని శివశంకర్, గుంటూరు

పరితృప్తి స్పందన

శ్రీమాన్ ప్రియమిత్రులు, ఆత్మీయులు రావిమోహనరావుగారికి శుభాకాంక్షలు. ఆత్మజ్యోతి మాసపత్రిక ప్రతినెల అందుతున్నది. దానికి 'చందా' లేదని తెలుసు. కాని ఖర్చుల నిమిత్తం (పోస్టేజి, ఇతరములు) రూ. 5000/– చెక్కు పంపిస్తున్నాను. స్వీకరించి వారికి అందజేయ ప్రార్థన. నం. 287, కందుకూరు అడ్రసుకు పంపుతున్నారు. అక్టోబరు నెల నుండి "రిటైర్డ్ ప్రిన్సిపల్, వినోదరాయునిపాలెం గ్రామం, (వయా) అమ్మనబ్రోలు, పిన్ : 523180, ప్రకాశం జిల్లా. అడ్రసుకు పంపించ కోరుచున్నాను.

'ఆత్మజ్యోతి' పత్రిక ఒక పరిశోధక పత్రిక – (రిసెర్చ్ జర్నల్) వలె వస్తుంది. వ్యాసములు జ్ఞానవర్ధకములు. మోక్షదాయకములు. ఈ 'ఆత్మజ్యోతి' ప్రతులను శాశ్వతముగా ఉంచుకొని, మరల మరల చదివి మననము చేయవలసి వుంటుంది. "హనుమాన్ చాలీసా, ఈశావాస్యోపనిషత్, ఆదిత్య హృదయం" వ్యాఖ్యలు – ఇంకను ఇతర వ్యాసములు ప్రత్యేక పుస్తకములుగా అధిక సంఖ్యలో అచ్చువేసి, అందరకు ఉచితముగా పంచినచో బాగుండునని నా ఆశయము. తమకు ధన్యవాదములు. ఇట్టి పత్రికను నడిపిస్తున్న 'అరుళానంద స్వామివారికి కృతజ్ఞతలు తెలుపవలెను. ఈ జ్ఞానయజ్ఞము సర్వదా కొనసాగునని ఆశిస్తున్నాను. "నిమిత్తంభవ"

డా॥ నడిపినేని సూర్యనారాయణ, కందుకూరు.

Dhanvantri Mantra

Om Namo Bhagavate Vasudevaaya
Dhanvantaraye Amrita-kalasha Hastaaya
Sarva-amaya Vinashaaya Trailokya Naathaya
Dhanvantri Maha-vishnave Namaha

మహాభారతం - మానవ స్వభావ చిత్రణ

సందేహ - సమాధానమాల

- డా॥ అప్పజోడు వేంకట సుబ్బయ్య, కర్నూలు.

మహాభారతంలో ద్రౌపది ధర్మరాజుతో తీవ్ర వాగ్వివాదానికి దిగిన సందర్భాలు.

ద్రౌపది మహాపతివ్రత మాత్రమే కాదు, తనదైన ఒక విశిష్ట వ్యక్తిత్వమున్న స్త్రీమూర్తి. అమె ధర్మరాజు నిర్ణయాలను శిరసావహించినా, ఆయన జూదమాడటం వల్ల కలిగిన కష్టనష్టాలను, అవమానాలను ఎంతో ఓర్పుతో భరించినా, ఆమె ధర్మరాజుతో గట్టిగా వాగ్వివాదానికి దిగిన సందర్భాలు మహాభారతంలో మూడున్నాయి.

అరణ్యవాసంలో ఓదార్చటానికి వచ్చిన శ్రీకృష్ణుని ముందు ద్రౌపది తన పరాభవ దుఃఖాన్నంతా వెళ్ళ బోసుకొన్నది. శ్రీకృష్ణుడు వెళ్ళిన తరువాత ఆమె ధర్మరాజుతో వాదనకు దిగింది. ధృతరాష్ట్రుని దుర్బుద్ధిని, ఆయన కొడుకు తమకు చేసిన అపకారాలను, అవమానాలను, ఇప్పుడు తాము అనుభవిస్తున్న దయనీయ స్థితిని వివరించి చెప్పి మీరు దీన్ని చూస్తూ ఊరకుండవచ్చునా అన్నది. అంతేకాక, క్షత్రియుడు ఎప్పుడు ఓర్పుగా ఉండాలో, ఎప్పుడు పరాక్రమాన్ని ప్రదర్శించాలో తెలియచెప్పే బలి ప్రహ్లాద సంవాదాన్ని కూడా ధర్మరాజుకు చెప్పింది. ఇది, మీకు పరాక్రమాన్ని ప్రదర్శించటానికి తగిన సమయమన్నది. మీరు ఆగ్రహిస్తే చాలు, మీ తమ్ములు ఉగ్రులై కౌరవుల అంతు తేలుస్తారన్నది.

అన్నీ విన్న ధర్మరాజు అనేక శాంతి వచనాలు, ధర్మవాక్యాలు చెపితే - ద్రౌపది, 'వీటినన్నింటిని మా పుట్టింట మా తండ్రిగారికి బ్రాహ్మణులు చెపుతుంటే విన్నాను' లెమ్మని ఒక్కమాటతో త్రోసిపుచ్చి, పురుషుడు తన కర్తవ్యాన్ని తగిన సమయంలో సక్రమంగా నిర్వర్తిస్తేనే దైవం సాయం చేస్తుందని, కర్షకుడు సకాలంలో భూమిని దున్ని విత్తనాలు వేస్తేనే కదా పంట పండి అతని చేతికి వస్తుందని, అందువల్ల మీరు మీ తమ్ముల పరాక్రమంతో కౌరవులను జయించటానికి ప్రయత్నించండని, మమ్మల్ని ఈ దయనీయ స్థితినుండి తప్పించండని గట్టిగా వాదించింది. కర్తవ్యాన్ని తెలియచెప్పింది.

ద్రౌపది ఇంతకంటె గట్టిగా వాదించి ధర్మరాజును ఘాటుగా ఎత్తిపొడిచిన ఘట్టం ఇంకొకటి ఉంది. అది, అజ్ఞాతవాసంలో - విరాటరాజు కొలువు కూటంలో.

కాముకుడైన కీచకుడు, ఆబోతులా తన వెంట పడ్డప్పుడు ఆమె విరాట రాజును ఆయన కొలువుకూటంలో ఆశ్రయించింది. ఆ మహారాజు తనకు సాయంగా నిలిచి,

కీచకుణ్ణి శిక్షిస్తాడని ఆశించింది. కాని, పాపం! విరాటరాజు శక్తి చాలక ఊరకున్నాడు. సభలోని సభ్యులు ఊరకున్నారు. అజ్ఞాతవాసం భంగమౌతుందన్న భయంతో ధర్మరాజు కూడ చూస్తూ ఊరకున్నాడు. అంతేకాక, ఆగ్రహావేశంతో ఒక చెట్టును పెరికి కీచకుణ్ణి చావకొట్టటానికి పూనుకోబోతున్న భీమసేనుణ్ణి కూడా వారించాడు.

ఈ విధంగా విరాటరాజు, ధర్మరాజు, సభలోని వారు – అంతా సహించి ఊరకున్నారని ద్రౌపది సహించి ఊరుకోలేదు. నా పట్ల కీచకుని ప్రవర్తనను చూచి కూడ మీరంతా ఇలా ఊరుకున్నారే "ఎవ్వరి యాండ్రు రింక, పరి భవంబును బొందక బ్రదుకువారు" అని, విరాట రాజునే కాదు, ధర్మరాజునే కాదు, సభలోని సభ్యులనే కాదు, మొత్తం మగజాతినే నిలదీసి అడిగింది.

అజ్ఞాతవాసం భంగమౌతుందన్న భయంతో ధర్మరాజు, ఆమెను పరోక్షంగా మందలించి అక్కడి నుండి పంపివేయాలనుకొన్నాడు. 'నీవు పరువూ మర్యాదా లేకుండా, విచ్చలవిడిగా నాట్యగత్తెలా ప్రవర్తిస్తున్నావే, వెంటనే ఇక్కడి నుండి వెళ్ళిపో' అన్నాడు. భర్త అలా అన్నాడు గదా అని ద్రౌపది తలవంచుకొని అక్కడి నుండి వెళ్ళిపోలేదు. 'నా భర్త పెద్ద నటుడు – పెద్దవారియట్ల పిన్నవారు', అని బృహన్నలను దృష్టిలో పెట్టుకొని అన్నది. అంతేకాదు. 'నా భర్త జూదరి. జూదరి ఆలికి పరువు మర్యాద లెక్కడివి' అని ధర్మరాజును అంట గాల్చినట్లు అడిగి, అక్కడి నుండి వెళ్ళింది. ధర్మరాజుకు తెలియకుండ భీముణ్ణి రెచ్చగొట్టి కీచకుణ్ణి చంపించింది.

మహాభారత యుద్ధానంతరం బంధుమిత్రుల మృతికి బాధపడుతూ వైరాగ్యంతో తాపసవృత్తి స్వీకరిస్తానన్న ధర్మరాజుతో ఆమె మూడవసారి వాదనకు దిగింది. 'ఇన్ని కష్టాలు అనుభవించి, ఇంత శ్రమ పడి, రాజ్యాన్ని తిరిగి పొందింది మీరు తాపస వృత్తిని స్వీకరించటానికా?' అని భర్తను నిలదీసింది. పేద మనసగుట రాజధర్మం కాదన్నది. దండార్హులైన వారల దండించకుంటే క్షత్రియుడికి పాపం అంటుతుంది కదా – కౌరవులను దండించినందుకు బాధపడటమెందుకన్నది. అంతేకాదు. ధర్మరాజుగారి వైరాగ్యానికి అడ్డుకట్ట వేయటానికి, ఆయన పౌరుషాన్ని రెచ్చగొట్టటానికి, ఆమె 'నావలె కష్టాలు, అవమానాలు అనుభవించిన ఆడువారు ఇంకెవరైనా ఉన్నారా? అయినా, మీకు ధర్మహాని కలుగకుండా ఉండటానికే కదా – నేను గృహధర్మవృత్తిని విడువకుండా మీతో ఉన్నానని' కూడా అన్నది. 'కౌరవులు అనేక పాపాలు చేశారు. ఆ పాపఫలంగా ప్రాణాలు కోల్పోయారు. అందుకు వగవటం ఎందుకన్నది'. 'యుద్ధఫలంగా ప్రాణాలు కోల్పోయారు. అందుకు వగవటం ఎందుకన్నది'. యుద్ధం అన్న తరువాత హింస తప్పదు గదా. అందులో మీ పాపం ఏముంది?' అన్నది. 'రాజ్యాన్ని చేపట్టండి. ప్రజాహితపాలన సాగించండి. మీ ధర్మాన్ని మీరు నిర్వర్తించండి'. అని భర్తకు కర్తవ్యాన్ని ఉపదేశించింది.

ద్రౌపది ఈ విధంగా వాదించినంతమాత్రాన ఆమెకు భర్త ధర్మరాజు మీద గౌరవం లేదని కాదు. ఆమె గయ్యాళి అని కాదు. ఆమె మహాపతివ్రత. అవసరమైనప్పుడు భర్తతో గట్టిగా వాదించి, ఆయనను కర్తవ్యనిర్వహణకు పురికొల్పే ఒక విశిష్టవ్యక్తిత్వమున్న పతివ్రత.

✦ .... (సశేషం)

ఆంధ్రనాయక శతక సౌందర్యము

- డా॥ కె. గిరిజాలక్ష్మి, నెల్లూరు.

ధరనూట యెనిమిది తిరుపతులందు శ్రీ
కాకుళం బరయ ప్రఖ్యాతమేని
యాంధ్రనాయకుడ వంచఖిల దేశంబుల
నిన్ను గీర్తించుటే నిజమయేని
వైకుంఠుడవు స్వయం వ్యక్తిగా నర్చావ
తారమొందిన మాట తథ్యమేని
వైఖానసోక్తికి వంచన రాకుండ
నెరులు చూపిన మాట నిజమయేని
వివిధ పూజోత్సవములు నిర్విఘ్నములుగ - జేసికొన కున్న నీకు ప్రసిద్ధి గలదె?
చిత్రచిత్రప్రభావ! దాక్షిణ్యభావ! - హతవిమతజీవ! శ్రీకాకుళాంధ్రదేవ! 12

పూర్వమెంతో ప్రసిద్ధిపొందిన శ్రీకాకుళక్షేత్రం, అందులో కొలువై ఉన్న ఆంధ్రనాయక స్వామి, ఇప్పుడిట్లా దైన్యావస్థలో ఉండడం పురుషోత్తమ కవికెంతో వేదన కల్గించింది. మళ్ళా ఆ పూర్వవైభవం పునరుద్ధరింపబడాలని ఆశిస్తూ, పురుషోత్తమ కవి దాన్ని సంస్మరిస్తున్నాడు.

భారతదేశంలో నూటయెనిమిది తిరుపతులున్నాయి. అందులో ప్రఖ్యాతి గాంచింది శ్రీకాకుళం. ఆ నూట యెనిమిది తిరుపతుల్లో ఇది ఏభై అయిదవది. వీటి వివరణ అయ్యలరాజు నారాయణామాత్య విరచిత 'హంసవింశతి' కావ్య చతుర్థాశ్వాసంలో 214వ రగడలో 38వ పంక్తిలో ఇట్లా పేర్కొనబడి యుంది.

"శ్రీకాకుళమున శిస్తుగనిలిచిన ఆంధ్రనాయకున కర్చన మనుచును" అని

శ్రీకాకుళ క్షేత్రమాహాత్మ్యం బ్రహ్మాండ పురాణం - ఉత్తరఖండంలోని నారద సంహితలో 92వ అధ్యాయం నుండి 103వ అధ్యాయం వరకు మొత్తం 12 అధ్యాయాల్లో వివరింపబడింది. ఈ అధ్యాయాల్ని ప్రత్యేక సంపుటిగా "శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యము"నే పేరుతో అగ్నిహోత్రం కృష్ణమాచార్యులవారు 1913లో ప్రచురించారు. "సహ్యజాయాస్తు కృష్ణాయాస్తటే త్వన్నామ పావనే ఇహైవ కాకుళక్షేత్రే నివసిష్యామి సర్వదా" (బ్రహ్మాండపురాణం - నారద సంహిత - 94 వ అధ్యాయం). ఈ మాటలను బట్టి చతుర్ముఖ బ్రహ్మ, విష్ణువును

గూర్చి తపస్సు చేసినట్లు, ఆ విష్ణువు ప్రత్యక్షమై, కల్పాంతంలో పవిత్ర కృష్ణానదీ తటంలోని కాకుళక్షేత్రంలో సదా వసిస్తానని ఆనతిచ్చినట్లు అర్థమవుతుంది.

ఈ నారద సంహితలోనే శ్రీకాకుళక్షేత్ర ప్రశంస కావింపబడింది.

"తస్మాచ్చ దక్షిణభాగే విష్ణుక్షేత్రం మహోత్తమమ్
ప్రపంచ మధ్యభాగే తు కృష్ణాతీరే శుభస్థలే
వైకుంఠాద్వై సమాగత్య దేవదేవస్సనాతనః
యత్ర సంస్థితవాన్ చక్రీ ఆంధ్రవిష్ణు సమాఖ్యయా
యత్ర బ్రహ్మాదయస్సర్వే తపః కుర్వంతి సాంప్రతం
తత్ర శ్రీకాకుళ నామపురం ముక్తిప్రదం మహత్"

చారిత్రకంగాను ఈ క్షేత్రం సుప్రసిద్ధమైంది. ఒకప్పుడిది సాతవాహన సామ్రాజ్యానికి తొలి రాజధానిగా, ఎనిమిది మైళ్ళ విస్తృతి గల నగరంగా ప్రసిద్ధికెక్కింది.

ఆంధ్రనాయకుడంటూ అఖిల దేశాల్లోను ప్రస్తుతి గాంచడమే నిజమైతే ఇప్పుడీ దీనస్థితి ఏమిటని కవి రెండవ పాదంలో ప్రశ్నిస్తున్నాడు. ప్రప్రథమాంధ్ర సాతవాహన చక్రవర్తి యైన ఆంధ్రవిష్ణువే ఆంధ్రనాయక స్వామి. ఆంధ్రప్రజల కష్టాలు తీర్చి, ఆంధ్ర సంస్కృతిని సృష్టించిన నాయకుడు కాబట్టే ఆంధ్రవిష్ణువు ఆంధ్రనాయకుడైనాడు. ఇతడు, పుణ్యాధికుడైన సుచంద్రుని తనూజుడనీ, నిశంభుడనే లోకకంటక దానవాధిపుణ్ణి తన బల పరాక్రమ సంపదతో హతమార్చి ఆంధ్రలోకానికి మంగళప్రదుడైనాడని, బ్రహ్మాండ పురాణాంతర్గత నారద సంహితను బట్టి తెలుస్తున్నది.

"ఆంధ్రనామో మహావిష్ణుః నిశంభుదనుజాపహః
పురా స్వాయంభువ మనోః కాలే కలియుగే హరిః
కాకులే రాజవర్యస్య సుచంద్రస్య తనూభవః
అత వత్సర్వదేవైశ్చ వేష్టితో లోక పూజితః"

ఈ ఆంధ్రనాయకుడే చారిత్రక పురుషుడైన ఆంధ్రవిష్ణువని అనుకున్నాంగదా! అతడు పరమపదించగానే ఆయన్ని ప్రజలు దేవునిగా సంభావించి, ఆగమశాస్త్ర ప్రకారంగా ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజించడం మొదలు పెట్టారు. ఇట్లా పూజింపబడే అవతారాల్నే 'అర్చావతారాల'ంటారు. ఈ అర్చావతారాల్లోను భగవంతుడు నెలకొని ఉంటాడు. చారిత్రక పురుషుడైన ఆంధ్రవిష్ణువు కూడా అట్లాగే అప్పటి నుండి అర్చావతారుడై ఆంధ్రనాయక స్వామి యైనాడు. ఈ స్వామి నామం కూడా శ్రీ విష్ణురష్టోత్తరశతదివ్యస్తోత్రంలో "కాకుళే

త్వాంధ్రనాయకమ్' అని చెప్పబడింది (స్తోత్రరత్నాకరం – పుట 29). ఇటువంటి అర్చామూర్తులు తమ్ము నమ్మి కొలిచే వారికి రక్షణ చేకూరుస్తారు. అందుకే పురుషోత్తమ కవి – "వైకుంఠము నందుండే విష్ణుడవు. నీవే స్వయంవ్యక్తిగా అర్చావతార మందిన మాట తథ్యమేనా?" అని ప్రశ్నిస్తున్నాడు.

శ్రీకాకుళస్వామి ఒకప్పుడెన్నో మాహాత్మ్యాలను ప్రదర్శించాడట. అందులో ఒకదాని సత్యాసత్యాలను గూర్చి కవి పృచ్ఛిస్తున్నాడు. "వైఖానసుని మాటకు వంచన రాకుండ శిరోజములు చూపిన మాట నిజమేనా?" అయినట్లైతే ఇప్పుడా మహిమలన్నీ ఏమైనట్లు? అని కవి ప్రశ్న. ఈ మహిమను గూర్చే తను హంసలదీవి గోపాల శతకంలోను పురుషోత్తమ కవి ఇట్లా ప్రస్తావిస్తాడు.

"కాకుళనగరి వైఖానసోక్తి నిజంబు చేయ శిరోజముల్ చూపినావు" (హం.గో.శ. –53)

దీన్నిబట్టి ఈ గాథపట్ల కవికి గాఢ ప్రత్యయమున్నట్లు తెలుసుకోవచ్చు. ఇంతకీ జనశ్రుతిలోని ఈ కథ ఏమిటంటే – శ్రీకాకుళ దేవాలయార్చకుడైన ప్రఖానసుడు ఆచార ప్రకారం నిత్యం దేవుని నిర్మాల్యాన్ని సుమతి అనే రాజుగారి పట్టమహిషులకు పంపేవాడు. ఒకనాడు నిర్మాల్యంలో కేశం వచ్చింది. రాణులా ప్రభువు చేత వైఖానసుని పిలిపించి ప్రశ్నించారు. యుక్తిపరుడైన వైఖానసుడు కేశవుడికి కేశాలున్నాయని, అది కేశవ కేశమేనని, దోషం లేదని సమర్థించాడు. రాజు ఇతని మాటలు నమ్మకుండా గుడి తలుపులు తీయించి పరీక్షించాడు. కేశవునకు నిజానికి కేశాలు లేవు. కాని వైఖానస భక్తుణ్ణి రక్షించాలనే పూనికతో, స్వామి ఆరోజు, రాజుకు నెఱికురుల క్రొమ్ముడితో దర్శనమిచ్చాడు. అయినా రాజు నమ్మక స్వామి కురులు పట్టి లాగగా, స్వామి శిరస్సు నుండి రక్తం స్రవించింది. రాజు బాధపడ్డాడు. భగవంతుని భక్తరక్షణ పరాయణత్వానికి అందరూ పరవశించారు. ఈ గాథ బ్రహ్మాండ పురాణాంతర్గత శ్రీకాకుళక్షేత్రమాహాత్మ్యం లోను కనిపిస్తుంది.

ఇట్లా శ్రీకాకుళక్షేత్రం, అందులో వెలసిన స్వామి, మహిమోపేతులైతే, వివిధ పూజోత్సవాలు నిర్విఘ్నంగా జరిపించుకోవాలి కదా! లేకపోతే ప్రసిద్ధి కలుగుతుందా? అని కవి సందేహాన్ని వ్యక్తం చేస్తున్నాడు. ✦ .... (సశేషం)

శుభాశీస్సులు : వినోదరాయునిపాలెం వాస్తవ్యులు డా॥ నడిపినేని సూర్యనారాయణ శ్రీమతి కోటేశ్వరమ్మ గార్లు అందించిన రూ. 5000/- చెక్కు అరుళానంద ట్రస్ట్ వారికి అందించటమైనది. శ్రీశ్రీశ్రీ అరుళానందస్వామివారు వారికి శుభాశీస్సులందజేస్తున్నారు.

– రామోరా

Pomegranates Health Benefits
~ Protects Skin from Sun Damage
~ Lowers Blood Pressure
~ Lowers Cholesterol
~ Fights Acne
~ Slows Down Skin Aging
~ Narural Anti-Cancer Properties
~ Extremely Rich in Anti-Oxidants
~ Stops Plaque Build Up in Blood Vessels
isGoodForHealth.com


HEALTH BENEFITS OF MUSHROOM
Protects diabetics from infections
Helps lower cholesterol levels
Prevents breast & prostate cancer
Helps lose weight
Improves bone health
Stimulates absorption of iron
Reduces blood pressure
Boosts immune system
Nutrients*
Protein 6%
Dietary Fiber 4%
Carbohydrate 1%
Calories 1%
Vitamins*
Riboflavin 24%
Niacin 18%
Pantothenic Acid 15%
Vitamin D 5%
Minerals*
Copper 16%
Selenium 13%
Phosphorus 9%
Potassium 9%
Caution: Do not consume poisonous mushroom
*% Daily Value per 100g. For e.g. 100g of Mushroom provides 24% of daily requirement of Riboflavin

1. శైలపుత్రి

2. బ్రహ్మచారిణి

3. చంద్రఘంట

4. కూష్మాండ

5. స్కందమాత

6. కాత్యాయని

7. కాళరాత్రి

8. మహాగౌరి

9. సిద్ధిదాత్రి

నవదుర్గలు

1. శైలపుత్రి

వందే వాంఛితలాభాయ చంద్రార్ధకృతశేఖరామ్ ।
వృషారూఢాం శూలధరాం శైలపుత్రీం యశస్వినీమ్ ॥

2. బ్రహ్మచారిణి

దధానా కరపద్మాభ్యాం అక్షమాలాకమండలూ ।
దేవీ ప్రసీద తు మయి బ్రహ్మచారిణ్యనుత్తమా ॥

3. చంద్రఘంట

పిండజప్రవరారూఢా చండకోపాస్త్రకైర్యుతా ।
ప్రసాదం తనుతే మహ్యం చంద్రఘంటేతి విశ్రుతా ॥

4. కూష్మాండ

సురాసంపూర్ణకలశం రుధిరాప్లుతమేవ చ ।
దధానా హస్తపద్మాభ్యాం కూష్మాండా శుభదాస్తు మే ॥

5. స్కందమాత

సింహాసనగతా నిత్యం పద్మాశ్రితకరద్వయా ।
శుభదా స్తు సదా దేవీ స్కందమాతా యశస్వినీ ॥

6. కాత్యాయని

చంద్రహాసోజ్జ్వలకరా శార్దూలవరవాహనా ।
కాత్యాయనీ శుభం దద్యాద్దేవీ దానవఘాతినీ ॥

7. కాళరాత్రి

ఏకవేణీ జపాకర్ణపూరా నగ్నా ఖరాస్థితా ।
లంబోష్ఠీ కర్ణికాకర్ణీ తైలాభ్యక్తశరీరిణీ ॥
వామపాదోల్లసల్లోహలతాకంటకభూషణా ।
వర మూర్ధధ్వజా కృష్ణా కాళరాత్రిర్భయంకరీ ॥

8. మహాగౌరి

శ్వేతే వృషే సమారూఢా శ్వేతాంబరధరా శుచిః ।
మహాగౌరీ శుభం దద్యాత్, మహాదేవప్రమోదదా ॥

9. సిద్ధిదాత్రి

సిద్ధగంధర్వయక్షాద్యైః, అసురైరమరైరపి ।
సేవ్యమానా సదా భూయాత్ సిద్ధిదా సిద్ధిదాయినీ ॥

ఆరోగ్యము –

శిశుపాలన

'కోమల సాహితీవల్లభ'

– డా॥ కోడూరు ప్రభాకరరెడ్డి, ప్రొద్దుటూరు

తల్లులకూ, కాబోయే తల్లులకూ.... అన్నిపాల కన్న తల్లిపాలు మిన్న

మొదట్లో వారం పదిరోజులు ఈ ప్రకారం చేయడానికి ఒక గంట పట్టొచ్చు. నెలరోజుల్లో చాలా మంది పిల్లలు ఈ రకంగా రెండుమూడు నిమిషాలు మాత్రం చెయ్యగానే హాయిగా నిద్రపోతారు. మీ బిడ్డలు పగలు – రాత్రి మధ్య తేడా తెలుసుకొనేందుకు ఇలా సహాయపడవచ్చు:

- పడుకొనే గది చీకటిగా వుండేలా చేయండి.
- పాలు పట్టేటప్పుడు దీపాలు ఆర్పేయండి.
- 'నేపీ' లను గబగబా మార్చండి.
- త్రేన్పు వచ్చేలా చేసి పగటిపూటలా ఆడించకుండా వెంటనే నిద్రపుచ్చండి.
- బిడ్డకు సౌకర్యంగా వుండేలా బాగా కప్పి పెట్టండి.
- పడక మారితే కూడా నిద్రపట్టకపోయే అవకాశముంది. కాబట్టి పసిపిల్లలను రోజూ ఒకే గదిలో ఒకే మంచం మీద పడుకోబెట్టండి.

పిల్లల బొమ్మల ఎంపిక

పసిబిడ్డ తన తొలి సంవత్సరాలలో సరైన బొమ్మలతో ఆడుకుంటూ ఎన్నో విషయాలు నేర్చుకుంటాడు. ఆడుకొనే బొమ్మలను సురక్షితమైన వాటినే ఎంపిక చేయాలి. అంటే నున్నగా, గుండ్రంగా వుండేవి, పదునైన అంచులు లేనివిగా చూసి కొనాలి. బొమ్మలకు కదిలే భాగాలు వున్నట్లైతే వాటిలో పసిపాప వేళ్లు ఇరుక్కు పోకుండా ఉండే వాటినే కొనాలి. ఈ ఆటబొమ్మలు తేలిగ్గా పగిలిపోకూడదు, బీటలు వారకూడదు. రంగుల బొమ్మలయితే ఆ రంగులు విషప్రభావం కలిగినవి కాకుడదు. బొమ్మలు చాలా చిన్నవయితే బిడ్డ వాటిని మ్రింగే ప్రమాదముంది. లేదా ముక్కులోగాని, చెవిలోగాని ఇరికించుకునే అవకాశముంది. బిడ్డ వయసును దృష్టిలో వుంచుకొని బొమ్మలు కొనాలి. ఏ వయసులో ఏయే బొమ్మలు కొనాలో ఈ క్రింది సూచనలు సహాయపడతాయి.

- సుమారు రెండు నెలల వయస్సులో కదిలే వస్తువులు చూస్తే బిడ్డకు సంతోషంగా వుంటుంది. మంచంపైనగానీ, ఉయ్యాలపైనగానీ వీటిని కట్టాలి.
- మూడు నెలల వచ్చిన తర్వాత వారికి శబ్దం చేసే బొమ్మలు నచ్చుతాయి. అవి కదిలేవీ, కొట్టడానికి అనువైనవీ అయితే పిల్లలు కేరింతలు కొడతారు.
- సుమారు నాలుగు నెలలప్పుడు పిల్లలకు గుడ్డబొమ్మలు, 'టెడ్డీ' లన్నా, వేళ్లు దూర్చడానికి రంధ్రాలు, హేండిల్‌గల బొమ్మలంటే భలే ఇష్టం.
- బిడ్డకు దంతాలు రావడం మొదలవ్వగానే (6–8 నెలలు) 'టీదింగ్ రింగ్'లు, ప్లాస్టిక్ ఆటబొమ్మలు ఇవ్వాలి. ప్రాకడం మొదలు పెట్టగానే అటూ, ఇటూ ఊగే బొమ్మలు, ఖాళీబాక్‌లు, మెత్తని బంతులు ఆడుకోవడానికి ఇవ్వాలి. నడవడం మొదలవ్వగానే తప్పటడుగుల ట్రక్కులు, చక్రాల బొమ్మలు ఇవ్వాలి.

పైన చెప్పినవన్నీ ఒక ఎత్తు! మీ సహాయం మరొక ఎత్తు! పుట్టింది మొదలు మీతో వుండడమే మీ బిడ్డకు ఎంతో సంతోషదాయకం, విజ్ఞాన ప్రబోధకం!

పిల్లలకు సురక్షితమైన ఇల్లు

పిల్లలు ఎంతో వేగంగా పెరుగుతారు. మీకు తెలియకుండానే మీ బిడ్డ అటూ ఇటూ యిల్లంతా ప్రాకుతూ తన చేతికి అందినది ప్రతిదీ పట్టుకొని ఆసక్తిగా చూస్తూవడేటంత పెద్దవాడై పోతాడు. క్లుప్తంగా చెప్పాలంటే 'ఇల్లు పీకి పందిరేస్తాడు'. ఈ వయస్సు నుండి స్కూలుకు వెళ్లేటంత వరకు మీ బిడ్డ ఇంట్లో కొన్ని ప్రమాదాలకు గురయ్యే అవకాశముంది. అందువల్ల తల్లిదండ్రులు ఒళ్లంతా కళ్లు చేసుకొని తమ బిడ్డల కదలికలను గమనిస్తూ వుండాలి. అటువంటి ప్రమాదాలు జరక్కుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రతి ఇంటిలో ప్రమాదాలకు దారితీయగల పరిస్థితులు వేరుగా వున్నప్పటికి సాధారణంగా అందరికీ వర్తించే కొన్ని సలహాలు:

- మందులు, ఇతర రసాయనిక పదార్థాలు పిల్లలకు అందకుండా వుంచండి.
- ఎలెక్ట్రిక్ వైర్లు ఇన్సులేషన్ పోకుండా చూసుకోండి.
- విద్యుత్ పరికరాలను పిల్లలకు అందుబాటులో వుంచకండి.
- ఎలెక్ట్రిక్ పాయింట్‌ల పైన సేఫ్టీ సాకెట్ కవర్లు అమర్చండి. సాధ్యమైనంతవరకు ఇవి వారికి అందనంత ఎత్తులో అమర్చుకోండి.
- పిన్నులు, సూదులు, కత్తెర్లు, అగ్గిపెట్టెలు, లైటర్స్, కత్తులు ఇతర వాడి పనిముట్లు జాగ్రత్తగా దాచిపెట్టండి.

- ఎత్తయిన ప్రదేశాల్లో పిల్లలను ఒంటరిగా వదిలి పెట్టకండి.
- ఏరోసాల్ క్యాన్లు, స్ప్రేలు మీ పిల్లలకు దొరికితే 'నాజిల్' నొక్కే అవకాశముంది. దానివల్ల కళ్ళు దెబ్బతినే ప్రమాదముంది.
- ప్లాస్టిక్ బ్యాగ్‌లు పిల్లలకు అందకుండా చూడండి. బిడ్డ అందులో తలదూర్చితే ఊపిరాడదు.
- వంటింట్లోగాని, స్నానాల గదిలోగాని పసిపిల్లలను ఒంటరిగా వదలకండి.
- పసిపిల్లలను గాజు సామాగ్రికి దూరంగా వుంచండి. ✦ .... (సశేషం)

పిల్లల తల్లులు – అవసరమైతే డాక్టర్ గారిని సంప్రదించవచ్చు. సెల్ : 9440170808



విదురనీతిసారం (7)

- మొవ్వ వృషాద్రిపతి, రేపల్లె.

కొడుకుమాట విన్నాడు ధృతరాష్ట్రుడు. పాండవులను తీసికొని రావలసిందిగా విదురుని నియోగించాడు. విషయం తెలుసుకొన్నాడు విదురుడు. "అన్నా! జూదం సర్వానర్థాలకు మూలం. కలహకారణం. బుద్ధిమంతుడైన వాడెవ్వడూ దాని నారాధింపడు. కుడిచి కూర్చుండలేక యిలాంటి దుర్బుద్ధి ఎందుకు జనించింది? ఇదిమాత్రం మంచిది కాదు" అని స్పష్టంగా వివిధరీతులుగా చెప్పాడు.

అంధప్రభువు విదురునితో "ఏదో! పిల్లలు ముచ్చటపడుతున్నారు. జూదం రాజులకు పవిత్ర క్రీడగా చెప్పబడింది. ధర్మయుద్ధమెటువంటిదో – ధర్మద్యూతం కూడా అటువంటిదే. లేనిపోని అనుచితోహలు చేయకు. ఒకవేళ కలహానికి దారితీసే పరిస్థితి వస్తే దానిని సరిదిద్దటానికి మనం లేమా? చూస్తూ సహించి ఊరుకొంటామా? వేవురు శిల్పాచార్యులు పెద్దకాలం శ్రమించి నిర్మించిన సభామంటపం, పాండవులు చూచినట్లూ ఉంటుంది. పిల్లల ఉబలాటమూ తీరుతుంది" అని అనునయించి చెప్పాడు. విదురుని పంపించాడు.

తప్పని తెలిసికూడా విదురు డెందుకు వెళ్ళినట్లు? అని మనకు ధర్మసందేహం కలగటం సహజం. ఇక్కడొక ధర్మసూక్ష్మం ఉంది. విదురుడు మంత్రి. సర్వతంత్ర స్వతంత్రుడు కాడు. ధర్మవిధిజ్ఞుడు మాత్రమే. ఎంతటివాడైనా మహారాజాజ్ఞ పాటించి తీరవలసిందే. అయితే మహారాజు యోగక్షేమాలు త్రికరణశుద్ధిగా కోరేవాడు కనుక, ఆయనకు హితమైనదాన్ని ధర్మాన్ని పురస్కరించుకొని చనువుతో చెప్పాడు. జూదాన్ని వారించటానికి శతథా ప్రయత్నించాడు. గ్రుడ్డి రాజు చెవిబెట్టలేదు. అందుకే దైవనిర్ణయం ఎలా ఉంటే అలా జరుగుతుందని, దైవంపై భారం వేసి విదురుడు పాండవుల కడకు వెళ్ళాడు. ధర్మరాజు కూడా జూదవిషయం ప్రస్తావించినపుడు అందలి దోషాలను వివరించి, వద్దనే చెప్పాడు. రాజాజ్ఞగా చెప్పి విదురుడు పాండవులను తీసికొనివచ్చాడు.

మాయాద్యూతం ప్రారంభమైంది. అసలు పాచికలు ధర్మరాజు చేతికే రాలేదు. పాండవుల సంపదలనన్నింటిని దుర్యోధనుడు దోచుకొంటున్నాడు. సభ అంతా నిశ్చలంగా స్తబ్ధతతో కన్నులప్పగించి చూస్తూ కూర్చుండిపోయింది. ఇది మోసమని అందరకూ తోస్తూనే ఉన్నది. దానిని సహించలేకపోయాడు విదురుడు. వెంటనే ధృతరాష్ట్రునితో –

"మహారాజా! మరణించబోయేవానికి ఔషధాలు పనిచెయ్యవు. అలాగే సర్వనాశనం కాబోతున్న మీకు నా హితవాక్యాలు రుచించవు. నా మాట విను. సమయం తప్పిపోతున్నది. కక్షలు మిన్నంటుతున్నాయి. ఈ సుయోధనుడు పుట్టినపుడు నక్కవలె అరచాడు. కొడుకనే

వ్యామోహంతో నక్కను గుర్తించలేకుండా ఉన్నావు. ఈ నీ పెద్దకొడుకును బహిష్కరించు. కౌరవవంశం మొత్తాన్ని రక్షించు. ఇప్పుడు జనించిన ఈ కక్షలు కార్పణ్యాలే భయంకర మహాభారత సంగ్రామానికి దారితీస్తాయి. ఆ సంగరయజ్ఞంలో కురు వంశం యావత్తూ ఆహుతి ఔతుంది. చెట్టు కొననున్న తేనెమీద ఆశతో నీవు – నీ కొడుకులు పైకిచూస్తూ క్రిందనున్న అగాధాన్ని చూడలేక అందులో పడబోతున్నారు." అని ఉద్విగ్న మనస్కుడై ఆందోళనతో వచించాడు.

దుర్యోధనునికి ఆగ్రహం కలిగింది. "నీవు మమ్ము నిందించని క్షణం ఉందా? ఇందు మేం చేస్తున్న అధర్మమేముంది? ఇది నిజంగా అధర్మమే ఐతే కురుకుల పితామహుడు, సర్వధర్మవిదుడైన భీష్ముడు ఊరకుంటాడా? ధర్మస్వరూపుడైన ద్రోణుడంగీకరిస్తాడా? ధర్మస్వరూపమైన కృపాది మహాచార్యపురుషులతో కూడి ఉన్న ఈ మహాసభ గ్రుడ్లప్పగించి చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లుంటుందా? పామును ఒడిలో పెట్టుకొని నివసించినట్లు నిన్ను మావద్ద ఉంచుకొంటున్నాం. **పిల్లి తనను పోషించేవారి వినాశమే కోరుకొంటుందట.** నీవూ అంతే. ఇది ధర్మమా? అధర్మమా? అని ఎవ్వరూ బొట్టు కాటుక పెట్టి పిలిచి నిన్నడగలేదు. మాకు హితోపదేశం చెయ్యమని కోరలేదు. ఏది మేలో, ఏది కీడో మాకు బాగా తెలుసు. అనవసరంగా ఇతరుల కార్యాలలో జోక్యం చేసుకోకు. అది ఆరోగ్యానికి మంచిది కాదు. **భర్త ఎంత గౌరవించినా ఎంత అభిమానించినా రంకుటాలు అన్యులతో వ్యభిచరిస్తూనే ఉంటుంది.** నీవూ అలాంటివాడవే. దయతో మమ్ము విడిచి పెట్టి నీ యిష్టం వచ్చిన చోటికి వెళ్ళు" అని గద్దించి, కసరుకొని నిందించాడు.

విదురుడు ధర్మాలను వివరించాడు. "నేను చేసిన మేలు మరచే కృతఘ్నుడను కాను. మీచే పోషింపబడుతూ, మీకే ఎగ్గుచేసే స్వభావం, నా ఏ రక్తకణంలోను లేదు. రాబోయే ఆపద గ్రహించలేక కనులు మూసికొన్న మీ నేత్రాలు తెరిపించటానికి ప్రయత్నించాను.

"వైచిత్రవీర్యస్య యశోధనం చ
వాంఛ్యామి – అహం సహపుత్రస్య శశ్వత్
యథా తథా తేఽస్తు నమశ్చ తేఽస్తు"

సకుమారుడైన ధృతరాష్ట్రుని కీర్తిధనాన్ని నేనెల్లప్పుడు మనసారా కోరుకొంటాను. ఆయన కీర్తికి మచ్చ రావటం సహించను. ఏదైతే అదే అవుతుంది. నీకొక నమస్కారం. విషదంష్ట్రాభయంకరమైన కోడెత్రాచునకు కోపం తెప్పించటానికి తెలివిగలవాడెవ్వడూ ప్రయత్నించడు. పరిస్వచ్ఛ మనస్సుతో నేనుకూడా మీకదే చెబుతున్నాను. పాండవులు భయంకర విషసర్పతుల్య పరాక్రమ సంపన్నులు. వారిని వంచించి హింసించి నాశనం కావ"ద్దనే చెబుతున్నానని తన మనోగత నిర్ణయాన్ని నిర్భయంగా మళ్ళీ నొక్కి చెప్పాడు.

✦ .... (సశేషం)

గాయత్రీ జయరామమ్

– డా॥ ముళ్ళపూడి జయసీతారామశాస్త్రి

పలికెడిది "రామచరితము"
పలికించెడివాడు రామభద్రుండట, నే
పలికిన భవహర మగునట,
పలికెద, వేరొండుగాధ పలుకగనేలా! (పోతన)

జన్మనిచ్చిన తల్లిదండ్రులే నాకు గాయత్రీ మహామంత్రోపదేశమొనర్చి రామాయణ పారాయణోపదేశ మొనర్చినారు. అది ఈ జన్మకు నాకు ప్రాప్తించిన ధన్యత!

రామాయణమును, ప్రతి వెయ్యి శ్లోకములకు గాయత్రీ మంత్రాక్షరమొకదాని చొప్పున నిబద్ధించుచు ఆదికవి వాల్మీకి మహర్షి రచించినట్టు సంప్రదాయము చెప్పుచున్నది. ఆ 24 శ్లోకములు గాయత్రీ రామాయణముగా పిలువబడును. అదియే యీ నా చిరు కావ్యమునకు ప్రేరణ. ఆ పేరు కొద్దిగా మార్చి, **గాయత్రీ జయరామమ్** అను పేరిడితిని.

గురువర్యులు, నైషధరహస్యోపదేష్ట, బ్రహ్మర్షి **శ్రీ తాడేపల్లి రాఘవనారాయణ శాస్త్రి** గారు ఉపదేశించిన చింతామణి మంత్రచింతనఫలము కాబోలు – కొద్దిపాటి కవితలల్లగలుగుచున్నాను. శ్రీరామచంద్రుని మహిమాన్విత చరిత్రమును – నా జన్మకు, నా వాక్కునకు **చరితార్థ్యముగా,** గాయత్రీ బీజాక్షరపూర్వకముగా, మందాక్రాంతవృత్తములో, ఇట్లు రచించితిని.

గాయత్రీ మంత్రాధిదేవత – ప్రత్యక్షదైవము – సూర్యనారాయణమూర్తి. ఆ సూర్యనారాయణమూర్తి, ఆ సూర్యవంశంలో అవతరించిన ఆదర్శమూర్తి శ్రీరామభద్రుడు. ఈ కావ్యపారాయణము తద్దేవతాప్రీతిసంధాయకమగుగాక!

సర్వే జనాః సుఖినో భవన్తు.

ధ్యానమ్

యో దేవః సవితాస్మాకం ధియో ధర్మాది గోచరాః ।
ప్రేరయేత్తస్య యద్భర్గస్తద్వరేణ్యముపాస్మహే ॥

ఆపదామపహర్తారం దాతారం సర్వసంపదామ్ ।
లోకాభిరామం శ్రీరామం భూయో భూయో నమామ్యహమ్ ॥

గురుర్బ్రహ్మా గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరంబ్రహ్మ తస్మై శ్రీగురవే నమః ॥

ఉపక్రమణిక

ఓంకారాఖ్యః పరమపురుషో నిర్గుణో నిర్వికల్పః
శక్త్యాయుక్తో విధి విధుహరం త్రైగుణం రూపమాప ।
తత్ర త్రాతా దనుజహననాద్ధర్మమార్గం నిరూఢం
కర్తుం విష్ణుర్దశరథనృపం క్షేత్రిణం మన్యతే స్మ ॥

ఓం కారమే పరబ్రహ్మము. నిర్గుణమైన పరమాత్మ ప్రకృతిశక్తితో కూడి సగుణుడై బ్రహ్మ విష్ణు శివస్వరూపుడై సృష్టి స్థితి లయములను సాగించెను. అందు సర్వరక్షకుడైన వైకుంఠుడు శ్రీమన్నారాయణుడు, రాక్షసాక్రాంతమైన జగత్తు నుద్ధరింప సమయమెఱిగి, దశరథుని తండ్రిగా నెన్నుకొని, అతని భార్యల యందు తానవతరింప భావించెను.

శ్రీరామజననము

తత్సావిత్రో దశరథనృపః పుత్రకామేష్టిమిష్ట్వా
కౌసల్యాయామ్ అలభత సుతం రాఘవం రామచంద్రమ్ ।
కైకేయీ సద్భరతమ్, అపరా లక్ష్మణం సా సుమిత్రా
శత్రుఘ్నం చ ప్రకటితగుణాన్ పుత్రకాన్ ప్రాప్తవత్యో ॥

సూర్యవంశ క్షత్రియుడైన ఆ దశరథమహారాజు సంతానార్థమై పుత్రకామేష్టి యాగమొనర్చి, ఆ ప్రభావముచే, కౌసల్యాదేవియందు శ్రీరామచంద్రుని పుత్రునిగా పొందెను. యోగ్యుడైన భరతుడు కైకకు, లక్ష్మణశత్రుఘ్నులు సుమిత్రకు జన్మించిరి.

బాల్యము - విద్యాభ్యాసము

సర్వే శుద్ధాశ్శశినిభకలాః పూరితాశేషవాంఛాః
మాతృస్తిస్రః పితరమధికం నందనా నందయన్తి ।
యోగ్యే వర్షే గమిత గురవస్తే వసిష్ఠప్రభావాత్
శస్త్రే శాస్త్రే సునిశితధియో రాజపుత్రా విరేజుః ॥

శ్రీరామ లక్ష్మణ భరత శత్రుఘ్నులు శుక్లపక్షమందు చంద్రుని కళలవలె పెంపొందుచు, ముగ్గురు తల్లులను, తండ్రియగు దశరథుని ఆనంద పఱిచిరి. తగిన వయస్సు రాగా, విద్యాభ్యాసమునకై కులగురువైన వసిష్ఠుని చేరి, శస్త్రవిద్యలలోను, శాస్త్రవిద్యలలోను పదునైన బుద్ధికలవారై వారు రాణించిరి.

విశ్వామిత్ర యాగసంరక్షణము

విశ్వామిత్రాదధిగతబలస్తాటకా జీవహారీ
నిర్విఘ్నాంతం సవనమకరోద్రాఘవః కౌశికస్య ।
మారీచోభ్దవపతదితరే సూదితా రామబాణైః
పూతాఽహల్యా తదను మిథిలా గామినా రాఘవేణ ॥

విశ్వామిత్రుని వెంట బయలుదేరి, బల-అతిబల మొ॥ విద్యలను పొంది, తాటకను సంహరించిన శ్రీరాముడు, ఆ మహర్షి యాగమును విఘ్నములు లేకుండ రక్షించెను. రాముని అస్త్రములచే యజ్ఞ విఘ్నమునకు ప్రయత్నించిన మారీచుడు సముద్రములో పడిపోగా, సుబాహుడు మొ॥ ఇతర రాక్షసులు మరణించిరి. పిమ్మట, మిథిలకు బయలుదేరిన రాఘవుని పాదస్పర్శచే అహల్య పవిత్రురాలై ధన్యత నొందెను.

శ్రీ సీతారామకళ్యాణము



తుష్టో రామే పురహరధనుర్భంగశుల్కాం చ సీతా
తస్మై ప్రాదాజ్జనకమహిభృత్ లక్ష్మణాయోర్మిలాం చ ।
మాండవ్యాఖ్యా భరతమనుజా రాఘవం ప్రాప తుర్యం
తుల్యో బంధో రఘుజనకయోర్వంశయోస్సంప్రవృత్తః ॥

శ్రీరాముని చూచి సంతుష్టుడైన జనకమహారాజు, శివధనుర్భంగము శుల్కము కాగా, కుమార్తె సీతను రామచంద్రుని కిచ్చి వివాహమొనర్చెను. లక్ష్మణుడు ఊర్మిళను, భరతుడు మాండవిని, ఆమె చెల్లెలు శ్రుతకీర్తిని, నాల్గవ కుమారుడైన శత్రుఘ్నుడు - పరిణయమాడిరి. రఘు - జనకవంశముల యీ బాంధవ్యము అందరిచే కొని యాడబడినది.

భార్గవసమాగమము

వధ్వాయాంతం రఘుకులవరం జామదగ్న్యః పరీక్ష్య
స్వీయాం శక్తిం గలితవిభవాం జ్ఞాతవాన్ జ్ఞానదృష్ట్యా ।
యాతే తస్మిన్ దశరథనృపస్సానుగః ప్రాప్తశక్తిః
ప్రాప్యాయోధ్యాముపనయతి తత్కాలమానందసాంద్రమ్ ॥

నూతన వధువుతో అయోధ్యకు వచ్చుచున్న రఘురాముని పరీక్షింపదలచి విష్ణు ధనుస్సుతో వచ్చిన పరశురాముడు, తన శక్తి, తన అవతారప్రభావము క్షీణించినట్లు గ్రహించెను. భార్గవరాముడు వెళ్ళిన వార్త విని తేరుకొన్న దశరథుడు తన పరివారముతో అయోధ్య చేరి ఆనందమయముగా కాలము గడపసాగెను.

అరణ్యవాసమునకు వెళ్ళుట

రే మే రామే సకలజనతా, తన్నిరీక్ష్యాధిపస్తం
రాజం కర్తుం సమభిలషితః, కిన్తు దైవేన రుష్టమ్ ।
కైకేయ్యై ప్రాగ్వరయుగమదాత్ భూపతిస్తత్ప్రభావాత్
రామోఽరణ్యం ప్రతి చలితవాన్ సీతయా లక్ష్మణేన ॥

రామభద్రుడు సద్గుణాభిరాముడై శోభిల్లుచున్నాడు. జనులందరు అతని గుణములచే పరవశులగుచున్నారు. అటువంటి రామునకు పట్టాభిషేకము చేయుటకు దశరథుడు కోరెను – కాని, దైవము వేరుగా తలచెను. ఏనాడో దశరథుడు కైకకిచ్చిన వరముల ప్రభావముచే శ్రీరాముడు – సీతయు, లక్ష్మణుడును వెంటరాగా, అరణ్యవాసమునకు బయలుదేరెను.

గుహునితో కలయిక

"నింద్యం నింద్యం జనిఫలమహో, రాఘవోఽరణ్యయాయీ
ధన్యా వన్యా" ఇతి విలపితం తత్ర సాకేతపౌరైః ।
త్యక్త్వాయోధ్యాం రఘుపతిరగాజ్జాహ్నవీ తీరభూమిం
సత్కృత్యాలం గుహమతిహితం ప్రాప్తవాన్ చిత్రకూటమ్ ॥

"శ్రీరాముడు వనమునకేగగా, రాముని కాంచలేని మన జన్మ నింద్యమైనది కదా! ఇంక నా మహాపురుషుని చూడనోచిన ఆటవికుల జన్మమే ధన్యము సుమా!" అని సాకేతమందలి ప్రజలు విలపింపసాగిరి. అయోధ్య విడిచి గంగాతీరమున చేరిన రాఘవుడు మిత్రుడైన గుహుని ఆదరించి, క్రమముగా చిత్రకూటమును చేరుకొనెను.

పాదుకలకు పట్టాభిషేకము

యం కైకేయీ భరతమవనీపాలకం మన్యతేఽసౌ
తాతస్యాంతే కృతపరవిధిః స్వాగ్రజం చానినీషుః ।
గత్వోక్త్వా తం విఫలవచసి ప్రాతినిధ్యం గృహీత్వా
నందిగ్రామే వసతి భరతే, పాదుకే పీఠమూఢే ॥

ఏ కుమారుడు మహారాజు కావలెనని కైక కోరుకొన్నదో – ఆ భరతుడు – మరణించిన తండ్రికి ఉత్తర కర్మలు జరుపుటకు మేనమామ రాజ్యము నుండి వచ్చెను. అన్నగారైన శ్రీరామునకే రాజ్యమర్పింపదలచి, చిత్రకూటమునకు వెళ్ళి ఎంతగానో ప్రార్థించెను. ప్రార్థన వ్యర్థము కాగా, రామునకు ప్రతినిధులుగా పాదుకలను గ్రహించి, భరతుడు నందిగ్రామములో నివసింపసాగెను. ఆ రామ పాదుకలు పట్టాభిషిక్తములైనవి.

దండకారణ్యప్రవేశము

భర్తానస్త్వం, దనుజహననాద్రక్ష సర్వాన్ ఋషీభ్యాన్
వ్యాప్తం భూయాద్దితిజగహనే సౌరమాత్మీయతేజః ।
ఇత్థం రామః కరుణవచనైరర్థితస్సంయమీంద్రైః
"త్రాతా స్యామి" త్యనుపదమహన్ దండకాయాం విరాధమ్ ॥

"ఓ రామచంద్రా! ఈ మునికోటికంతటికి నీవే రక్షకుడవు. రాక్షసారణ్యమైన యీ దండకలో సూర్యవంశ సంజాతుడవైన నీ ప్రతాపము వ్యాపించుగాక" – అను సంయమీంద్రుల కరుణాలాపములకు చలించిపోయిన రాఘవేంద్రుడు వారందరికి అభయ మొసంగెను. విరాధవధతోనే అసురసంహారము ప్రారంభింపబడెను.

ఖరవధ

గోప్తారం తం ప్రసభమభికా రావణస్యానుజాతా
సౌమిత్రిస్తద్దితిజవనితాకర్ణనాసం చకర్త ।
తస్మాత్ప్తాప్తం ఖరకులమహన్ దూషణం చ త్రిశీర్షం
హృష్టం చక్రే ఖరకరకులో భూమిజాయా ముఖాబ్జమ్ ॥

రక్షకుడైన శ్రీరాముని – కామురకియై దరిచేరబోయినది – రావణసోదరి శూర్పణఖ. సౌమిత్రి ఆమె ముక్కుచెవులను ఖండించెను. దానికి కోపించి వచ్చిన ఖరదూషణాది రాక్షస కులమునంతటిని సంహరించి, సూర్యాన్వయుడైన రాముడు భూమిజ ముఖ పద్మమును పులకరింపచేసెను.

సీతాపహరణము

దేవోల్లాసం విదళితజనస్థానమాకర్ణ్య జన్యం
పౌలస్త్యోఽపి క్షుభితహృదయః ప్రేరితస్తద్భగిన్యా ।
మారీచం ప్రాగ్ మణిమయ మృగం ప్రేష్య, పశ్చాద్విదిక్తే
గృధ్రం హత్వా, జనకతనయా మానయామాస లంకామ్ ॥

జనస్థానమును రాక్షసశూన్యముగా మార్చిన ఆ యుద్ధమునకు దేవతలు ఆనందించిరి. ఇది విని కలతచెందిన రావణుడు శూర్పణఖచే ప్రేరేపింపబడి, మారీచుని మాయలేడిగా ముందు పంపి, పిమ్మట, రామలక్ష్మణులు లేని ఆశ్రమమును ప్రవేశించినాడు. గృధ్రరాజైన జటాయువును వధించి, జానకిని లంకకు కొనిపోయి నాడు రావణుడు.

శబరితో కలయిక

"వత్స భ్రాతః! కథముపగతో వర్జయిత్వావనీజామ్"
ఇత్యాలాపీ రఘుపతిరగాదాశ్రమం శూన్యసీతమ్ ।

గృధ్రాత్ జ్ఞాత్వా విషయమఖిలం, పుత్రవత్ కర్మ కృత్వా,
పంపాతీరే మిళతి శబరీం, తత్ర హత్వా కబంధమ్ ॥

''నాయనా తమ్ముడా! జానకిని విడిచి, యిట్లేల వచ్చితివయ్యా!'' అని పలుకుచు వడివడిగా వచ్చిన రామునకు సీతారహితమైన ఆశ్రమము కన్పించెను. కొన ప్రాణముతో నున్న జటాయువు సీత వృత్తాంతమును తెల్పి, ప్రాణములు విడువగా, దశరథుని కొనర్చినంత భక్తిగా ఆ జటాయువునకు పరలోకవిధులొనర్చినాడు రాఘవుడు. సీతాన్వేషణలో ముందుకు సాగి, కబంధుని సంహరించి, పంపాసరోవర ప్రాంతమున తాపసియైన శబరిని ఆదరించినాడు శ్రీరాముడు.

శ్రీరామసుగ్రీవుల మైత్రి

స్యన్నాశ్రూ ద్వౌ, వికలమనసౌ, దూరభార్యౌ చ, మైత్రీ,
మైత్రీమాప్తౌ కపిరఘుపతీ వాయుపుత్రస్య దౌత్యాత్ ।
విక్షిప్యేచ్చైర్మఘవజహతం దుందుభేశ్శుష్కకాయం
ఛిత్వా సాలా ననపరశరోఽ నందయన్మిత్రపుత్రమ్ ॥

కంట తడిపెట్టుచు, వికలమనస్కులై, భార్యా వియోగముతో నున్న సూర్యాన్వయ సంజాతులైన శ్రీరామ సుగ్రీవులకు హనుమంతుని దౌత్యముచే అగ్నిసాక్షికమైన మైత్రి యేర్పడినది. ఏనాడో వాలిచే నిహతుడైన దుందుభి శుష్కకళేబరమును కాలిగోటితో విరజిమ్మి, ఏడు సాలవృక్షములను ఒకే బాణముతో ఖండించి, సుగ్రీవునకు తన పరాక్రమముపై నమ్మకము, ధైర్యము, కల్గించినాడు రాఘవేంద్రుడు.

వాలివధ

ధీరాద్రామాదుపగతబలం భ్రాతరం శక్తిహీనం
భ్రాంత్వా వాలీ ప్రథమమజయత్, కిన్తు, పశ్చాన్మమార ।
సుగ్రీవశ్చ ప్రభుపదమగాదంగదో యౌవరాజ్యం
వర్షా రామో నయతి విరహీ తాపసిక్తోఽద్రికుక్షౌ ॥

శ్రీరాముని రక్షణలో బలవంతుడైన సోదరుని – సుగ్రీవుని – శక్తిహీనునిగా తలచి వాలి పొరబడెను. తొలిపోరులో విజయుడైన వాలి మలిపోరులో మరణించెను. సమస్త వానర లోకమునకు సుగ్రీవుడు మహారాజు కాగా, అంగదుడు యువరాజయ్యెను. వారిని కిష్కింధకు పంపి, విరహియైన శ్రీరాముడు ప్రస్రవణ పర్వత గుహావాసుడై, సీతా

సంతాపముతో తడిసిపోవుచు, వర్షర్తువును వెళ్ళదీసెను.

సీతాన్వేషణము

"మగ్నస్సౌఖ్యేష్వలసతి భవాన్" ఇత్యధిక్షేపమాణం
తం సౌమిత్రిం శమితమకరోత్తారయా వానరేశః ।
దిక్షు వ్యాప్తాః పవనజముఖా జానకీచారకృత్యే
సంపాతిశ్చ ప్రశమితభయానంగదాదీంశ్చకార ॥

"సుఖాలలో మునిగి, అలసునివలె కాలయాపన చేయుచుంటివి సుమా" అని కుపితుడై నిందింపవచ్చిన సౌమిత్రిని తార మధుర వచనములతో ప్రశాంత చిత్తునొనర్చి నాడు సుగ్రీవుడు. సీతామాతను వెతుకుటకై సుగ్రీవునిచే ఆజ్ఞాపించబడిన హనుమదాది వానర వీరులు నలుదిక్కులకు పరుగులు తీసిరి. అందు దక్షిణమునకు బయలుదేరిన అంగదాదులు, గడువు ముగిసినదను భయముతో ప్రాయోపవేశమునకు సిద్ధపడిరి. జటాయు సోదరుడైన సంపాతి, కార్యసిద్ధి కొరకా – అన్నట్లు అచటకు వచ్చి లంకలో సీతాస్థితిని తెలిపి, భయమును తొలగించి, వానరవీరులను కార్యోన్ముఖుల నొనర్చెను.

సముద్రము దాటుట

హిత్వా దైన్యం, కురుతహృదయే ధైర్యమబ్ధిః కియాన్మే
యామీత్యుక్త్వా ప్లవితుముదగాదంజనానందదాయీ ।
ఉన్మైనాకో హృషిత సురసః, సింహికాఘ్నుశ్చ లంకాం
జిత్వాశోకే జనకతనయాం దృష్టవాన్ శింశుపాధఃll

అంజనానందదాయి – హనుమంతుడు అంగదాదులతో – "దైన్యము వలదు ధైర్యముగా నుండుడు – ఈ సముద్రము నాకెంత – ఇదుగో వెళ్ళుచున్నాను" – అని పలికి ఉత్సాహపరచుచు, మహేంద్రపర్వతమునుండి సముద్రలంఘమున కుపక్రమించెను. అడ్డుగా కన్పించిన మైనాకుని శిఖరభంగమొనర్చి దాటి, నాగమాత సురసను తన సామర్థ్యము చూపి, పులకింపజేసి, ఛాయాగ్రహమైన సింహిక గుండె చీల్చి, లంకానగర రక్షిణి – లంకిణిని జయించిన ఆ స్వామి, ఆ రాత్రి వెతికి వెతికి అశోకవనములో సీతామాతను చూచినాడు.

హనుమంతుని సందేశము

ధీన్వన్ సీతాం, రఘుపతిగిరం ప్రోచ్య దత్వాంగుళీయం
చూడారత్నం సముపగతవాన్ కాకవృత్తాంతపూర్వమ్ ।

ధ్వస్తోద్యానో హతరిపుబలో మారుతిర్బ్రాహ్మబద్ధో
లంకాం దగ్ధ్వా కపిబలయుతో రామపార్శ్వం జగామ ॥

ఆ తల్లిని సంతోషపఱచుచు, రాముని వృత్తాంతమును పలికి, రామనామాంగుళీయకమును ఆమెకు సమర్పించెను. జానకి చెప్పిన అభిజ్ఞానగాథ – కాక వృత్తాంతమును గుర్తుంచుకొని, ఆమె యిచ్చిన చూడామణిని రామునకిచ్చుటకు భద్రపఱచుకొనినాడు మారుతి. పిమ్మట అశోకవనమును ధ్వంసమొనర్చి, అక్ష కుమారాది రాక్షసవీరులను సంహరించి, ఇంద్రజిత్తు ప్రయోగించిన బ్రహ్మాస్త్రమునకు కట్టుబడిన పావని రావణునితో దౌత్యమునెఱపి, లంకను భస్మమొనర్చెను. తిరిగి వానరవీరులను కలుపుకొని, శ్రీరాముని దరిచేరి సీతావృత్తాంతమంతయూ వివరించెను.

విభషణుని రాక - సేతు నిర్మాణము

యో హి త్రాతా సకల జగతాం – తం శరణ్యం ప్రజామీ–
త్యుక్త్వాయాసీద్దశరథసుతం రావణస్యానుజన్మా ।
భీతే సింధౌ నలనిపుణతాయోజితాత్ సేతుబంధాత్
కీర్త్యా సాకం హరిబలయుతో రాఘవః ప్రాప లంకామ్ ॥

"ఎల్లలోకమునకు ఎవరు రక్షకుడో – అట్టి శ్రీరాముని శరణుకోరెదను" అని తన అన్నతో పలికిన విభీషణుడు లంకనుండి వచ్చి రాఘవుని శరణుపొందెను. సముద్రుని సాయమునకై చేసిన ప్రాయోపవేశము వ్యర్థము కాగా, కోపించిన దాశరథి ధనుస్సు నెక్కుపెట్టెను. అంత, భీతుడై వచ్చిన సాగరుడు, సేతుబంధమునకు నలుని సమర్థునిగా పలికెను. నలసేతువు నిర్మితమైనది. తన కీర్తి, హరిబలము, ముందు నడవగా రఘురాముడు లంకజేరినాడు.

యుద్ధారంభము - కుంభకర్ణుని వధ

యోధూమ్రాక్షః పవనజహతో వీతజీవశ్చ సోఽభూత్
యుధ్వా నీలం శిఖిశలభతాం వృత్తిమాప ప్రహస్తః ।
త్యక్త్వా నిద్రాం రణముపగతో రామబాణాహతస్సన్
లేభే నిద్రాం పునరపి పరాం శాశ్వతీం కుంభకర్ణః ॥

మహాయుద్ధమారంభమైంది. వాయునందనుడు ధూమ్రాక్షుని ప్రాణవాయువులు హరించుటతో మొదటి తల తెగినది. కపిసేనాధిపతి నీలుడు – అగ్నినందనుడు కదా – ఆ నీలుని పరాక్రమాగ్నిలో రాక్షససేనాధిపతి ప్రహస్తుడు మిడతయై పోయినాడు. నిద్ర మధ్యలో బలవంతముగా లేపబడి సంగ్రామమునకు వచ్చిన కుంభకర్ణుడు, రామబాణములచే నిహతుడై 'పెద్దనిదుర' లోనికి శాశ్వతముగా చేరుకొన్నాడు.

ఇంద్రజిత్ వధ

నః ప్రాణానాం విషయభుజగీ జానకీ సంప్రవృత్తే –
త్యేవం వాక్యం దనుజనగరే శ్రూయతే శోకపూర్ణమ్ ।
పౌలస్త్యస్య ప్రియతమసుతో మేఘనాదో హతోఽభూత్
“ధర్మాత్మేతి” ప్రథితమనునా లక్ష్మణే నాశుగేన ॥

“ఈ మా రాక్షసుల ప్రాణవాయువులు క్రోలెడి కాలసర్ప మీ జానకీదేవి, అయ్యో – లంకకు చేటుమూడుచున్నది” – అనెడి శోకవచనములు లంకలో సర్వత్ర విన్పించు చున్నవి. **“ధర్మాత్మా సత్యసంధశ్చ రామో దాశరథిర్యది । పౌరుషే చాఽప్రతిద్వంద్వః శరైనం జహి రావణమ్ ॥”** అను మహామంత్రమును తన బాణముతో జోడించిన లక్ష్మణుడు, రావణుని ప్రియతమ పుత్రుడైన ఇంద్రజిత్తును సంహరించెను.

రావణ సంహారము

“ప్రచ్ఛన్నస్సన్ రఘుకులవధూ తస్కరోఽభూస్తదానీమ్
అభ్యక్షం మే పతసి, పతసి త్యక్తదేహస్త్వమద్య” ।
ఇత్యాలాపీ ముని సురహితాపాదకో రామచంద్రః
పౌలస్త్యం తం విహతదురితం కర్తుమిచ్ఛుర్జఘాన ॥

“ఓయి రావణ! మాయ వేషముతో దొంగవై వచ్చి రఘువంశ వధువును అపహరించినావు. ఇప్పటికి నీవు నా కంటబడినావు. ఇదుగో – ఇక నేల కూలెదవు” అనుచు పలికి, సకల మునిదేవతా బృందములకు హితకరుడైన శ్రీరామచంద్రుడు రావణాసురుని పాపరహితుని చేయదలచి సంహరించినాడు. సర్వలోకములు సంతసించినవి.

అగ్నిప్రవేశము

చోరా రాత్ స్వశ్రీః సకలవనితా స్వాజితా వీతశోకాః
తచ్ఛోరఘ్నుః స్వకులవనితామత్యజిత్ పూతశీలామ్ ।
అగ్నౌ శుద్ధిః సురగణనుతిః, తాతపాదస్య చాజ్ఞా –
తద్దంపత్యోశ్చరితమఘుషత్ సర్వలోకోపదేశమ్ ॥

చోరునిచే అపహరించబడిన స్వర్గలక్ష్మి, సకల వనితాసముదాయము, చెర వీడి స్వేచ్ఛనొందిరి. ఆ దొంగను చంపిన వీరుడు మాత్రము తన కులవనితను – పావన శీలను – “విడిచి పెట్టుచున్నాను, నీ దారి నీది” అనినాడు. ఎంత చిత్రము, అగ్నిప్రవేశము, అగ్ని – ఇంద్ర – శంకర – పితామహాదులందరు వచ్చి కొనియాడుట, తండ్రి దశరథుడు కన్పించి ఆనందమును ప్రకటించి, అయోధ్యకు వెళ్ళి పట్టాభిషిక్తులు కండు అని ఆజ్ఞాపించుట, ... ఇదంతయు ఆ దంపతుల చరిత్రను మానవజాతికి మార్గదర్శకము గాను, ఆదర్శము గాను ఉద్ఘోషించినది.

శ్రీరామపట్టాభిషేకము

దత్వా రాజ్యం దనుజపతయే, పుష్పకం ప్రాప్య తస్మాత్
గత్వాఽయోధ్యాం మిళితభరతస్సాప్తసామంతయూథః ।
మాత్రానందో గురుకృతవిధిప్రాప్తపట్టాభిషేకో
లోకాదర్శం జనహితమతీ రామరాజ్యం చకార ॥

శ్రీరాముని ప్రసాదముతో విభీషణుడు లంకేశ్వరుడైనాడు. అతడు పుష్పకమును తెచ్చి కాన్క యొసగగా, సీతారాముడు సపరివారుడై అయోధ్య చేరుకొన్నాడు. క్షణమొక యుగముగా ఎదురుచూచుచున్న భరతుని అక్కున చేర్చుకొని, ఆప్త-సామంత బృందముతో కూడి, తల్లులకు పరమానందమును కలిగించుచు, వసిష్ఠాది గురువుల ఆశీస్సులతో శ్రీరామచంద్రుడు పట్టాభిషిక్తుడైనాడు. ప్రజల క్షేమమునందే మనస్సునిలిపి, తరతరాల వారికి ఆదర్శముగా నిలిచే రామరాజ్యమును చేసి చూపించినాడు ఆ మహానుభావుడు.

శ్రీరామావతారసమాప్తి

యాతా సీతా పునరపి వనం ప్రాప్తగర్భాగ్నిశుద్ధా
తత్రోత్పన్నౌ కుశలవసుతౌ, యౌహి వాల్మీకిశిష్యౌ ।
తావప్యాప్తౌ పితురధి పదం, పూర్ణమాత్మావతారం
మత్వా రామే విశతి సరయూం, శ్రీశధామ ప్రపూర్ణమ్ ॥

పరమపావన చరితయైన సీతామాత నిండు గర్భిణిగా ఉన్న దశలో మరల అరణ్యమునకు పంపబడినది. వాల్మీకి ఆశ్రమములో ఆ తల్లి కుశలవులను ప్రసవించినది. ఆ ఆదికవి వాల్మీకి వారిని తన శిష్యులుగా పెంచినాడు. ఆ కుశలవులు శ్రీరామునిచే ఆదరించబడి పట్టాభిషిక్తులైనారు. తన అవతార ప్రయోజనము నెరవేరినదని గుర్తించిన రఘురాముడు సరయూనదిలో ప్రవేశింపగా, వైకుంఠము శ్రీశధామమై ప్రకాశించినది.

శ్రీరామార్పణము - ఉపసంహారము

సీతా రామౌ సకలజగతాం సేవనీయౌ సుశీలౌ
తచ్చారిత్రం లిఖతి సులభం రామపాదాబ్జభృంగః ।
సీతారామౌ జయ పదయుతౌ ముళ్ళపూడ్యన్వవాయః
జన్మారంభం ప్రశమితుమనా జన్మసాఫల్యకామీ ॥



జనులందరిచే సేవింపదగిన శుభచరిత్రగల సీతారాముల సచ్చరితమును, రామపాద పద్మాశ్రయుడైన ముళ్లపూడి జయసీతారామశాస్త్రి, ఈ జన్మకు సాఫల్యము

కోరుచు, మరల జన్మారంభము లేకుండుటకునై, ఇట్లు సులభముగా రచించినాడు.

శ్రీ బాలా జననీ మదీయచరితం రామాయణేనాఘ్నతా
శ్రీ నారాయణశాస్త్రి శాస్త్రజలధిస్తాతశ్చ విద్యాప్రదః ।
శ్రీమాన్ 'రాఘవ' రూపకో విబుధరాట్ 'నారాయణ' స్సద్గురుః
"గాయత్రీ జయరామ" కావ్యకమిదం దద్యాత్ సుఖం సంపదః ॥ ✦





తిక్కన కీచకవధ

ప్రక్షిప్త నిక్షిప్తములు (7)

- డా॥ చింతలపూడి వేంకటేశ్వర్లు, ఇడుపులపాడు.

ప్రతినాయక విరహము :

వినోదముగ విమలజలంబులనెగిరెడి వాలుగుల సొగసుల నేలునట్టియును, గాలితాకిడికిగందక చెన్నొందు నెఱవిరిదమ్ముల నూఱక తెగడునట్టియును, వలరాజు వాలికతూపుల దూలదోలునట్టియును, క్రొక్కాఱు మెఱుంగుల నుక్కణగించు నట్టియునైన తన కన్నులు సింహబలు మనంబు నాచికొనునట్లు సైరంధ్రి యాతనిజూచెనట. ఆత్మ గైకొనెనట. రాగరసమున మునిగిపోయెనట. మదనవికృతి బయల్పడ నుదిలగొనెనట. రూపాభిమానిగావున నా ముగ్ధ యాతనికట్లగుపించుట, అనిపించుట పాత్రోచితము, సందర్భోచితము. తనవలన జిత్తము చిక్కినను ఆమె తనయుల్లము దెల్లముజేయ నొల్లమి యొకవేళ క్రొత్తచే నొత్తిగిలని సిగ్గుచేతనో, లేక తన్నుత్తలమందజేయుటకో ... ఆమెయెద నెఱుంగలేకపోయినందులకు తనలోతాను బాధననుభవించినాడు కీచకుడు.

కోర్కులగ్గలించి చిఱ్ఱుమొఱ్ఱాడుచుండగా స్వేచ్ఛనొందిన చిత్తంబాతని పజ్జనిట్లు పలుకదొడంగెను. తెలుగున తొలిగా పురుషవిరహవేదన కావ్యమున బ్రవేశించినది.

లీలగా నాలేమ తనముందు తిరుగాడిన నాతనికనుల దనివితీరునట. ఆ తనమధ్య కనువిచ్చి తన్నుజూచిన నాతనితనువునకమృతసేచన మగునట. చిరునగవు బెరయబల్కిన నాతనికర్ణములకది రసాయనమగునట. ఆ మగువ తన్నెలయింప దివిరిన నెడదకానం దాధిక్యత కలుగునట. ఆనితంబిని మక్కువననంగి యింపుపొంపిరివోవ తన్నేలుకొనదలచి పొందిన నది జన్మఫలమగునట. వలరాజు వలబడిన సింహబలుడిటులాతని స్థితికి దగినట్లు బహువిధ ప్రలాపంబుల బ్రొద్దుగడుప దొడంగెను.

ఇదియంతయు కవిబ్రహ్మ కల్పనము. సంస్కృతమున యితిహాసమైన మహాభారత గాథకు నన్నయ కావ్యగౌరవము బ్రాప్తింపజేయ తిక్కన దృశ్యలక్షణమును బ్రసాదించినాడు. పాఠకుని మనోఫలకముపై కీచకుని రూపమును సాక్షాత్కరింపజేసి యతనిపైనుండదగిన జుగుప్సను కరుణయందు ముంచి క్షణకాలము రసాభాసమొనరించినాడు.

తమ్మునిస్థితి యటులుండ నచట సుదేష్ణ సైరంధ్రిని రావించి తృష్ణభావించుచు నిట్లనియె– 'తరుణీ! దాహముతో నానాలుక పిడుచకట్టుకుపోవుచున్నది. సువాసనాభరిత

మదిరాసవ పానమునగాని నా దాహముదీరదు'. ఇట నామెను నియోగింపబోవు యర్థమున కాపెలోని తరుణప్రాయమే కదా పదార్థము! అందువలననిది సాభిప్రాయ ప్రయోగము.

తనకు వాచవియగు వారుణి కీచకుని యింటగాని దొరుకదట. వేచని కొని రమ్మన్నది. ఆదేశించుటలోని నిజాభిమత మెదిఱికి తెలియరాదు. అందుకొఱకామె పడిన పాట్లు తిక్కనయొక్క పాట్లనవచ్చును. ఎందువలననగా మూలమున మూడుముక్కలలో ఆమెయాదేశించుట, ఈమె యవధరించుట జరిగినవి. ఆమె తనకానాడు కీచకుడు తయారు గావించిన ప్రత్యేక మద్యమును పానముచేయ గుతూహలమగుచున్నదనియు, అపని యీమె వలననే తీరవలయు ననియు కోరినది. ఈమె యాదుర్మార్గుని యింటికి వెళ్ళనన్నది. కారణము నీవెరుగుదువన్నది. తానా వృత్తియందు ప్రవేశించినపుడు ప్రకటించిన నియమములను గుర్తుచేసినది. ఎందరో దాసీజనులుండ దన్ను నియోగించుటెందుకన్నది. 'సహి మామవ మంస్యతి'– నిరపత్రపుడాతడు తప్పక తన్నవమానించునని చెప్పినది. ద్రౌపది యింత మాటాడినను సుదేష్ణ ఒకే ఒక సమాధానముతో– నేనాతని భద్రపరచియే నిన్ను పంపుచుంటిని– అనుచు పానపాత్ర చేతికిచ్చివేసినది. కాని తెలుగు సుధేష్ణ యట్లుకాదు.

'వేచని యిచటికిఁగొని రమ్మా చూతముగాని నీ గమనవేగంబున్'– మాటవినని పసివారిచేత తమపని గావించుకొంటకై తెలుగునాట తల్లులు పడుపాట్లు పైపాదముల కొట్టవచ్చినట్లు కనిపించును. తార్పుడు వృత్తి అటు పాత్రకును, యిటు పాత్రను తీర్చిదిద్దు కవికిని వినికిడిలోనిది మాత్రమేయగుట గాబోలు– ఈ సన్నివేశ చిత్రణమున నొకింత హాస్యరసముద్భవించుచున్నది. నిజమునకు తనగుట్టు రట్టుగాని విధమున నెట్టులైనను ఆమెను తన తమ్ముని పట్టుల కంపవలెనని రాణి యట్టులనియెగాని యెదుటనున్నది త్రైవర్షిణి కాదుకదా! సాధారణముగా దాస్యమున జీవించువారి మనోవృత్తి పసిప్రాయముననే యుండును. అందుచేతనే యజమాని కొంచెము పొగడినంతనే పొంగిపోయి ఎంతపని నైనను చేయ సాహసింతురు.

సైరంధ్రి ద్రౌపదికదా! కథ యర్థమైనది. ఉల్లము తల్లడిల్లినది. చర్మమున చెమటలు పట్టినవి. కడింది విచారము పుట్టినది. యజమానురాలెట్టి పనిచెప్పినను చేయనన రాదది సేవాధర్మము. అట్లని తలవంచి యచటికిజనిన జరుగనున్న యనర్థము ధర్మ విరుద్ధము, నీతిబాహ్యమునై మహాభయంకరముగా పొడగట్టుచున్నది. నేర్పున నాచిక్కు దీర్పగల ధైర్యము నాదైవమునే వేడి డోలాందోళిత మానసయై మానవ యత్నమొనరింప జూచినది. ఎటులేని తన్నావిధికి నియోగింపవలదని చెప్పబూనినది.

'ఉత్పలగంధి'యని సంబోధించినది. మూలమున 'రాజపుత్రి'యని ప్రారంభించి నది. అది సేవకులు తమయజమానిని పొగడుచు పలుకరించు తీరు. ఇక్కడ ద్రౌపది

దృష్టిలో సుదేష్ణయొక్క అధికారమునకంటె ఆమె స్వభావమునకున్న స్వచ్ఛత, నిర్మలత్వము స్పష్టపడుచున్నవి. తన్నట్టి పనికి నియోగించుట యామె స్వభావమునకు విరుద్ధమని యిందలి సూచన. తనకనుచితమును, దుష్కృత్పరివార యోగ్యమునైన యాపనికొఅకొడ్లను బంపి తన్నుడుగుమనెను. పతులెదుట లేకున్నను, అతి నిర్మలచరిత భరితమగు సుదేష్ణ గృహమున నిశ్చింతనున్న తన్నట్టిపనికి నియోగించుట తగునాయని నిట్టూర్చెను. పెద్దగ నాక్రోశించెను. సాధులుసేరి నెమ్మిగ దుష్టకోటిచే బాధలబొందకుండ దమపాల వసించిన పెద్దవారు దిక్కె వారికొక యాపద పుట్టకుండ గాచుటొప్పుగాని యపాయముసేసిన నింద పుట్టదాయనీ ధర్మవర్తనమును గుర్తు చేసెను. తానొక మహారాజ్ఞిగావున రాజధర్మము నుటంకింప సాహసించెను. ఒరుల యిండ్లకు బంపవలదనియు, నీచములగు పనుల బురమాయింప వలదనియును నాటి తమయొప్పందము గుర్తుసేయగా సుదేష్ణయు దన యనుచితంబులకు నొకింత చింతించెనేగాని తమ్ముని వలవంత దలంచి నయమునైన నొప్పించు ప్రయత్నము విరమించలేదు. ఆమెకు తాజేయునది తప్పని తెలియకగాదుకదా! తమ్మునిపై జాలికంటె యతడన్న భయమధికము. ఆవిషయము మూలమునందు సూచన మాత్రముగా నున్నను తెలుగున శోధ్యమై అదృశ్యమైనది.

తాను మనసుపడిన మధువునకై యొక నికృష్టబంచుటకు దనమనమొప్పక సైరంధ్రికాపని జెప్పితిననుచు దన్నియోగము దుష్కృత్పరివారయోగ్యము కాదనెడు విషయము ధ్వనింపజేసినది. ఆత్మీయగా దానెంచి పంచినపని తప్పని పాటింపక, అతిహీనవిధాన నియుక్తజేతగా నుమ్మలించుటది నెయ్యము తియ్యము కల్మియే యనుచు బుంగమూతి పెట్టినది. సఖీయని సంబోధించి స్నేహితురాలిగా గౌరవించినది. యజమానురాలిట్లు తన్ను సంభావింప నే పరిచారిక తిరస్కరింపగలదు!

ఆశించిన విధంబున నాయింతిమోమున నెట్టి యనుకూల భావమును స్ఫురింపక మఱింత యనునయవాక్యములాడ దొడంగెను. అది లాతియిల్లుకాదనెను. అచట సైరంధ్రికి తెలియని వారెవ్వరును లేరనెను. అంతియగాక యెవరికేవిధమున జెప్పవలెనో ఆవిధముగ నచటివారలెల్లరకు జెప్పియుంచితిననెను. తుదకు సైరంధ్రినొప్పించుటకై సుదేష్ణపాత్ర ముఖమున పలికించిన – ప్రార్థింపజేసిన తీరు కవిబ్రహ్మ ప్రతిభకు తార్కాణము. ఎదురాడ లేని స్థితిలో నింకను బెనగుట యవివేకమగునని ద్రౌపదియును తలవంచెను.

మనమురియాడుచుండ సైరంధ్రి చేసాచి యప్పాలతి హర్షమునొందుచు నంది యిచ్చు కాంచన చషకంబు బుచ్చికొని చారువిలోచనము లార్ద్రములుకాగా మీద బిడుగుపడ్డ వాని నింకను మంటలలో ద్రోసినట్లు అప్పటికే కీచకు కటువచనంబులగుందు తన్ను దనదేవి సుదేష్ణ పంచినవిధము మఱింత నిర్వేదంబొందింప నార్తమూర్తియై సింహబలు నివాసంబునకు బయలుదేరెను. ✦ .... (సశేషం)

శ్రీదేవీ ఖడ్గమాలా



7. శుద్ధశివనమోంతమాలా

శుక్లసప్తమ్యాం (స) కృష్ణనవమ్యామ్
'అస్యశ్రీ శుద్ధ శివనమోంత మాలామహామంత్రస్య
జిహ్వేంద్రియాధిష్ఠాయీ ఇంద్రాదిత్య ఋషిః, జగతీ ఛన్దః,
భోగదసకారభట్టారకపీఠస్థితః సరస్వతీలలితా మండితాంకః
సర్వజ్ఞకామేశ్వరమహాభట్టారకో దేవతా. ఐం బీజం – క్లీం శక్తిః
– సౌః కీలకం – లోహసిద్ధౌ వినియోగః.

జిహ్వేంద్రియాధిష్ఠాయినే ఇంద్రాదిత్యఋషయే నమః (శిరసి), జగతీచ్ఛన్దసే నమః (ముఖే), భోగదసకారభట్టారకపీఠస్థితాయ సరస్వతీలలితామండితాంకాయ సర్వజ్ఞకామేశ్వర మహాభట్టారకాయ దేవతాయై నమః(హృది), ఐం బీజాయ నమః(గుహ్యే), క్లీం శక్తయే నమః(నాభౌ), సౌః కీలకాయ నమః(పాదయోః), వినియోగాయ నమః (సర్వాంగే) –
హ్రాం ఇత్యాదినా కరహృదయాదిన్యాసః

కరన్యాసః	**హృదయాదిన్యాసః**
హ్రాం అంగుష్ఠాభ్యాం నమః	హ్రాం హృదయాయ నమః
హ్రీం తర్జనీభ్యాం నమః	హ్రీం శిరసే స్వాహా
హ్రూం మధ్యమాభ్యాం నమః	హ్రూం శిఖాయై వషట్
హ్రైం అనామికాభ్యాం నమః	హ్రైం కవచాయ హుమ్
హ్రౌం కనిష్ఠికాభ్యాం నమః	హ్రౌం నేత్రత్రయాయ వౌషట్
హ్రః కరతలకరపృష్ఠాభ్యాం నమః	హ్రః అస్త్రాయ ఫట్

భూర్భువస్సువరోమితి దిగ్బంధః

ధ్యానశ్లోకః : **అరక్తాభం త్రినేత్రం మణిమకుటయుతం రత్నతాటంకరమ్యం**
హస్తాంభోజైస్సపాశాంకుశమదనధనుస్సాయకైర్విస్ఫురన్తమ్।
ఆపీనవక్షస్థలకలశలుఠత్తారహారోజ్జ్వలాంగం
ధ్యాయేదంభోరుహస్థం స్వరుణిమవసనం స్వేశ్వరం చేశ్వరాణామ్॥

శ్లో॥ త్వద్భక్తహస్తస్పర్శేన – లోహోఽప్యష్టవిధః శివే।
కాంచనీభావమాప్నోతి – యథా స్యాచ్ఛివతుల్యతా॥

(లం, ఇత్యాది పంచపూజాం కుర్యాత్)
లం పృథ్వీతత్త్వాత్మకాయ నమః గంధం పరికల్పయామి
హం ఆకాశతత్త్వాత్మకాయ నమః పుష్పం పరికల్పయామి
యం వాయుతత్త్వాత్మకాయ నమః ధూపం పరికల్పయామి
రం తేజస్తత్త్వాత్మకాయ నమః దీపం పరికల్పయామి
వం అమృతతత్త్వాత్మకాయ నమః అమృతోపహారం పరికల్పయామి

ఐం హ్రీం శ్రీం ఓం నమః

1 త్రిపురసుందరాయ నమః పాదుకాం పూజయామి
(న్యాసాంగదేవతలు 6)

2 హృదయదేవాయ నమః " "
3 శిరోదేవాయ నమః " "
4 శిఖాదేవాయ నమః " "
5 కవచదేవాయ నమః " "
6 **నేత్రదేవాయ నమః** " "
7 **అస్త్రదేవాయ నమః** " "
(షోడశ తిథినిత్యలు 16)

8 కామేశ్వరాయ నమః " "
9 భగమాలినే నమః " "
10 నిత్యక్లిన్నాయ నమః " "
11 భేరుండాయ నమః " "
12 వహ్నివాసినే నమః " "
13 మహావజ్రేశ్వరాయ నమః " "
14 శివదూతాయ నమః " "
15 త్వరితాయ నమః " "
16 కులసుందరాయ నమః " "
17 నిత్యాయ నమః " "
18 నీలపతాకాయ నమః " "
19 విజయాయ నమః " "
20 సర్వమంగలాయ నమః " "
21 జ్వాలామాలినే నమః " "
22 చిత్రాయ నమః " "
23 మహానిత్యాయ నమః " "
(గురు మండలం)

24 పరమేశ్వరపరమేశ్వరాయ నమః " "
25 మిత్రేశమయాయ నమః " "
26 **షష్ఠీశమయాయ నమః** " "
27 **ఉడ్డీశమయాయ నమః** " "
28 చర్యానాథమయాయ నమః " "
29 **లోపాముద్రామయాయ నమః** " "
30 **అగస్త్యమయాయ నమః** " "
31 కాలతాపనమయాయ నమః పాదుకాం పూజయామి
32 ధర్మాచార్యమయాయ నమః " "
33 ముక్తకేశీశ్వరమయాయ నమః " "
34 దీపకలానాథమయాయ నమః " "
35 విష్ణుదేవమయాయ నమః " "
36 ప్రభాకరదేవమయాయ నమః " "
37 తేజోదేవమయాయ నమః " "
38 మనోజదేవమయాయ నమః " "
39 కల్యాణదేవమయాయ నమః " "
40 రత్నదేవమయాయ నమః " "
41 వాసుదేవమయాయ నమః " "
42 **శ్రీరామానందమయాయ నమః** " "
(భూపురములోని ప్రథమరేఖలోని దేవతలు 10)

43 **అణిమాసిద్ధయే నమః** " "
44 లఘిమాసిద్ధయే నమః " "
45 మహిమాసిద్ధయే నమః " "
46 ఈశిత్వసిద్ధయే నమః " "
47 వశిత్వసిద్ధయే నమః " "
48 ప్రాకామ్యసిద్ధయే నమః " "
49 భుక్తిసిద్ధయే నమః " "
50 ఇచ్ఛాసిద్ధయే నమః " "
51 ప్రాప్తిసిద్ధయే నమః " "
52 సర్వకామసిద్ధయే నమః " "
(భూపురంలోని ద్వితీయ రేఖలోని దేవతలు 8)

53 బ్రాహ్మ్యై నమః " "
54 మాహేశ్వరాయ నమః " "
55 కౌమారాయ నమః " "
56 వైష్ణవాయ నమః " "
57 వారాహాయ నమః " "
58 మాహేంద్రాయ నమః " "
59 చాముండాయ నమః " "
60 మహాలక్ష్మ్యై నమః " "
(భూపురంలోని తృతీయరేఖలోని దేవతలు 10)

61 సర్వసంక్షోభిణే నమః " "

62 సర్వవిద్రావిణే నమః పాదుకాం పూజయామి
63 సర్వాకర్షణాయ నమః " "
64 సర్వవశంకరాయ నమః " "
65 సర్వోన్మాదినే నమః " "
66 సర్వమహాంకుశాయ నమః " "
67 సర్వఖేచరాయ నమః " "
68 సర్వబీజాయ నమః " "
69 సర్వయోనయే నమః " "
70 సర్వత్రిఖండాయ నమః " "
71 త్రైలోక్యమోహనచక్రస్వామినే నమః " "
72 ప్రకటయోగినే నమః " "
(షోడశదళపద్మమందలి ఆకర్షణదేవతలు(16)
73 కామాకర్షణాయ నమః " "
74 **బుద్ధ్యాకర్షణాయ నమః** " "
75 **అహంకారాకర్షణాయ నమః** " "
76 శబ్దాకర్షణాయ నమః " "
77 స్పర్శాకర్షణాయ నమః " "
78 రూపాకర్షణాయ నమః " "
79 రసాకర్షణాయ నమః " "
80 గంధాకర్షణాయ నమః " "
81 చిత్తాకర్షణాయ నమః " "
82 ధైర్యాకర్షణాయ నమః " "
83 స్మృత్యాకర్షణాయ నమః " "
84 నామాకర్షణాయ నమః " "
85 బీజాకర్షణాయ నమః " "
86 ఆత్మాకర్షణాయ నమః " "
87 అమృతాకర్షణాయ నమః " "
88 శరీరాకర్షణాయ నమః " "
89 సర్వాశాపరిపూరకచక్రస్వామినే నమః " "
90 **గుప్తయోగినే నమః** " "
(అష్టదళపద్మమందలి దేవతలు 8)
91 **అనంగకుసుమాయ నమః** " "
92 అనంగమేఖలాయ నమః " "
93 అనంగమదనాయ నమః " "
94 అనంగమదనాతురాయ నమః పాదుకాం పూజయామి
95 అనంగరేఖాయ నమః " "
96 **అనంగవేగినే నమః** " "
97 **అనంగాంకుశాయ నమః** " "
98 అనంగమాలినే నమః " "
99 సర్వసంక్షోభణచక్రస్వామినే నమః " "
100 గుప్తతరయోగినే నమః " "
(చతుర్దశారమండలి దేవతలు 14)
101 సర్వసంక్షోభిణే నమః " "
102 సర్వవిద్రావిణే నమః " "
103 సర్వాకర్షణాయ నమః " "
104 సర్వాహ్లాదినే నమః " "
105 సర్వసమ్మోహినే నమః " "
106 సర్వస్తంభినే నమః " "
107 సర్వజృంభిణే నమః " "
108 సర్వవశంకరాయ నమః " "
109 సర్వరంజినే నమః " "
110 సర్వోన్మాదినే నమః " "
111 సర్వార్థసాధినే నమః " "
112 సర్వసంపత్తిపూరణాయ నమః " "
113 సర్వమంత్రమయాయ నమః " "
114 సర్వద్వంద్వక్షయంకరాయ నమః " "
115 సర్వసౌభాగ్యదాయకచక్రస్వామినే నమః " "
116 సంప్రదాయయోగినే నమః " "
(బహిర్దశారమండలి దేవతలు 10)
117 సర్వసిద్ధిప్రదాయ నమః " "
118 సర్వసంపత్ప్రదాయ నమః " "
119 సర్వప్రియంకరాయ నమః " "
120 సర్వమంగలకారిణే నమః " "
121 సర్వకామప్రదాయ నమః " "
122 సర్వదుఃఖవిమోచినే నమః " "
123 సర్వమృత్యుప్రశమనాయ నమః " "
124 సర్వవిఘ్ననివారిణే నమః " "
125 సర్వాంగసుందరాయ నమః " "

126 సర్వసౌభాగ్యదాయినే నమః పాదుకాం పూజయామి
127 సర్వార్థసాధకచక్రస్వామినే నమః " "
128 కులోత్తీర్ణయోగినే నమః " "
(అంతర్దశార మండలి దేవతలు 10)
129 సర్వజ్ఞాయ నమః " "
130 సర్వశక్తయే నమః " "
131 సర్వైశ్వర్యప్రదాయ నమః " "
132 సర్వజ్ఞానమయాయ నమః " "
133 సర్వవ్యాధిప్రశమనాయ నమః " "
134 సర్వాధారస్వరూపాయ నమః " "
135 సర్వపాపహరాయ నమః " "
136 సర్వానందమయాయ నమః " "
137 సర్వరక్షాస్వరూపిణే నమః " "
138 సర్వేప్సితప్రదాయ నమః " "
139 సర్వరక్షాకరచక్రస్వామినే నమః " "
140 నిగర్భయోగినే నమః " "
(అష్టారమందలి వాగ్దేవతలు 8)
141 వశినే నమః " "
142 కామేశ్వరాయ నమః " "
143 మోదినే నమః " "
144 విమలాయ నమః " "
145 అరుణాయ నమః " "
146 జయినే నమః " "
147 సర్వేశ్వరాయ నమః " "
148 కౌలినే నమః " "
149 సర్వరోగహరచక్రస్వామినే నమః " "
150 రహస్యయోగినే నమః " "
(త్రికోణమండలి దేవతలు)
151 బాణినే నమః " "
152 చాపినే నమః " "
153 **పాశినే నమః** " "
154 **అంకుశినే నమః** " "
155 మహాకామేశ్వరాయ నమః " "
156 మహావజ్రేశ్వరాయ నమః " "
157 మహాభగమాలినే నమః పాదుకాం పూజయామి
158 మహాశ్రీసుందరాయ నమః " "
159 **సర్వసిద్ధిప్రదచక్రస్వామినే నమః** " "
160 **అతిరహస్యయోగినే నమః** " "
(నవమావరణదేవతానామము)
161 శ్రీశ్రీమహాభట్టారకాయ నమః " "
162 సర్వానందమయచక్రస్వామినే నమః " "
163 పరాపరరహస్యయోగినే నమః " "
నవచక్రేశ్వరనామములు
164 త్రిపురాయ నమః " "
165 త్రిపురేశాయ నమః " "
166 త్రిపురసుందరాయ నమః " "
167 త్రిపురవాసినే నమః " "
168 త్రిపురాశ్రియే నమః " "
169 త్రిపురమాలినే నమః " "
170 త్రిపురసిద్ధాయ నమః " "
171 త్రిపురాంబాయ నమః " "
172 మహాత్రిపురసుందరాయ నమః " "
బిందుచక్రేశ్వరనామములు
173 మహామహేశ్వరాయ నమః " "
174 మహామహారాజాయ నమః " "
175 మహామహాశక్తయే నమః " "
176 మహామహాగుప్తాయ నమః " "
177 మహామహాజ్ఞప్తయే నమః " "
178 మహామహానందాయ నమః " "
179 మహామహాస్పందాయ నమః " "
180 మహామహాశయాయ నమః " "
181 మహామహాశ్రీచక్రనగరసమ్రాజే నమః " "
నమస్తే త్రిః స్వాహా
శ్రీం హ్రీం ఐమ్ (2784)

చతురశీత్యధిక సప్తశతోత్తర ద్విసహస్రాక్షరాణి – ఇతి శుద్ధ శివనమోంతమాలా
(పునః అంగన్యాసకరన్యాసౌ కుర్యాత్. ఓం భూర్భువస్సువః ఇతి దిగ్విమోకః) ✦



ఓం పతంజలయే నమః

యోగసూత్రాలు

(7) – చింతగుంట సుబ్బారావు, చీరాల.

సూత్రం 18 :- విరామప్రత్యయాభ్యాసపూర్వః సంస్కారశేషోఽన్యః।

Having achieved the fourth stage, the aspirant shall now focus on Consciousness itself, without reference to any object, now that he is no longer attached to the senses and their objects.

భౌతిక పదార్థకవచాన్ని ఛేదించి పంచభూతాల గుణప్రకృతిని దర్శించినంత మాత్రాన సాధకుడు ప్రకృతి పరిధిని దాటినట్లు కాదని క్రిందటి సూత్రంలో చెప్పికొన్నాము. ఎందుకంటే, గుణములు కూడా ప్రకృతిలోనివే కనుక. పైగా ఇంద్రియానుభవ విషయాలు వ్యక్తి చేతనలో చాల లోతుగా, ఊహించలేనంత గాఢంగా నాటుకుపోయి ఉంటాయి. వాటిని అధిగమించినట్లు తోచినప్పటికిన్నీ, నిజానికి అవి పూర్తిగ మాసిపోవు. మళ్ళీ మళ్ళీ మొలకెత్తటానికి సిద్ధంగా ఉంటాయి. వీటిని ఈ స్థితిలో సంస్కారాలు, వాసనలు అని శాస్త్రం పేర్కొంటుంది. ఇవి ఎంత మొండివో తెలియజెప్పేవే మేనకా–విశ్వామిత్రుల కథలాంటి పురాణ ఋషుల కథలు. ఈ సంస్కారబీజాలు కూడా వేయించిన విత్తనాలవలె మొలకెత్తే శక్తిని కోల్పోయే పర్యంతం సాధన కొనసాగాలి. అంత వరకు ప్రకృతి జీవుని వెంటనంటి వస్తూనే ఉంటుంది. సాధన ఆ స్థాయినందుకున్న తరువాత, అప్పుడు వ్యక్తి నిర్వ్యక్తికము, నిర్వస్తుకము అయిన సాధన కొనసాగించవలె. అంటే, తన సాధనకు, ఏకాగ్రత ఏ ఒక్క నామరూపరసగంధయుతమైన వస్తువో లేక పంచభూతములలో ఒకటియో (పంచభూతముల గుణస్వరూపములు ఈ నామరూపరసగంధశబ్దములే కనుక) కాక వీనికన్నిటికిన్నీ అతీతమైన చేతనయొక్క స్పృహమీదనే నిలుపవలసి యుంటుంది. అంతరంగంలోకి దృష్టిని సారిస్తాడు సాధకుడు. అంటే, స్థూలప్రకృతిని దాటి, సూక్ష్మప్రకృతిని దర్శించి, దానిని దాటి అరూప చేతనాస్పృహయొక్క పై పొరలను దాటి, ఆత్మను దర్శిస్తాడు. ఈ దర్శనంలో తాను అనుభవించేది తన వ్యక్తాత్మచేతన విశ్వాత్మచేతనకంటె అభిన్నమైనదన్న సత్యాన్ని. అపుడు సాధకుడు తన ప్రాపంచిక నామరూపాది స్వాభావికతనధిగమించి వీనికి అతీతమైన ఆత్మయే తానని గ్రహిస్తాడు. నిజమైన 'నేను'ను దర్శిస్తాడు. ఇది చరమదశ. సాధకుడు ఈ దశకు చేరుకోవటానికి ఏకాగ్రత ప్రధాన సాధనంగా ఇంతవరకు చెప్పబడినది. కాని ఏకాగ్రతను సాధించటం ఎట్లా? అన్న ప్రశ్నకు సమాధానంగా 19వ సూత్రం చెప్పబడినది.

సూత్రం 19 :- భవప్రత్యయో విదేహప్రకృతిలయానామ్।

What if an aspirant without perfecting non-attachment by practice, aspires to reach higher? He shall reach a state of bodyless godliness, or shall become one with Natural Forces.

హిందువుల దృష్టిలో జీవి ఈ భూమిమీద మాత్రమే మనుగడ కలవాడు కాడు. జీవి లేక జీవుడు అనువాడు అనేక విధాలైన స్థలాలలో అనుభవాన్ని లేక జీవితాన్ని సాగించే అవకాశం ఉన్నది. ఇందులో కొన్ని స్థలాలలోని జీవితం దుఃఖభూయిష్టం కాగా మరికొన్నిట ఆనందమయం. ఈ దుఃఖంలోను, ఆనందంలోనూ అనుభవచ్ఛాయలు వివిధంగా ఉంటాయి. వీటినే హిందువు నరకము, స్వర్గము అని పిలుస్తాడు. అయితే, జీవుడు ఎక్కడగాని శాశ్వతుడు కాడు. ఆయా అనుభవాలు కొంతకాలం మాత్రమే. ఎంత అనుభవం? ఎంత కాలం? అన్న ప్రశ్నలకు సమాధానాలు ఆయా జీవుల కర్మలను బట్టి నిర్ణయం.

అయితే ఈ కర్మ లక్షణం జీవుని ప్రకృతికి కట్టి పడవేయటం. కనుక ఇవన్నీ ప్రాకృతికమైన అనుభవాలే. ప్రకృతికి అతీతం కావాలనుకుంటే ఏకాగ్రతతో కలిపి సాధించవలసినది నిస్సంగము, అంటే, దేనితోగాని, ఎవరితోగాని సంగము లేక కలయిక లేకపోవటం, Non-attachment అన్నది. అనగా, ఇంతవరకు ఏదో ఒక భౌతిక పదార్థంపై గాని లేక పంచభూతాలలో ఒక దానిపై గాని ఏకాగ్రతను సాధించి ప్రకృతి గూఢరూపాన్ని గ్రహించిన సాధకుడు నిస్సంగుడై ప్రకృతిని అధిగమించవలసినవాడవుతాడు. లేదా, ప్రకృతిలోనే ఆగిపోయి, మానవుడుగా, రాక్షసుడుగా, దేవతలలో ఒకడుగా, చెట్టుగా, పిట్టగా, జంతువుగా, ఇట్లా అనేక విధాలుగా మళ్ళీ మళ్ళీ జన్మిస్తూ ప్రకృతి వలయంలోనే శృంఖలాబద్ధుడై ఉండిపోతాడు. ✦ .... (సశేషం)



శ్రీ బెల్లంకొండరామరాయ కవివిరచిత

దినకరవ్యాఖ్యసహిత వేదాన్తముక్తావల్యంతర్గతా

'కేనోపనిషత్'

శ్లో॥ యశ్చిత్తేన్ద్రియమారుతేరణకరో నేత్రస్య నేత్రం చ తం
శ్రోత్రశ్రోత్రమిమం హృదోఽపి హృదయం వాచశ్చ వాచమ్పరమ్ ।
ప్రాణప్రాణమిహాధిగత్య కుశలా ఆత్మానమస్తైషణా
స్త్యక్త్వేమాం తనుమాప్నువన్తి పరమం విష్ణోః పదం శాశ్వతమ్ ॥ 7

వ్యా : అథ కేనోపనిషద్వ్యాఖ్యాయతే. సగుణబ్రహ్మవిద ఈశ్వరప్రాప్తిరభిహితా. అథ బ్రహ్మాత్మవిదో విదేహకైవల్యం భవతీతి వదన్ – తస్య తత్త్వం తత్జ్ఞానస్య ప్రధానమఙ్గం చ దర్శయతి. య ఇతి – యః చిత్తేన్ద్రియమారుతేరణకరః చిత్తస్యేన్ద్రియాణాం చక్షురాదీనాం మారుతస్య ప్రాణవాయోశ్చ ఈరణకరః ప్రేరకః. తం నేత్రస్య చ చక్షుషోపి నేత్రం చక్షుః శ్రోత్రశ్రోత్రం శ్రోత్రస్యాపి శ్రోత్రం హృదో మనసోపి హృదయం మనః. యద్వా బుద్ధేరపి బుద్ధిం వాచశ్చ వాచోపి వాచం ప్రాణప్రాణం ప్రాణస్యాపి ప్రాణం పరమిమమాత్మానం కుశలా విద్వాంసః ఇహాస్మిన్నేవ జన్మని అత్రైవ దేహే ఇతివా. అధిగత్య ప్రాప్య సాక్షాత్కృత్యేతి యావత్ అత ఏవ అస్తైషణాః త్యక్తసర్వకామాః రసోప్యస్య పరం దృష్ట్వా నివర్తత ఇతి గీతావచనాదితి భావః. యద్వా కుశలా అస్తైషణాస్సన్త ఆత్మానమధిగత్యేత్యన్వయః. నిష్కామస్య సన్న్యాసిన ఏవాత్మజిజ్ఞాసాధికారాదితి. ఇమాం ప్రకృతాం తనుం త్యక్త్వా ప్రారబ్ధవసానే ఇతి భావః. పరమం శాశ్వతం విష్ణోః పరమాత్మనః పదం స్వరూపం ప్రాప్నువన్తి – బ్రహ్మసాయుజ్యం లభన్త ఇత్యర్థః. అనేన సర్వకామత్యాగః ప్రధానాఙ్గం జ్ఞానస్యేతి సిద్ధమ్. స ఏవ జ్ఞానినో లిఙ్గం చ. భావినో మోక్షస్యాపి స ఏవ సూచకః. యదా సర్వే ప్రముచ్యన్తే కామా యే స్య హృదిశ్రితా ఇతి శ్రుతేః. ఆత్మనస్తత్త్వం చోక్తం చిత్తేన్ద్రియమారుతేరణకరత్వం నేత్రాది నేత్రాదిత్వఞ్చ. నను. యది నేత్రాదేర్నామ నేత్రాదికమన్యత్స్యాత్తర్హి తస్యాప్యన్యత్స్యాదిత్యనవస్థా. యది న స్యాత్తర్హి నేత్రస్య నేత్రమిత్యాదివచనమనర్థకమితి చేన్నైష దోషః. నేత్రాదికం తావత్స్వవిషయప్రకాశనసమర్థం దృష్టం తచ్చ తస్య సామర్థ్యమాత్మచైతన్యాభాసరసప్రయుక్తమేవేతి ప్రకృతవాక్యానామర్థ ఇతి జ్ఞానశక్తిమతా

క్రియాశక్తిమతా చ యదాత్మచైతన్యేనానుగృహీతాని భూత్వా నేత్రాదీని రూపాదీన్ జానన్తి వాక్ప్రాణాదీని వచనప్రాణనాది క్రియాః కుర్వన్తి తమాత్మానం విదిత్వా ముచ్యత ఇతి ప్రకరణార్థః. 7

శ్లో॥ చక్షుర్నాఇ్చతి యత్ర వాగపి మనోజ్ఞాతాద్యదన్యత్తథాఽ
జ్ఞాతాద్యన్న గిరోదితం సముదితా వాణీ చ యేన స్వయమ్ ।
బుద్ధ్యా యన్న మతం చ యేన తు మతా బుద్ధిశ్చవశ్చక్షుషీ
యజ్జానాతి న యద్యతోఽనితి మరుత్తద్బ్రహ్మనోపాసితమ్ ॥ 8

వ్యా : ఏవం చక్షురాదేశ్చక్షురాదిత్వాదాత్మనః. యత్రాత్మని చక్షుర్నాఇ్చతి న ప్రసరతి చక్షురగ్రాహ్య ఇత్యేతత్. వాగపి నాఇ్చతి వాచాఽవాచ్య ఇతి యావత్. మనశ్చ నాఇ్చతి మనసాఽమన్తవ్య ఇత్యేతత్. యద్బ్రహ్మ జ్ఞాతాదన్యత్. మన ఇన్ద్రియవిషయం హి వస్తుజ్ఞాతమిత్యుచ్యతే. తథా యత్. అజ్ఞాతాదప్యన్యదేవ. జ్ఞాత్రాత్మభూతత్వాత్ – యద్ధిరానోదితముదితం న భవతి. యేన చ వాణీ స్వయం సముదితా భవతి. యద్బుద్ధ్యా న మతం న బుద్ధం యేన చ బుద్ధిరేవమతాబుద్ధా. యత్ శ్రవశ్చక్షుషీ జానాతి. శ్రవశ్చక్షుషీ తు యన్న జానీత ఇతి విపరిణామః. మరుత్ప్రాణో యతో యస్మాద్ధేతోరనితి ప్రాణితి. తత్ బ్రహ్మ భవతి. ఉపాసితన్తు బ్రహ్మ న భవతి. ఉపాసితస్యేన్ద్రియహృదయవిషయత్వాద్బ్రహ్మణశ్చ తదవిషయత్వాత్. తస్మాదుపాసకస్యాత్మైవ బ్రహ్మేతి పరమార్థః. 8

శ్లో॥ వేదానాం బృహదిత్యవైతి మనసా యో వేద దభ్రం సత–
న్నో వేదాస్మి న వేద నేతి మనుతే యో వేద సమ్యక్సతత్ ।
విజ్ఞాతం త్వవిజానతాం బృహదవిజ్ఞాతం పునర్జానతాం
జ్ఞాతం మే ప్రతిబోధమేతదితి తన్మత్వాఽ మృతం విన్దతే ॥ 9

వ్యా : న కేవలం యదుపాసితం తద్బ్రహ్మ న భవతీత్యేవ కిన్తు యద్విదితం తదపి బ్రహ్మ న భవత్యేవేత్యాహ వేదేతి – యః మనసా అహం బృహద్బ్రహ్మవేద వేద్మీతి అవైతి మన్యతే సతద్బ్రహ్మ దభ్రమల్పమేవ వేద. యః పునః అస్మి అహం బ్రహ్మ వేదేతి నో మనుతే. న వేదేత్యపి న మనుతే సతత్సమ్యగ్వేద. అహం బ్రహ్మవేదేతి యో మన్యతే స న బ్రహ్మవిత్. అజ్ఞేయత్వా ద్బ్రహ్మణః. యస్తహం బ్రహ్మేత్యేవ వేద. న త్వహం బ్రహ్మ జానామీతి. న జానామీతి వా. మన్యతే. స విద్వాన్బ్రహ్మవిత్. జ్ఞాతు ర్బ్రహ్మవిద ఏవ బ్రహ్మత్వాదితి భావః. బృహద్బ్రహ్మ. అవిజానతాన్తు విజ్ఞాతం జానతాం పునరవిజ్ఞాతమ్. అవిజాననన్తో సమ్యగ్దర్శినః. తేషాం విజ్ఞాతమస్మాభిర్బ్రహ్మేతి మతిర్భవతీతి కృత్వా విజ్ఞాతమవిజానతా మిత్యుక్తమ్. సమ్యగ్దర్శినస్తు బ్రహ్మణ్యారోపితా బుద్ధ్యాద్యుపాధయ ఏవాస్మాభిర్జ్ఞాయన్తే నతు బ్రహ్మేతి మన్యన్త ఇతి కృత్వా జానతామవిజ్ఞాతమిత్యుక్తమ్. లోకే శుక్త్యాది తత్త్వం విజానతా.

మధ్యస్తరూప్యాదికమవిజ్ఞాతం భవతి అజానతామేవ తు అధ్యస్తం విజ్ఞాతం భవతీతి ప్రసిద్ధమ్. తద్వత్. బ్రహ్మణి జ్ఞేయత్వస్యాధ్యస్తత్వాదేవ తత్త్వవిదో న జ్ఞాతం బ్రహ్మ పశ్యన్తీత్యర్థః. జ్ఞాతురాత్మన ఏవ బ్రహ్మత్వాద్బ్రహ్మణి న జ్ఞాతత్వసమ్భవః జ్ఞాతృత్వ జ్ఞాతత్వయో స్సామానాధికరణ్యా యోగాదితి భావః. తదేతద్బ్రహ్మ మే ప్రతిబోధం బోధే బోధేజ్ఞాతమితి మత్వా విద్వానితి శేషః అమృతం బ్రహ్మవిన్దతే ప్రాప్నోతి. బోధో బుద్ధివృత్తిః. యదాయదా అహం బ్రహ్మాస్మీత్యఖణ్డాకారాబుద్ధివృత్తిర్జాయతే తదాతదా బ్రహ్మాత్మసాక్షాత్కారో జాయతే విదుషః. ఏవంసతి ప్రతిబోధం మయా బ్రహ్మ విదితమేవేతి మన్యతే విద్వాన్. తద్వేదనాచ్చ ముక్తో భవతీత్యర్థః. నను. యో బ్రహ్మ మయా విదితమితి మన్యతే స మూఢ ఏవేత్యుక్తం ప్రాగిహ తు విపర్యయేణేతి కథం వ్యాఘాతపరిహార ఇతిచేదుచ్యతే. ఫలవ్యాప్తత్వలక్షణ జ్ఞాతత్వాభావేపి బుద్ధివృత్తివ్యాప్తత్వలక్షణజ్ఞానత్వమస్త్యేవ బ్రహ్మణీతి – యేన ఫలవ్యాప్తత్వలక్షణం. జ్ఞాతత్వం బ్రహ్మణి దృశ్యతే స ఏవమూఢః. అవిద్యమానత్వా త్తస్య బ్రహ్మణీతి. ఏతేన అహం బ్రహ్మాస్మీతి శ్రవణాదినా జ్ఞాత్వా య స్సమాధావాత్మానమ్పశ్యతి స విద్వాన్ముచ్యత ఇతి సిద్ధమ్ – యద్వా. మే ప్రతిబోధం జ్ఞాతమిత్యస్య మామక సర్వబుద్ధివృత్తిసాక్షీత్యర్థః. యద్వా ప్రతిబోధం జ్ఞానం సర్వబుద్ధివృత్తిసాక్షి తదేత ద్బ్రహ్మ మే స్వరూపమితి శేషః ఇతిమత్వేత్యన్వయః. జ్ఞాతమితి కర్తరి క్తః. అథవా జ్ఞాతమితి భావే క్తః. జ్ఞానమిత్యర్థః. ప్రతిబోధమనుస్యూతం జ్ఞానం బ్రహ్మేతి యావత్. 9

శ్లో॥ జానాత్యేతదిహైవ యోఽస్తి స సదా బ్రహ్మాత్మనా సర్వతో
నో జానాతి తు యో వినాశమయతే భూయాంసమజ్ఞ స్స నా ।
జ్ఞాత్వైవం కుశలా విచిన్త్య పరమం భూతేషు భూతేషు త
ద్బ్రహ్మాస్మ్యేకమితి ప్రపద్య పరిహాయాజ్ఞం భజన్తేఽమృతమ్ ॥ 10

వ్యా : బ్రహ్మజ్ఞానాన్న కేవలం బ్రహ్మభావః కిన్తు తదభావప్రయుక్తవినాశా భావోపీత్యాహ. జానాతీతి – యః ఇహైవ మనుష్యజన్మన్యేవ. ఏతద్బ్రహ్మ జానాతి స సదాపి సర్వత స్సర్వత్రాపి బ్రహ్మాత్మ నాఽస్తి విద్యతే. న కదాచిదపి తస్యాసత్త్వమిత్యర్థః. యస్తు ఏతన్నో జానాతి సః అజ్ఞః – నా – మనుష్యః. భూయాంసం వినాశం – నరకపాతాదిలక్షణమయతే – ప్రాప్నోతి. కుశలా ఏవం జ్ఞాత్వా. భూతేషు భూతేషు సర్వత్రాపి తత్పరమం బ్రహ్మ విచిన్త్య ధ్యాత్వా తదేకం బ్రహ్మాహమస్మీతి ప్రపద్య అజ్ఞం పరిహాయ త్యక్త్వా అమృతం బ్రహ్మ భజన్తే. 10

శ్లో॥ యస్యానుగ్రహతో విజిగ్యురసురానిన్ద్రాదయో దేవతాః
శక్నోతి స్మ తృణం న దగ్ధుమనలః క్షేప్తుం చ నైవానిలః ।
యస్యానుగ్రహవర్జనాదధిగతం దేవైరుమాభాషితా–
ద్యక్షాకారధరం చ యల్లసతి తద్విద్యోతనం విద్యుతామ్ ॥ 11

వ్యా : యదుక్తం బ్రహ్మణోఽస్తిత్వాధిగమద్వారం రవిమరుద్వహ్నోదిచేష్టా దధదితి తదేవ స్ఫుటయతి. యస్యేతి. ఇన్ద్రాదయో, దేవతా యస్యానుగ్రహత ఏవాసురాన్విజిగ్యుః – జితవన్తః. యస్యానుగ్రహవర్జనాదనలః తృణమపి దగ్ధుం న శక్నోతి స్మ నాశకత్. అనిలశ్చ తృణమపి క్షేప్తుం నైవ శక్నోతి స్మ. యక్షాకారధరం చ యత్ దేవైరిన్ద్రాదిభిః ఉమాభాషితా త్పార్వతీవాక్యాదధిగతం – జ్ఞాతమాసీత్. విద్యుతామపి విద్యోతనం భాసనం తద్బ్రహ్మ లసతి. తస్మాదగ్న్యాదీనాం దాహాది సామర్థ్యప్రదం బ్రహ్మ నాస్తీతి వక్తుం న శక్యత ఇత్యభిప్రాయః. 11

శ్లో॥ విద్యుద్వచ్చ నిమేషవద్ద్రుతతరం యద్భాసతే వ్యజ్యతే
సఙ్కల్పస్మరణాదివృత్తినిచయైస్స్వాన్తస్య శాన్తాశయాః ।
తద్ధ్యాయన్తి వనం జనైరితి సదా సంసేవనీయన్తు యే
ప్రత్యగ్భూతమమూన్ సమాని విబుధాన్భూతాని వాఞ్ఛన్తి తాన్ ॥ 12

వ్యా : బ్రహ్మణోఽస్తిత్వాధిగమాయ ద్వారాన్తరం వదన్ తద్ధ్యానఫలం దర్శయతి. విద్యుద్వదితి యద్బ్రహ్మ విద్యుద్వత్. నిమేషవచ్చ ద్రుతతరం భాసతే – సకృత్స్ఫురతీత్యర్థః. స్వాన్తస్య సఙ్కల్పస్మరణాది వృత్తినిచయై ర్య ద్వ్యజ్యతే. అచేతనస్య మనస స్సఙ్కల్పాదికం హి చేతనానుగ్రహకృతమ్. శాన్తాశయా యే జనైస్సదా సమ్యక్ సేవనీయం ప్రత్యగ్భూతం తత్. వనమితి ధ్యాయన్తి. తానమూన్విబుధాన్. సమాని సర్వాణి భూతాని వాఞ్ఛన్తి అభిష్టానీతి శేషః. యద్వా, భూతాని ప్రాణినః సమాని సర్వాణి వాఞ్ఛితానీతి భావః. వాఞ్ఛన్తి యాచన్తే. బ్రహ్మాత్మవిద ఆశ్రితాభీష్టపూరణచణత్వాదితి భావః. 12

శ్లో॥ స్వాధ్యాయశ్చ శమోదమశ్చుచితపః కర్మాపి సత్యం గురౌ
దేవే భక్తిరమానితా చ ఋజుతాహింసా క్షమా హ్రీర్ధృతిః ।
యస్యైతాని తు సాధనాని పురుషస్స క్షీణపాపోఽయతే
విద్యాం వేద చ యస్త్విమాం సుఖమయే బ్రహ్మణ్యయం తిష్ఠతి ॥ 13

వ్యా : సమ్ప్రతి జ్ఞానసాధనాని దర్శయతి – స్వాధ్యాయ ఇతి – యస్య స్వాధ్యాయో వేదాధ్యయనమర్థావబోధపూర్వకం శమోఽన్తరిన్ద్రియనిగ్రహః దమో బహిరిన్ద్రియనిగ్రహః శుచి శుద్ధం స్వస్య పరస్య వా అపీడకమిత్యేతత్, తపః కర్మ విహితం సత్యం యథార్థభాషిత్వం గురౌ దేవే చ భక్తిః ప్రీతిః అమానితా మానా భావః. ఋజుతా అకౌటిల్యమహింసా భూతద్రోహచిన్తనం క్షమా శీతోష్ణాది ద్వన్ద్వసహిష్ణుత్వం హ్రీర్లజ్జా ధృతిర్ధైర్య మిత్యేతాని సాధనాని సన్తి. సః క్షీణపాపః పురుషః విద్యామయతే – ప్రాప్నోతి యస్త్విమాం విద్యాం బ్రహ్మజ్ఞానం వేద ప్రాప్తవాన్ సోఽయం విద్వాన్ సుఖమయే ఆనన్దరూపే బ్రహ్మణ్యేవ తిష్ఠత్యేవ న తతః పునరావర్తతే. 13

ఇతి కేనోపనిషద్వ్యాఖ్యాతా. ఓం శాంతిశ్శాంతిశ్శాంతిః. ✦

శ్రీలక్ష్మీనృసింహ పరబ్రహ్మణే నమః

శ్రీవరాహనరసింహస్వామి అవతారము - విశేషములు

(7) – ఏ.ఎస్. ప్రసాద్, గుంటూరు.

శ్రీ వరాహస్వామివారి విశేషాలు :

శ్రీవరాహస్వామివారి అవతారము మూడుసార్లు వచ్చినట్లు పురాణాలు చెపుతున్నాయి. అవి : 1) ఆది / యజ్ఞ వరాహము; 2) శ్వేత / భూ వరాహము; 3) మహా వరాహము.

విష్ణుధర్మోత్తర పురాణము కూడా ఈ మూడు వరాహమూర్తులను పేర్కొంటుంది. మొదటిది యజ్ఞవరాహస్వామి. హిరణ్యాక్షునితో శ్రీవరాహస్వామి యుద్ధం చేసేటప్పుడు అతను ప్రయోగించిన అస్త్రములకు శ్రీ స్వామివారి రోమములు రాలి భూమిపై పడి, పవిత్రమైన దర్భలుగా మారినవట. అలాగే యుద్ధ శ్రమ వలన శ్రీ స్వామివారి చెమట బిందువులు రాలి నువ్వులుగా మారినవట. ఈ దర్భలు నువ్వులు శుభ, అశుభ కార్యములకు భూలోకంలో వాడుతారు. యజ్ఞకలాపములో వాడే దర్భలు శ్రీస్వామివారి నుండి ఉద్భవించినవి కావడం వల్ల ఆయన యజ్ఞవరాహుడయ్యాడని చెబుతారు. శ్రీవరాహస్వామివారి దేహముపై దేవతలు యజ్ఞము చేసినట్లు ఒక కథ వున్నది. దీని ప్రకారము కూడ ఆయన యజ్ఞవరాహుడయ్యాడు. వరాహావతారానికి జ్ఞానప్రోతి అనే పేరు ఉన్నది. ఇక్కడ ప్రోతి అంటే వరాహమనే అర్థము.

భవిష్య పురాణం ప్రకారము శ్రీవరాహస్వామి స్వాయంభువమన్వంతరములోనూ, శ్రీనరసింహస్వామి స్వారోచిష మన్వంతరములోనూ అవతరించాడు. అయితే దేవీభాగవతము వైవస్వతమన్వంతరము యొక్క నాల్గవ మహాయుగములో నరసింహావతారం వచ్చిందని చెబుతుంది.

ఇవే కాకుండా నరవరాహమనే మరో రూపాన్ని కూడా విష్ణుధర్మోత్తర పురాణము పేర్కొంటుంది. అంటే ఇది శ్రీనరసింహస్వామి వలె నరజంతు మిశ్రమరూపము. నరసింహుడు నర, సింహరూపాల మిళితమైతే, నరవరాహము నర, వరాహ రూపాల మిళితమన్నమాట. ఇదే హిరణ్యాక్షుని సంహరించిన మూర్తి. కానీ భాగవతములో ఈ నరవరాహమూర్తి యొక్క ప్రసక్తి లేదు. ఈ నరవరాహుడు మహర్లోకంలోనూ నరసింహస్వామి జనలోకంలోనూ వుంటారు.

కొన్ని పురాణాలలో నరవరాహ ప్రస్తావన వుంది కానీ ఆ రూప వర్ణన అంతగా

కన్పించదు. అయితే చాలా శిల్పాలలో నరసింహావతారానికి వుండే శరీరమే వరాహస్వామికి కూడా వుండటం మనం గమనించవచ్చు.

వామనుడు బలిని పాతాళానికి త్రొక్కివేసిన తరువాత, రాక్షసులు మరలా భూమిపైకి వచ్చి బ్రాహ్మణులను హింసిస్తూ వుంటే శ్రీమహావిష్ణువు వరాహస్వామి రూపములో వారిని వధించసాగాడు. చివరకు ప్రహ్లాదుడు వచ్చి రాక్షసుల పక్షాన శ్రీహరిని ప్రార్థించగా ఆయన రాక్షసవధ విరమించాడు. ఇక్కడ గమనించాల్సింది ప్రహ్లాదునికి శ్రీవరాహస్వామివారితో గల అనుబంధము.

ఇంకా హిరణ్యకశిపుని కొడుకైన కాలనేమి దేవతల పైకి యుద్ధానికి వెళ్ళగా శ్రీమహావిష్ణువు వరాహరూపములో వచ్చి అతనిని సంహరిస్తాడు (భాగవతము ఈ విషయాన్ని అసలు ప్రస్తావించలేదు). అప్పుడు కూడా ప్రహ్లాదుడే రాక్షసుల పక్షాన శ్రీమన్నారాయణుని ప్రార్థించి రాక్షసవధ ఆపుజేయిస్తాడు. ఈ కాలనేమే కృష్ణావతారములో కంసునిగా పుట్టినట్లు పురాణ కథనం.

విశేషమేమంటే వరాహపురాణం ప్రకారము మత్స్యావతారమే జలధిలో వున్న భూమిని పైకెత్తినట్లు చెపుతుంది. భాగవతము ఆ పనిని వరాహావతారం చేసినట్లు చెబుతుండగా ఆ అవతారం పేరుతో వున్న పురాణం, అదే పనిని వేరొక అవతారము చేసినట్లు చెప్పటం ఇక్కడ గమనార్హం.

గుడ్లను పొదిగి పిల్లలను చేసే దశను దాటి, పిల్లలను కన్న తరువాత పాలిచ్చి పెంచే దశకు వరాహం ఒక సంకేతం.

మత్స్య, కూర్మ, వరాహ, సింహములకు వాలమున్నది. మత్స్య, కూర్మావతారము లకు వాలము జలధిలో చుక్కానిలాగా ఉపయోగపడగా, వరాహమునకు అది అన్యకీటకాలను తోలుకోవటానికి ఉపయోగపడుతుంది. వరాహము భూచరమైనా నీటిపై మక్కువపోక ఏకాస్త నీటి మడుగు కనిపించినా అందులో విహరిస్తుంది.

అథర్వణ వేదము (12-1) లో "వరాహేణ పృథివీ సంవిధానా సూకరాయ విజిహేతే మృగాయ" అన్న ప్రశంస వున్నది. ఇది వరాహావతార సూచకం. దీని అర్థము వరాహరూపుడైన భగవంతుడు పృథ్విని వుద్ధరించాడు అని.

హిరణ్యాక్షుడు భూమిని చాపగా చుట్టి పాతాళములో దాచివుంచాడన్న విషయము భాగవతములోని తృతీయ స్కంధములోని వరాహావతార గాథలో కన్పించదు. కానీ ఈ విషయము ద్వితీయ స్కంధములో గల నారాయణుని లీలావతార ప్రశంసలో పేర్కొనబడినది.

శతపథ బ్రాహ్మణం, కృష్ణ యజుర్వేద తైత్తిరీయ బ్రాహ్మణం ప్రకారము శ్రీమహావిష్ణువే కాకుండా ప్రజాపతి కూడా వరాహావతారం ధరించాడు.

పరమశివుడు జ్యోతిర్లింగ స్వరూపము ధరించినపుడు బ్రహ్మ, విష్ణువులు ఆది, అంతములు కనుగొనటానికి ప్రయత్నించినపుడు శ్రీమహావిష్ణువు ధరించిన రూపము వరాహమే. వెళ్ళింది అడుగు అనగా ఆదిని కనుగొనటానికే. ఇది వరాహతత్వానికి ప్రతీక. భూమిని త్రవ్వే లక్షణము వరాహానికి వుంది.

లక్ష్మీ అమ్మవారి ప్రసక్తి మీన, కూర్మ అవతారాల్లో లేదు. కూర్మావతార కాలంలో సముద్ర మథన సమయంలో ఉద్భవించింది. దేవతలు ఆమెను శ్రీమహావిష్ణువునకు సమర్పించారు. వరాహావతారములో ఆయన దేవేరి భూదేవి. అనగా కూర్మావతార సమయాన విష్ణువుగా లక్ష్మీదేవిని పరిగ్రహించి, వరాహావతారములో భూదేవిని పరిణయమాడినట్లు చెప్పవచ్చు. మళ్ళీ లక్ష్మీదేవి ప్రసక్తి నరసింహావతారములోనే వస్తుంది.

మత్స్య, కూర్మావతారాలలో శ్రీలక్ష్మీదేవి, భూదేవిల ప్రసక్తి లేదుకానీ, ప్రముఖ కూర్మక్షేత్రమైన శ్రీకూర్మంలో అమ్మవారు శ్రీకూర్మనాయకి అనే పేరుతో వుంది. ఆమె మూలవిరాట్టు అయిన శ్రీకూర్మనాథుని పేరుకు అనుబంధముగా ప్రతిష్ఠించిన అమ్మవారు కావచ్చు. వామన, పరశురామ, బుద్ధ అవతారములలో శ్రీమహావిష్ణువు సంసారి కాకపోవటం వలన దేవేరుల ప్రసక్తి లేదు. ఇక రామావతారములోనూ, కృష్ణావతారములోనూ శ్రీలక్ష్మీదేవే దేవేరి.

విష్ణుధర్మోత్తర పురాణము ప్రకారం దశావతారాలలోని మొదటి నాలుగు సద్యోజాత అవతారాలు. అవి అవసరార్థం వచ్చి, వచ్చిన కార్యము పూర్తి కాగానే అంతర్ధానమైనా వాటికి ఆయా పాతాళాలలో శాశ్వత నివాసాలున్నాయి. వాటిలో అట్టడుగు పాతాళము శ్రీవరాహస్వామివారి నివాసము.

శ్రీవరాహస్వామివారి దేవాలయాలు ఎక్కువగా లేవు. శ్రీవరాహస్వామివారి ఆరాధన, ఉపాసన చేసేవారు కూడా అరుదుగానే కన్పిస్తారు. పురాణాలల్లోనూ, సంహితల్లోనూ శ్రీవరాహస్వామివారి విశేషాలు, ప్రార్థనా శ్లోకాలు చాలా కన్పిస్తాయి. అనేక క్షేత్రాలలో వరాహతీర్థాలు నెలకొనియున్నాయి. వరాహజయంతి పండుగ జరుపుకొనే సంప్రదాయం వుంది. సంస్కృతములోనూ, తెలుగులోనూ వరాహపురాణాలు వున్నాయి. వరాహోపనిషత్ కూడా వుంది. రక్షణ కొరకు వరాహకవచం పఠించే సంప్రదాయం వుంది.

ఇన్ని విశేషాలు కలిగిన మహిమాన్వితుడైన శ్రీవరాహనరసింహస్వామివారి దరిజేరి, సేవించి, పూజించి ఆరాధిస్తే ఎంతో ఫలప్రదము. మరెంతో శుభప్రదము. ✦ .... సమాప్తం.

శుభాశీస్సులు : హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ భాగవతుల నరసింహామూర్తి గారు అందించిన రూ. 500/- ఎం.ఓ. అరుణానంద ట్రస్ట్ వారికి అందించటమైనది. శ్రీశ్రీశ్రీ అరుణానందస్వామివారు వారికి శుభాశీస్సులందజేస్తున్నారు. – రామోరా

వేదమంత్రం

– వ్యాఖ్య : రామోరా

చత్వారి వాక్పరిమితా పదాని
తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః ।
గుహా త్రీణి నిహితా నేంగయన్తి
తురీయం వాచో మనుష్యా వదన్తి ॥ *ఋగ్వేదం 1-164-45*

పదవిభాగము : చత్వారి, వాక్పరిమితా, పదాని, తాని, విదుః, బ్రహ్మణాః, యే, మనీషిణః, గుహా, త్రీణి, నిహితా, న, ఇంగయన్తి, తురీయమ్, వాచః, మనుష్యాః, వదన్తి ।

అన్వయము : వాక్పరిమితా పదాని చత్వారి యే బ్రాహ్మణాః మనీషిణః (తే) తాని విదుః । మనుష్యాః గుహా నిహితా త్రీణి న ఇంగయన్తి (తే) తురీయం వాచః వదన్తి ।

మహాభాష్యమ్ : 'చత్వారి వాక్పరిమితా పదాని' చత్వారి పదజాతాని – నామాఖ్యాతోపసర్గ – నిపాతాశ్చ । 'తాని విదుర్బ్రాహ్మణా యే మనీషిణః' – మనస ఈషిణః – మనీషిణః । 'గుహా త్రీణి నిహితా నేంగయన్తి' గుహాయాం త్రీణి నిహితాని నేంగయన్తి – న చేష్టన్తే, న నిమిషన్తీత్యర్థః । 'తురీయం వాచో మనుష్యా వదన్తి ।' తురీయం వా ఏతద్వాచో యన్మనుష్యేషు వర్తతే, చతుర్థమిత్యర్థః । చత్వారి ॥

ప్రతిపదార్థము :

(1) వాక్పరిమితా = వాక్కుయొక్క భేదములగు; పదాని = పదములు (శబ్దములు); చత్వారి = నాలుగు (నామాఖ్యాతోపసర్గనిపాతములు / పరాపశ్యన్తీమధ్యమావైఖరులు); యే = ఎవరు; బ్రాహ్మణాః మనీషిణః = వైయాకరుణులు కలరో; తే = వారు; తాని = ఆ నాలుగు భేదములను; విదుః = సంపూర్ణముగా తెలియగలరు;

(2) మనుష్యాः = వ్యాకరణజ్ఞానములేని సామాన్య మానవులు; గుహా = హృదయ / అజ్ఞానమందు; నిహితా = ఉంచబడిన; త్రీణి = మూడింటిని (వాగ్భేదములను) న+ఇంగయన్తి = తెలియజాలరు; (తే = వారు); తురీయమ్ = నాల్గవ భేదమైన; వాచః = వాక్కును (వైఖరిని మాత్రము); వదన్తి = పలుకుదురు.

తాత్పర్యము : వైయాకరుణులు మాత్రమే నాల్గు విధములగు శబ్దభేదములను సంపూర్ణముగా గ్రహించగలరు. ఇతరులు మాత్రము నాలుగవ భేదమైన వైఖరిని మాత్రమే గ్రహించ సమర్థులగుదురు. మరిన్ని వివరములకు 'మహాభాష్యము' చూడదగును.

సాయణభాష్యము : వాక్ వాచః కృత్స్నాయాः పదాని చత్వారి పరిమితా పరిమితాని। లోకే యా వాగస్తి సా చతుర్విధా విభక్తేత్యర్థః । తాని పదాని బ్రాహ్మణాः వేదవిదः మనీషిణः మనస ఈషిణో మేధావినः విదుः జానన్తి। తేషాం మధ్యే త్రీణి గుహా గుహాయాం నిహితా స్థాపితాని నేంగయన్తి న చేష్టన్తే న ప్రకాశన్తే ఇత్యర్థః । వాచః తురీయం పదం మనుష్యాः అజ్ఞాస్తత్జ్ఞాశ్చ వదన్తి వ్యక్తముచ్చారయన్తి వ్యవహారన్తి। కాని తాని చత్వారి ఇత్యత్ర బహవः స్వస్వమతానురోధేన బహుధా వర్ణయన్తి। సర్వవైదికవాగ్జాలస్య సంగ్రహరూపాः భూరాదయः తిస్రో వ్యాహృతయः ప్రాణవ ఏక ఇతి వేదత్రయసారత్వాత్ తాసాం వ్యాహృతీనామేవ సారసంగ్రహభూతత్వాత్ అకారాద్యాత్మకస్య ప్రణవస్యేతి సప్రణవాసు వ్యాహృతిషు సర్వా వాక్ పరిమితేతి కేచన వేదవాదినో వదన్తి। అపరే వ్యాకరణమతానుసారిణే నామాఖ్యాతోపసర్గ నిపాతభేదేన। **క్రియాప్రధానమాఖ్యాతమ్। ద్రవ్యప్రధానం నామ।** ప్రాగుపసృజ్యతే ఆఖ్యాత **పదస్యేత్యుపసర్గः** ప్రాదిः । ఉచ్చావచేష్వర్థేషు **నిపతనాన్నిపాతः** అపి తు చ ఇత్యాదిः । ఏతేష్వేవ సర్వా వాక్ పరిమితేత్యఖణ్డాయాः కృత్స్నాయా వాచశ్చతుర్ధా వ్యాకృతత్వాత్ । 'వాగ్వై పరాచ్యవ్యాకృతావదత్ తామింద్రో మధ్యతోఽవక్రమ్య వ్యాకరోత్తస్మాదియం వ్యాకృతా వాగుద్యతే' (తై.సం. 6.4.7.3) ఇతి శ్రుతేః। అన్యే తు యాజ్ఞికాः మంత్రాः కల్పో బ్రాహ్మణం చతుర్థీ లౌకికీతి । యాజ్ఞికైः సమాఖ్యాతేఽనుష్ఠేయార్థప్రకాశకో వేదభాగో మన్త్రాः । మన్త్ర విధానప్రతిపాదకో వేదభాగः 'ఇతి మంత్రాः కల్పోఽత ఊర్ధ్వమ్' (తై.ఆ. 1.31.2) ఇత్యాదినోక్తः **కల్పः** । మంత్రతాత్పర్యార్థప్రకాశకో వేదభాగో **బ్రాహ్మణమ్** । భోగవిషయా గామానయ ఇత్యాదిరూపా వ్యవహారికీ । ఏష్వేవ సర్వా వాక్ నియమితేతి యాజ్ఞికాः । ఋగ్యజుఃసామాని చతుర్థీ వ్యవహారికేతి నైరుక్తాः। సర్వాణాం వాగ్వయసాం క్షుద్రసరీసృపస్య చ చతుర్థీ వ్యవహారికీత్యైతిహాసికాः । పశుషు తూణవేషు మృగేష్వాత్మని చేత్యాత్మవాదినः । అపరే మాతృకాः ప్రకారాన్తరేణ ప్రతిపాదయన్తి । పరాపశ్యన్తీ మధ్యమా వైఖరీతి చత్వారీతి । ఏకైవ నాదాత్మికా వాక్ మూలాధారాదుదితా సతీ పరేత్యుచ్యతే । నాదస్య చ సూక్ష్మత్వేన

దుర్నిరూపత్వాత్ సైవ హృదయగామినీ పశ్యన్తీత్యుచ్యతే యోగిభిః ద్రష్టుం శక్యత్వాత్ । సైవ బుద్ధిం గతా వివక్షాం ప్రాప్తా మధ్యమేత్యుచ్యతే । మధ్యే హృదయాఖ్యే ఉదీయమానత్వాత్ మధ్యమాయాః। అథ యథా సైవ వక్త్రే స్థితా తాల్వోష్ఠాదివ్యాపారేణ బహిర్నిర్గచ్ఛతి తదా వైఖరీత్యుచ్యతే । ఏవం చత్వారి వాచః పదాని పరిమితాని । మనీషిణో మనసః స్వామినః స్వాధీనమనస్కా బ్రాహ్మణాః రవాఖ్యస్య శబ్దబ్రహ్మణోఽధిగన్తారో యోగినః పరాది చత్వారి పదాని విదుః జానన్తి । తేషు మధ్యే త్రీణి పరాదీని గుహా నిహితాని హృదయాన్తః వర్తిత్వాత్ । తురీయం తు పదం వైఖరీసంజ్ఞకం మనుష్యాః సర్వే వదన్తి । వ్యాకరణప్రసిద్ధనామాఖ్యాతాది పక్షే మనీషిణో బ్రాహ్మణాః ప్రకృతి ప్రత్యయాది విభాగజ్ఞా వాగ్యోగవిదస్తాని పదాని జానన్తి । అవాగ్యోగవిదః పామరో వాచో వాఙ్మయస్య తురీయం చతుర్థం భాగం వదన్తి వ్యవహరన్తి అర్థప్రకాశనాయ ప్రయుంజతే । అయం మంత్రో నిరుక్తే వ్యాఖ్యాతః సోఽత్రాప్యనుసంధేయః అథాపి బ్రహ్మణం భవతి । సా వై వాక్ సృష్టా చతుర్ధా వ్యభవదేష్వేవ లోకేషు త్రీణి పశుషు తురీయమ్ । యా పృథివ్యాం సాగ్నౌ సా రథంతరే । యాన్తరిక్షే సా వాయౌ సా వామదేవ్యే । యా దివి సాదిత్యే సా బృహతి సా స్తనయిత్నావథ పశుషు తతో యా గతత్యరిచ్యత బ్రాహ్మణేష్వవధుః । తస్మాత్ బ్రాహ్మణా ఉభయీం వాచం వదన్తి యా చ దేవానాం యా చ మనుష్యాణామ్' (నిరు. 13.9) ఇతి. ✦



Lord Ganesh in this image is depicted in a state of calmness, peace and harmony. The various elements in the image symbolize qualities that need to be pursued for the attainment of this state.



శ్రీ పుణ్యానందముని విరచిత

కామకలావిలాసమ్ (6)

వ్యాఖ్య – వెలమకన్ని విశ్వనాథ్, హైదరాబాద్.

వందే గురుపదద్వంద్వం అవాఙ్మానసగోచరమ్ ।
రక్తశుక్ల ప్రభామిశ్రమతర్క్యం త్రైపురం మహాః ॥

శ్రీ పుణ్యానందముని విరచితమైన 'కామకలావిలాసము' పంచదశీమహామంత్రమును మఱియు శ్రీచక్రవివరణను తెలుపును. కించిత్ జటిలమైన విషయము గనుక పాఠకులు దీనిని సునిశిత దృష్టితో అధ్యయనము గావింతురుగాక. – రామోరా

శ్లో॥ ఆద్యా కారణమన్యా కార్యంత్వనయోః యతస్తతో హేతోః ।
సైవేయం న హి భేదస్తాదాత్మ్యం హేతుహేతుమతోరిష్టమ్ ॥ 28

వాచ్యార్థము : ఏ హేతువుచేత ఈ స్థూల సూక్ష్మముల మధ్యను, సూక్ష్మానవనాదాత్మక సూక్ష్మమే కారణముగాను, నవవర్గాత్మక స్థూలమధ్యమ కార్యముగానగుచున్నదో అదేవిధముగా నవనాదాత్మక సూక్ష్మమే నవవర్గాత్మక స్థూలరూప మగుచున్నది. ఈ స్థూల – సూక్ష్మములకు భేదము లేదు. కారణ కార్యములకు అన్యోన్య తాదాత్మ్యత కూడుకున్నది.

లక్ష్యార్థము : పశ్యంతీ మధ్యమా వైఖరీలకు పరాస్వరూపము కారణముగాన ఈ పశ్యంత్యాదులు పరాస్వరూపాలేగాని వాటికి భేదము లేదు.

శ్లో॥ శ ష స హ వర్ణమయం తద్వసుకోణం మధ్యకోణవిస్తారః ।
నవకోణం మధ్య చేత్యస్మిన్ చిద్దీపదీపితే దశకే ॥ 29

వాచ్యార్థము : శ, ష, స, హ వర్ణములు ఎనిమిదితో మధ్యమందున్న యోనిచక్ర కిరణ సముదాయముతో వసుకోణము ఉత్పన్నమయినది. ఆ మధ్యకోణ సహితముగా, నవకోణ మధ్యనున్న బైందవస్థానము, ఈ బిందు త్రికోణ వసుకోణాత్మకమయిన యీ దశకమందు పరంజ్యోతిప్రకాశించుచుండగా ఈ వసుకోణము విరాజిల్లుచున్నది.

లక్ష్యార్థము : మాతృకారూపతేజస్సులో ఎనిమిది కళలు అనగా శ, ష, స, హ, ఫ, బ, భ, మ స్ఫుటములై ఎనిమిది కోణములుగా వికసించినవి, ఈ ఎనిమిది, బిందు, యోనిచక్రములు కలిసి యీ పది వస్తువులును మధ్యనున్న పరమాత్మ రూప చిత్కళయనే దీపముచే

ప్రకాశించుచున్నది. ఒక దీపమువలన దీపాంతరమువలెనె, మధ్యబిందు తేజస్సు వలన వస్తుజాలము ఉత్పన్నమగు చున్నది. దీపము లధికమయిన కొలది తేజస్సును అధికమగుచున్నది.

శ్లో॥ తచ్ఛాయాద్వితయమిదం దశారచక్రద్వయాత్మనా వితతమ్ ।
తటచకవర్గ చతుష్టయవిలసనవిస్పష్టకోణవిస్తారః ॥ 30

వాచ్యార్థము : పూర్వోక్త తేజరాసిమయ ద్వితయం (బిందు – ప్రకాశాంశ, యోనిచక్రం – విమర్శాంశ) దశారయుగ్మముగా విలసిల్లుచున్నది. ఈ ద్వయమున్ను, తటచక అను నాలుగు వర్గలు విలసనయై తట వర్గులు అంతర్దశారముగను, చకవర్గలు బహిర్దశారముగను స్పష్టమైన కోణాకృతి పొందుచున్నవి.

లక్ష్యార్థము : బిందువు ప్రకాశాంశము, త్రికోణము, వసుకోణములు విమర్శాంశములు. ఈ మూడు వస్తువులందున్న ప్రకాశ విమర్శ ద్వితయమయ తేజస్సువలన దశారయుగ్మము ఉత్పన్న మయినది. ప్రకాశాంశ తేజస్సు అంతర్దశారముగను, విమర్శాంశతేజస్సు బహిర్దశారముగను పరిణమించినవి.

శ్లో॥ ఏతచ్చక్రచతుష్కప్రభాసమేతం దశారపరిణామః ।
ఆదిస్వరగణగతచతుర్దశవర్ణమయం చతుర్దశారమిదమ్ ॥ 31

వాచ్యార్థము : మునుపు చెప్పిన నాలుగు చక్రముల కాంతితో కూడిన దశారచక్ర పరిణామము, అకారాదిస్వరములతో 14 అక్షరముల స్వరూపమయిన, ఈ చతుర్దశార చక్రము రూపుదిద్దుకొన్నది.

లక్ష్యార్థము : దశారయుగ్మము, వసుకోణము, త్రికోణము, బిందువు అనే నాలుగు చక్రముల కాంతిపుంజము, దశారచక్ర పరిణామరూపమయిన చతుర్దశార చక్ర ఉత్పన్నమునకు కారణభూతమయినది. అకారాది 14 స్వరములు స్ఫుటరూపములై ఈ చక్రమందు కోణములుగా వికసించినవి.

శ్లో॥ పరయా పశ్యంత్యాపి చ మధ్యమయా స్థూలవర్ణరూపిణ్యా ।
ఏతాభిరేకపంచాశదక్షరాత్మికా వైఖరీ జాతా ॥ 32

వాచ్యార్థము : పరా పశ్యంతి స్థూలమధ్యమ అను ఈ మూడు శక్తుల చేతను, ఏకపంచాశ దక్షరములు స్వరూపముగా గల వైఖరీశక్తి ప్రాదుర్భవించినది.

లక్ష్యార్థము : బిందాది చతుర్దశారపర్యంతము ఉత్పన్నమయిన అయిదు చక్రములు, ప్రథమ చక్రము కారణము, రెండవది కార్యముగా ఉత్పన్నమయినవి. పరా, పశ్యంతీ,

స్థూలమధ్యమలనే శక్తిత్రయములవలన వైఖరీశక్తి ప్రాదుర్భవించినదని, తద్వారా అకారాది క్షకారాంతమయిన ఏకపంచాశత్ అక్షరరాశిమయ సకల వ్యవహారయోగ్యమైన వైఖరీయనే స్ఫుటాక్షరపంక్తి ఉత్పన్నమయి ఈ పంచ చక్రాకారముగా వైఖరీశక్తి ప్రకాశించుచున్నదని అర్థము.

శ్లో॥ కాదిభిరష్టభిరుపచితమష్టదళాబ్జం చ వైఖరీ వర్ణైః ।
స్వరగణసముదితమేతద్వష్టదళాంభోరుహం చ సంచింత్యమ్॥ 33

వాచ్యార్థము : ककారము మొదలయిన ఎనిమిదైన వైఖరీవర్ణుల చేతను, అష్టదళపద్మము కూడుకున్నది. మరియు షోడశస్వరములచేత షోడశదళపద్మము కూడాను భావింపదగినది.

లక్ష్యార్థము : అష్టదళపద్మము, షోడశదళపద్మములను వివరిస్తున్నారు.

శ్లో॥ బిందుత్రయమయతేజఃత్రితయవికారస్థితాని వృత్తాని ।
భూబింబత్రయమేతత్ పశ్యంత్యాది త్రిమాతృవిశ్రాంతిః ॥ 34

వాచ్యార్థము : ఈ చక్రమందున్న మూడు వృత్తములు, రక్త శుక్ల మిశ్రబిందు మయమయిన చంద్ర సూర్యాగ్ని మండలముల తేజస్సుయొక్క పరిణామము ఈ వృత్తత్రయముగానున్నది. ఈ పరిదృశ్యమానమయిన, భూపురత్రయము పశ్యంతీ, మధ్యమా, వైఖరీ శక్తులకు విశ్రమస్థానముగా నున్నది.

లక్ష్యార్థము : కొందరీవృత్తత్రయమును మన్వస్రోపరి, అష్టదళోపరి, షోడశదళోపరి ఉన్న వృత్తత్రయమని, వృత్తములేనిది కమలము ఉత్పన్నము కానేరదని తలంచుచున్నారు. ఈ గ్రంథకర్త షోడశదళోపరి వృత్తత్రయ లేఖనమునే ఇచట వృత్తాని అని వ్యక్తపరిచినారు.

శ్లో॥ క్రమణం పదవిక్షేపః క్రమోదయస్తేన కథ్యతే ద్వేధా ।
ఆవరణం గురుపంక్తిః ద్వయమిదమంబాపదాంబుజప్రసరం ॥ 35

వాచ్యార్థము : పదవిక్షేపమనగా అగణిత గుణాత్మిక అనంతశక్తి జనన సామర్థ్యము. ఆ పదవిక్షేపమునకు క్రమము క్రమోదయము చెప్పబడుచున్నది. ఆవరణశక్తి సముదాయమును, ఓఘత్రయమనే గురుమండలమును, ఈ రెంటిని ఆ త్రిపురసుందరి పాదాంబుజయుగళ విజృంభణగా వర్ణిస్తున్నారు.

లక్ష్యార్థము : ఈ విధముగా శ్రీచక్రమును నిరూపించి ఆ చక్రమందున్న ఆవరణశక్తి బృందమును, గురుమండలమును ఆ పరదేవత శరీరావయవముల పరిమాణ రూపమేయని నిరూపించుచున్నారు. ఆ పరదేవత కరుణవలన అగణిత గుణాత్మికానంతశక్తి జనన

సామర్థ్యము కలుగుతుంది అని చెప్పుచున్నారు.

శ్లో॥ సేయం పరా మహేశీ చక్రాకారేణ పరిణమేత యదా ।
తద్దేహావయవానాం పరిణితిరావరణదేవతాః సర్వాః ॥ 36

వాచ్యార్థము : మునుపు వర్ణించబడిన ఆ ఆదిశక్తి ఏకాలమందు శ్రీచక్రాకారముగా పరిణమించినదో, ఆ కాలమందే ఆమె దేహావయవములయొక్క పరిణామము సమస్త ఆవరణదేవతలుగా అగుచున్నారు.

లక్ష్యార్థము : ఆవరణదేవతల ఆవిర్భావము తెలుపుచు, మరల ఆ పరదేవతకు ఆవరణదేవతలకు అభేదము స్పష్టము చేయుచున్నారు. ఈ విధముగా అఖండాద్వైతసిద్ధాంతమును సర్వసమన్వయము చేయుచున్నారు. ✦ .... (సశేషం)

పీఠిత్ స్పందన

సంపాదకమహోదయా రావిమోహనరాయా,

భవదీయ గౌరవసంపాదకత్వంలో "ఆత్మజ్యోతి" ఒక విశిష్ట తాత్త్విక మాసపత్రికగ ప్రకాశమానం. తద్విషయ వైవిధ్యం, నియమపూర్వక బహిర్గమనం ప్రశంసనీయం. రచయితల రచనలూ పఠనీయం. ప్రతిమాసం సంపాదకీయ రచన పత్రికశోభను ఇనుమడింపచేస్తుందని నా మనవి.

డా॥ ఎ.కోటేశ్వరరావు,
ఫోన్ : 040 23057325

పోస్టుద్వారా 'ఆత్మజ్యోతి' మాసపత్రికను ఏకారణం చేతనయినా అందుకోని యెడల Web address ద్వారా దర్శించగలరు. – రామోరా



వేమనశతకము - యోగరహస్యము

(3)

-డా॥ వై.భానుభవాని, గుంటూరు.

మాటలాడు టొకటి, మనసులో నొక్కటి
ఒడలి గుణమువేరె, యోజవేరె
ఎట్లు గల్గు ముక్తి ఈలాగు తానుండ
విశ్వదాభిరామ వినుర వేమ.

వేమన పద్యాలలో పదేపదే కన్పించిన 'చిత్తశుద్ధి' అనే పదానికి ఈ పద్యమొక చక్కని వివరణ. సరైన నిర్వచనము, సూటియైన సమాధానము. "లోపల ఒకటి, బయట వేరొకటి" అనడం లోక సాధారణము. అనగా మనసులో ఆలోచనను దాచిపెట్టి సమయానుసారముగా ఏదో ఒకటి మాట్లాడటం అన్నమాట. కల్లబొల్లి కబుర్లు, అర్థం లేని వాగ్దానాలు, లేనిపోని భేషజాలు, కుట్రలతో కూడిన జీవిత విధానాలు మొదలైనవన్నీ పై పద్యములోని మొదటి పాదముతో ముడిపడిన అంశాలే. కాని నీతి, నిజాయితీ గల వ్యక్తులు ఆ విధంగా ప్రవర్తించరు. ప్రవర్తించకూడదు – సామాజిక జీవితములోనేమి, ఆధ్యాత్మిక అంశాలలోనేమి సూటిగా ఉండటం చాల అవసరము. ఇదే కొంచెము పై స్థాయిలో చెప్పాలంటే త్రికరణశుద్ధి. త్రికరణములు అనగా మనోవాక్కాయ కర్మలు. మనసు, మాట, చేత అను మూడును త్రికరణములైనప్పుడు ఆలోచనల్లో లేదా అంతరంగంలో ఏదైతే ఉన్నదో దానినే చెప్పటం, చెప్పిన దానినే ఆచరణలో పెట్టడము త్రికరణశుద్ధి అవుతుంది. ఋజువర్తన గలవారు, సాత్వికులు, ఆత్మార్పణ బుద్ధిగల తాత్వికులు, యోగులు, భక్తులు ఈ విధముగానే ప్రవర్తిస్తారు. ఇటువంటి స్వచ్ఛమైన మనస్సు, ఆలోచన, నడత, ఆచరణ గలవారికి మాత్రమే ముక్తి లభిస్తుందని వేమన అభిప్రాయము. అదే విషయమిచట స్పష్టమగుచున్నది. శారీరకమైన లక్షణము, అభివ్యక్తీకరణ మొదలైన అంశములు, ఆలోచనలకు భిన్నముగా (కృత్రిమముగా) ఉన్నప్పుడు మోక్షము రాదని సారాంశము. 'ముక్తి' అనగా భవబంధముల నుండి విముక్తి అనియే కదా అర్థము. కేవలము పూజలు, బాహ్యాడంబరములు, ఆచరణ శుద్ధిలేని చదువులు, ఉపన్యాసములు, పాండిత్యము, తపస్సు మొదలైనవన్నీ వ్యర్థములేనని స్పష్టము. ఇక్కడ కూడా ప్రతి పనిలోను 'చిత్తశుద్ధి' అవసరమని వేమన స్పష్టము చేసి ఆచరణ యోగ్యమైన యోగస్థాయిని సామాన్యులకు చేర్చి బోధించి గొప్ప గురువు అయ్యాడు.

గురువు అనగా నెవరు? ఉపదేశకుడు, బోధకుడు, పెద్దవాడు, తండ్రి మొదలైన

అర్థములు అందరికీ సుపరిచితములే. కాని ఆ గురువు ఎలా ఉండాలి అన్నది ముఖ్యాంశము. గొప్ప మార్గదర్శకుడుగా ఉండాలి. ద్రష్ట మరియు స్రష్టగా తన శిష్యులను తీర్చిదిద్దగల ఔన్నత్యము, స్వచ్ఛమైన ప్రేమ భావము, కర్తవ్యనిష్ఠ, మనోనిగ్రహము కలిగి ఉండాలి. అంతేగాని తనను తాను చక్కదిద్దుకొనలేనివాడు ఇతరుల నెట్లా తీర్చిదిద్దగలడు. లేనప్పుడు ఉపయోగమేమిటి? ఆధ్యాత్మిక గురువు కావచ్చు, కేవల విద్యాబోధకుడు గావచ్చు. ముందు స్వచ్ఛమైన మనస్సు, అంకితభావము పెంపొందించుకోవాలి. ముఖ్యముగా ఈనాటి సమాజములో శాస్త్ర సాంకేతిక విద్యలు రాశిలో వాసిలో రాణిస్తూ ఉన్నప్పటికిని, వ్యక్తిత్వాన్ని, మానసిక పరిపక్వతను కలిగించే గురువులు అరుదుగా ఉండటం వలన, అవకాశాలు తగ్గి పోవటం వలన మానవీయ విలువలు, సాంస్కృతిక విలువలు దిగజారుతున్న విషయాన్ని మనం గమనించవచ్చు. ఈ విషయమే వేమన పద్యాలలో ఒక చక్కని పద్యముగా మారి గురువుల స్థానాన్ని గుర్తు చేస్తున్నది.

అన్నిదానముల ను అన్నదానమె గొప్ప
కన్నతల్లి కంటె ఘనము లేదు
ఎన్నగురుని కన్న నెక్కుడులేరయా
విశ్వదాభిరామ వినుర వేమ.

ఒక ప్రాణి బ్రతకాలంటే ఆధారం తిండి. మన ప్రాంతములో అన్నము ప్రాణం నిలబెట్టటం లేదా నిలబెట్టుకోవడం మొదటి ప్రాధాన్యంతో కూడిన అంశం. ప్రాణమున్నప్పుడే కదా దేహచైతన్యం. ఆ చైతన్యం ఉంటేనే గదా కర్మాచరణ. అందువలన దానాలలో అన్నదానానికి ప్రథమస్థానమిచ్చాడు. అన్నం అనే దానికి ఆహారమని శాస్త్రసామాన్యార్థం. "శరీరమాద్యం ఖలు ధర్మసాధన"మని గదా ఆర్యోక్తి. మరి ఆ శరీరం రూపుదిద్దుకొని జన్మను పొందటానికి, జన్మించిన శిశువుకు పోషణ, రక్షణ అందించటానికి కారణం తల్లి. ఆ బిడ్డ శారీరక పెరుగుదలతోపాటు, మానసిక పరిపక్వత, మంచి, చెడు విచక్షణ, వివేకం మొదలైనవన్నీ ముందుగా తల్లి పెంపకంలోనే అబ్బుతాయి. తల్లి స్థానం వ్యక్తికి, కుంటుంబానికి జాతి అభివృద్ధికి, జాతి గౌరవానికి దోహదం చేస్తుందన్నది నిర్వివాదాంశం. రెండవ పాదంలో వేమన దానిని గుర్తుచేశాడు. చివరగా మనిషిని మనిషిగా నిలబెట్టటంలో గురుదేవుల పాత్రను గుర్తుచేస్తూ మూడవ పాదాన్ని ముగించాడు. ఈ విధంగా అనల్పమైన, శక్తివంతమైన ఎన్నో విషయాలను వేమన సున్నితంగా సులభంగా చెప్పిన తీరు అమోఘం. వేమన కూడ తను చెప్పిన సిద్ధాంతాల్ని ఆచరించి చూపిన నిశ్శబ్దమార్గగామియైన గురువే.

అన్నమిడుటకన్న అధికదానంబుల
నెన్ని చేయనేమి, యెన్నబోరు
అన్నమెన్న జీవనాధారమగునయా
విశ్వదాభిరామ వినుర వేమ.

అని మరొక్క మారు ఆహారము యొక్క ప్రాధాన్యాన్ని, అవసరాన్ని, అన్నదానపు గొప్పతనాన్ని వేమన నొక్కి చెప్పాడు. ఇటువంటి సామాజిక సేవా దృష్టి, దయాదృష్టి, అవసరానవసర విచక్షణ వేమనను మహాకవిగా సాహితీలోకంలో నిలబెట్టినవి.

మరొక విషయం ఏమంటే చేసేదానం ఎలా చేయాలి. మనస్ఫూర్తిగా అనేది అందరూ చెప్పే సమాధానమే. దీనివల్ల ఏమి కలుగుతుంది? అంటే పుణ్యము, పురుషార్థము, సంతోషము, సంతృప్తి మొదలైనవన్నీ. దానము తీసికొన్నవాడికి కలిగే దొకరకమైన ఆనందమైతే ఇచ్చిన వారికి కలిగేది మరొకరకమైన ఆనందం. అందుకే సంకోచించకుండా, ఇహలోక సంబంధమైన సిరిసంపదలేవీ మనవి కావు అనే విషయాన్ని గుర్తించి, మరీ దానము చేయాలని వేమన అభిప్రాయం. ఏదీ నాదికాదు అనుకోవడం అంటే అహంకార, వికారాలను దూరం చేసికోవడమే కదా. అంతా భగవంతుని సొంతమే. గ్రహగమనాలు మన జీవన మార్గానికి (అనగా మనం మనంగా ఉంటూనే భగవంతుని చెందడానికి) స్ఫూర్తిగా లీలలో అంతర్భాగమేనని, మనం కేవల సాధనాల వంటి వారమేనని నమ్మగల్గినపుడు సంపత్సంబంధమైన లంపటం మనస్సును తాకదు. అటువంటిదే నిజమైన దానము. నిజమైన ధర్మాచరణ. ఏదేని యొక ప్రయోజనమును గాని, ఇష్టాయిష్టములనుబట్టిగాని చేయు దానము నూటికి నూరు పాళ్ళుగా ధర్మాచరణ గానేరదు. అదే విషయాన్ని వేమన క్రింది విధంగా చెప్పాడు.

అరయ నాస్తియనక, యడ్డుమాటాడక
తట్టుపడక, మదిని దన్నుకొనక
తనది కాదనుకొని తాబెట్టునదె పెట్టు
విశ్వదాభిరామ వినుర వేమ.

మన పురాణాలు, ఉపనిషత్తులు దానశీలుర గురించి అనేక ఆఖ్యానాలను వాకొన్నాయి. ప్రతి ఒక్కరు పైన చెప్పిన లక్షణాలతో దానం చేసిన వారే కన్పిస్తారు. భాగవతంలో కూడా **రంతిదేవుని కథ,** వామనుని కథ మొదలైనవి ఇటువంటివే. ఈ ఒక్క పద్యమే అటువంటి ఉపనిషత్సారాన్ని అందించగల మహాకావ్యమంత గొప్పదిగా కన్పిస్తున్నది. ఇది గుర్తించిన మానవునికి ఏ తాపత్రయాలు దరిచేరవు. ఈ జన్మ, జీవితం భగవద్దత్తాలు.

సిరి సంపదలు, కీర్తి ప్రతిష్ఠలు, మంచి చెడు సమస్తం ఆ భగవంతుడిచ్చినవే. అలౌకిక శక్తి గల్గిన ఆ భగవత్తత్వమే ఈ ప్రకృతికి, సృష్టి, స్థితి లయాలకు కారణమైనపుడు ఏది మాత్రం మన సొంత మని చెప్పగలం. కాని లౌకిక జీవితం గడుపుతున్నందువల్ల తనది, తాను అనే భావం జీవితం పట్ల సానుకూల దృక్పథాన్ని కల్గించడానికి అవసరమే. కాని అది శాశ్వతం కాదు. ఇది మాయావృతమైన జీవనం. భగవంతుడు నిత్యుడు. శాశ్వతుడు. ఆత్మలో ఎఱుకను పొందడం అవసరమని మానవుడు గుర్తించినాడు కోరికలు దుఃఖాలు, ఇతర ప్రతికూలతలు మానవ జీవితాన్ని అతలాకుతలం చేయజాలవు, **తామరాకు మీద నీటి బొట్టు లాగా జీవించ గలవారే ధన్యులు.** క్రింది పద్యం అక్షర లక్షల విలువైనది.

తనువదెవరి సొమ్ము తనదని పోషింప
ద్రవ్యమెవరి సొమ్ము దాచుకొనగ
ప్రాణమెవరి సొమ్ము పారి పోవక నిల్ప
విశ్వదాభిరామ వినుర వేమ.

ఈ శరీరాన్ని ఎంత గొప్పగా, అభిమానంగా పెంచి పోషించినా అది శాశ్వతము కాదు. ఏదో ఒకరోజు వదలక తప్పదు. ఎంత కష్టపడి సంపాదించినా సొమ్ము శాశ్వతము గాదు. "లక్ష్మీచంచలా" అన్నమాట క్రొత్తదేమీ కాదు. ఇంకొక్క విషయం ఆలోచిస్తే తనువు త్యజించి నపుడే దాని ద్వారా సంపాదించిన సమస్తమైన ఆస్తిపాస్తులను వదలక తప్పదు. మరణానంతరము చేసిన కర్మల తాలూకు పాపపుణ్యాది ఫలములు తప్ప యే ఇతర సంపదలు మన వెంట రావు. వీటిని అనుభవించాలంటే శరీరంలో ప్రాణమున్నంత వరకే సాధ్య పడుతుంది. భోగాల మీద ఆసక్తితో, ప్రాపంచిక సుఖాల పట్ల ఆకాంక్షతో ప్రాణాలు పోకుండా నిలబెట్టాలనుకుంటే ఎంతటివారికైనా సాధ్యపడదు. ఏ విజ్ఞాన శాస్త్ర ఫలితాలు ఈ విషయంలో కృతకృత్యం కాలేదు. ఇటువంటి నగ్నసత్యాలు తెలిసి కూడ, మోహాంధకారమగ్నులైన మానవులకు కనువిప్పు కల్గించడానికి ఇంతకంటె పదునైన సిద్ధాంతాలేమి కావాలి? ఎంత సుబోధకమైన పద్ధతిలో యోగి వేమన జీవన వేదాంతాన్ని బోధించాడో కదా! వేమన పద్యములలో వెదకి జూచినను దైవము అను మాట తప్ప ఇతరముగా అయా మతములకు చెందినవిగా గాని, మరేమైనా గాని పేర్లు కనపడవు. అతడు కులమతతత్త్వాలకు, మూఢాచారాలకు వ్యతిరేకి. ఆస్తికుడు. ఇటువంటి హేతుబద్ధత కలిగి ఉన్నవాడు కావుననే కొన్ని నమ్మకాలను నిర్ద్వంద్వంగా విమర్శించాడు. అటువంటిదే ఈ క్రింది పద్యము.

కనకమృగము భువిని కద్దు లేదనకను (లేదు+అనకను=లేదని అనకుండా)
తరుణి విడిచి చనియె దాశరథియు

తెలివిలేనివాడు దేవుడెట్లయ్యెరా!
విశ్వదాభిరామ వినుర వేమ.

శ్రీకాకుళాంధ్ర శతకము మొదలైన వాటిలో దేవుని గురించి ఇట్లే విమర్శించు చున్నట్లున్న పద్యములు కొన్ని కలవు. అవి స్తుతి గర్భితములై నిందా ముఖమున వ్రాయబడినవి. 'వ్యాజస్తుతి' అలంకారమచట చోటు చేసికొన్నది. కాని పై పద్యమును చూడగా అటువంటి భావమేమాత్రము కలుగదు. వేమన పద్యములను చదివి, అతని ధోరణినర్థము చేసికొన్నవారెవరు దీనిని విమర్శగా తప్ప మరొక రకముగా ఆలోచించలేరు. ఏదేమైనా రామాయణకథలోని మాయలేడి వృత్తాంతాన్ని గుర్తుచేసి, రాముని తెలివితక్కువ వానిగా చెప్పడమన్నది ఆధ్యాత్మిక భావ సంపన్నులు హర్షించే అంశం కాదు, కాని అలాంటి స్తుతులకు, నిందలకు అతీతంగా తనకు తోచిన భావాలను నిర్మొగమాటంగా, నిష్కర్షగా చెప్పే మనస్తత్వం, కవితా విధానం, భావ విప్లవం వేమన కవికి అలంకార ప్రాయమైన లక్షణాలు. అటువంటి భావావేశం నుండి నెమ్మదిగా జాలువాఱిన పద్యమే ఇది. అంతకు మించి రాముని కారణజన్ముడుగా నిరూపించే ఆలోచన ఇక్కడ కనిపించదు. "లోకో భిన్న రుచిః". ఎవరి అభిప్రాయాలు వారివి. సహేతుకంగా ఆవిర్భవించిన ప్రతి ఆలోచనను, ప్రతిమాటను, సాహిత్యాన్ని మథించి అవసరం మేరకు ఆస్వాదించడము, జీవితాన్ని పండించుకోవడము పాఠకుని కర్తవ్యంగా మనం గుర్తించాలి. ✦ .... (సశేషం)

ఉమాకల్యాణము

మహాకవిశ్రీకాలిదాసవిరచిత

కుమారసమ్భవమహాకావ్యమ్

అవతారిక:- అథ ద్వాభ్యాం శ్లోకాభ్యాం ప్రసాధనం వర్ణయతి సా అభ్యఙ్గనేపథ్యమలంచకార।

శ్లో॥ సా గౌరసిద్ధార్థనివేశవద్భి-
ర్దూర్వాప్రవాలైః ప్రతిభిన్నశోభమ్।
నిర్నాభికౌశేయముపాత్తబాణ-
మభ్యఙ్గనేపథ్యమలఞ్చకార॥ 7

పదవిభాగము :- సా, గౌరసిద్ధార్థనివేశవద్భిః, దూర్వాప్రవాలైః, ప్రతిభిన్నశోభమ్, నిర్నాభికౌశేయమ్, ఉపాత్తబాణమ్, అభ్యఙ్గనేపథ్యమ్, అలఞ్చకార॥

ప్రతిపదార్థము :- సా – ఆ పార్వతీదేవి, గౌరసిద్ధార్థనివేశవద్భిః – తెల్లఆవాలు కూడియున్న, దూర్వాప్రవాలైః – తెల్లగరిక పోచలచేత, ప్రతిభిన్నశోభమ్ – విశేషశోభయును, నిర్నాభికౌశేయమ్ – బొడ్డుపైకి కట్టుకున్న పట్టుబట్టయును, ఉపాత్తబాణమ్ – గృహీతశరమును గలది అగు, అభ్యఙ్గనేపథ్యమ్ – అభ్యంగనస్నానమును గుఱించి, అలఞ్చకార – అలంకరింపబడినది.

తాత్పర్యము :- ఆ పార్వతీదేవి తెల్ల ఆవాలు కూడియున్న తెల్లగరిక పోచలచేత విశేషశోభయును, బొడ్డుపైకి కట్టుకొన్న పట్టుబట్టయును, గృహీతశరమును కలది అగు అభ్యంగనస్నానమును గుఱించి అలంకరింపబడినది.

పాఠాన్తరాలు :- 1. ..శోభమ్ – ..రాగమ్ 2. ఉపాత్త .. – ఉపోఢ.. 3.నిర్నాభి ..– ఉన్నీవి..

విభక్తులు – క్రియలు :- 1. సా – **సా**, తే, తాఃదకారాన్తః స్త్రీలింగస్తచ్ఛబ్దః, ప్ర.ఏ. 2. గౌరసిద్ధార్థనివేశవద్భిః – గౌరసిద్ధార్థనివేశవతా, ..నివేశవద్భ్యామ్, **...నివేశవద్భిః** తకారాన్త నపుంసకలింగో...నివేశవచ్ఛబ్దః, తృ.బ. 3. దూర్వాప్రవాలైః – **దూర్వాప్రవాలేన,** దూర్వాప్రవాలాభ్యామ్, **దూర్వాప్రవాలైః** అకారాన్త నపుంసకలింగో దూర్వాప్రవాలశబ్దః, తృ.బ.

4. ప్రతిభిన్నశోభమ్ – ...**శోభమ్,** ...శోభే, ...శోభాని అకారాన్త నపుంసకలింగో ...శోభశబ్దః, ద్వి.ఏ. 5. నిర్నాభికౌశేయమ్ – **...కౌశేయమ్,** ...కౌశేయే, ...కౌశేయాని అకారాన్త నపుంసకలింగః ...కౌశేయశబ్దః, ద్వి.ఏ. 6. ఉపాత్తబాణమ్ – ...బాణమ్, ...బాణే, ...బాణాని అకారాన్త నపుంసకలింగ...బాణశబ్దః, ద్వి.ఏ. 7. అభ్యఙ్గనేపథ్యమ్ – ...నేపథ్యమ్, ...నేపథ్యే, ...నేపథ్యాని అకారాన్త నపుంసకలింగ ...నేపథ్యశబ్దః, ద్వి.ఏ. 8. అలఞ్చకార – క్రియ.

సంధులు :–

1. ...నివేశవద్భిఃదూర్వాప్రవాలైః – ...నివేశవద్భిర్దూర్వాప్రవాలైః – విసర్గసన్ధిః (రేఫాదేశము)

సమాసాలు / విగ్రహవాక్యాలు :–

1. గౌరసిద్ధార్థనివేశవద్భిః – గౌరసిద్ధార్థానాం నివేశః గౌరసిద్ధార్థనివేశః సః అస్తి గౌరసిద్ధార్థనివేశవన్తి, తైః గౌరసిద్ధార్థనివేశవద్భిః। – తద్ధితవృత్తిః।

2. దూర్వాప్రవాలైః – దూర్వాయాః ప్రవాలాని, దూర్వాప్రవాలాని, తైః దూర్వాప్రవాలైః। – షష్ఠీతత్పురుష సమాసః।

3. ప్రతిభిన్నశోభమ్ – ప్రతిభిన్నా శోభా యస్య తత్ ప్రతిభిన్నశోభమ్, తత్। బహువ్రీహిసమాసః।

4. నిర్నాభికౌశేయమ్ – నాభేః నిష్క్రాంతం నిర్నాభి, నిర్నాభి కౌశేయమ్ యస్మిన్ తద్। నిర్నాభికౌశేయమ్, తత్ – బ.స।

5. ఉపాత్తబాణమ్ – ఉపాత్తః బాణః యస్మిన్ తద్ ఉపాత్తబాణం, తత్ – బ.స।

6. అభ్యఙ్గనేపథ్యమ్ – అభ్యఙ్గస్య నేపథ్యమ్ అభ్యఙ్గనేపథ్యమ్, తత్। షష్ఠీతత్పురుషసమాసః।

పదవ్యుత్పత్తి – నిఘంటుప్రమాణాలు – కావ్యప్రయోగాలు:–

1. సిద్ధార్థః :– ఎ) సిద్ధోర్థో యస్మాత్। శ్వేతసర్షపః। గౌరసర్షపః। తెల్ల ఆవాలు

బి) శ్లో॥ ధ్రువాయ పథి దృష్టాయ తత్ర తత్ర పురస్త్రియః।
సిద్ధార్థాక్షతదధ్యంబు **దూర్వా**పుష్పఫలాని చ॥ – శ్రీమద్భాగవతే 4-9-58

'ధ్రువునిపై మాతృవాత్సల్యముతో పురస్త్రీలు మార్గమున **తెల్ల ఆవాలు** యవలు, పెరుగు, జలము, లేతగరిక, పుష్పములు, పండ్లు కూడా చల్లిరి'.

సి) శ్లో॥ నృపః పురస్త్రైః ప్రతిబద్ధవర్త్మ పశ్చాత్తనైః కశ్చన నుద్యమానః।
యస్తస్థ**సిద్ధార్థ**పదాభిషేకం లబ్ధ్వాప్యసిద్ధార్థమమన్యత స్వమ్॥ - నైషధీయచరితే 10 -6

క్రియాదర్శము :– 1. అలంచకార – అలంపూర్వకాత్ 'డుకృఞ్‌కరణ' ఇత్యస్మాద్ధాతో స్సకర్మకాత్కర్తరి భూతే లిట్ పరస్మైపదే ప్రథమపురుషైకవచనాంతః।

అలఞ్చకార – అలఞ్చక్రతుః – అలఞ్చక్రుః ✦ .... (సశేషం)

తెలుగు సాహిత్యంలో ప్రకృతి

- ఆచార్య గోగినేని యోగప్రభావతీదేవి, ANU, Nagarjuna Nagar.

తెలుగు సాహిత్యంలో ప్రకృతి వర్ణన సందర్భోచితంగా, సమయోచితంగా, సన్నివేశానుగుణంగా, ఒక్కొక్కప్పుడు మనస్తత్వచిత్రీకరణ కనుగుణంగా ప్రసక్తమైన దృష్టాంతాలనేకం కానవస్తాయి. మహాభారతం శకుంతలా దుష్యంతోపాఖ్యానంలో నన్నయ చేసిన కణ్వాశ్రమ వర్ణనా సందర్భంలోని ప్రకృతి వర్ణన కడు మనోజ్ఞం.

మానిని. ఏచి తనర్చి తలిర్చిన క్రోవుల నిమ్మగు తావుల జొంపములం
బూచిన మంచి యశోకములన్ సురపొన్నలఁబొన్నల గేదఁగులం
గాచి బెడంగుగఁబండిన యా సహకారములం గదళీ తతులం
జూచుచు వీనుల కింపెసఁగన్ వినుచున్ శుకకోకిల సుస్వరముల్.

కవిరాజవిరాజితము : చని చని ముందట నాజ్యహవిర్భృత సౌరభధూమలతాతతులం
బెనగిన మ్రాకుల కొమ్మల మీఁద నపేతలతాంతము లైనను బా
యని మధుప ప్రకరమ్ములఁజూచి జనాధిపుఁడంత నెఱిఁగెఁదపో
వనమిది యల్లదె దివ్యమునీంద్రునివాసము దానగు నంచు నెదన్.

ఇట్లు హృదయ సుఖావహంబగుచున్న ఆ వనములో, గంగాతీరంబున కణ్వమహాముని ఆశ్రమాన్ని కాంచినాడు దుష్యంత మహారాజు. ఆ యాశ్రమంబులో దుష్యంతుడు

సీ. శ్రవణ సుఖంబుగా సామగానంబులుఁచదివెడు శుకముల చదువు దగిలి
కదలక వినుచుండ కరులును, కరికరఁ శీతలచ్ఛాయఁదచ్ఛీకరాంబు
కణముల చల్లని గాడ్పాసపడి వానిఁజెంది సుఖంబున్న సింహములును
భూసుర ప్రవరులు భూతబలుల్ దెచ్చిఁవెట్టు నీవారాన్న పిండతతులు

తే.గీ. కడఁగి భక్షింప నొక్కటఁగలసియాడుఁచున్న యెలుకలుఁ బిల్లులు నొండు సహజ
వైరి వర్గంబులము సహవాసమపుడు సూచి ముని శక్తికెంతయుఁ జోద్యమంది.
ప్రవేశించునపుడే

చ. 'అతిరుచిరాగతుండయిన యాతనికిన్ హృదయ ప్రమోద మా
తతముగ నవ్వనంబున లతాలలనల్ మృదులానిలాపవ
ర్జిత కుసుమాక్షతావళులు సేసలు వెట్టిన యట్టిరైరి సం
పతదళినీ నినాద మృదుభాషల దీవన లొప్ప నిచ్చుచున్.'

లతాలలనలు తుమ్మెదల ఝుంకార నాదమే దీవనలుగా కుసుమాక్షతలు చల్లినారు.

కీచకునిచే అవమానితయైన ద్రుపదనందన పరిభవ దుఃఖమునకు అనుగుణముగా సూర్యాస్తమయమై అంధకారమావరించినట్లు, ద్రౌపది **'దుఃఖమునకు, నుల్లమున దురపిల్లుచు నున్న సరసి వేడి నిట్టూరుపోయన, మూతులు విచ్చు నెత్తమ్మి విరుల క్రొత్త తావి వెడలి'** నట్లు తిక్కన వర్ణించినాడు. అంతతో తిమిరము విచ్చి, మధుపకులములు కాపుగా రాగా అబ్జవనముల కురులలో విరులు చొచ్చినట్లు ప్రభాతవర్ణన గావించినాడు. పాత్రల మానసిక స్థితి కనుగుణమైన ప్రకృతి వర్ణన చేసి ఔచిత్యపోషణ గావించాడు తిక్కయజ్వ.

హరివంశమందలి శ్రీకృష్ణబాల్యక్రీడావర్ణనలో ఎఱ్ఱన మనోహరమైన ప్రకృతి చిత్రణ గావించాడు. శ్రీనాథుడు భీమేశ్వర పురాణమున చేసిన అరటియాకుల వర్ణన సహజరమ్యము.

కం. మొగి విరిసి కఱకు గూడక
పగులక వెడలుపును నిడుపుఁ బసిమియుఁగల లేఁ
జిగురరఁటాకులు పెట్టిరి
దిగదిగ నద్దేవి యాజ్ఞ దివ్యపురంధ్రుల్.

మనుచరిత్రలోని స్వారోచిషమనువునకు మాతృమూర్తి హరిణాంగనారూపముననున్న వన దేవతయే.

సిద్ధుని సహాయముతో పాదలేపన ప్రభావముతో ప్రవరుడు చూచిన హిమవత్పర్వత వర్ణన మిది.

చ. 'అటఁజని కాంచె భూమి సురుఁడంబర చుంబి శిరస్సరజ్ఝరీ
పటల ముహుర్ముహు ర్ఘ్లథదభంగ తరంగ మృదంగ నిస్స్వన
స్ఫుట నటనానుకూల పరిపుల్ల కలాప కలాపి జాలమున్
గటక చరత్కరేణు కరకంపితసాలము శీతశైలమున్.'

హిమవన్నగము నందు ఆకాశము నంటు శిఖరాగ్రముల నుండి ప్రవహించు సెలయేళ్ళయలల చప్పుళ్ళు మద్దెల మ్రోత వలె వినబడగా, ఆ ధ్వనికి దగినట్లు పింఛములను విచ్చుకొని నెమిళ్ళు నాట్యమాడుచున్నవి. హిమవత్పర్వత నడిమి ప్రదేశములలో ఏనుగులు తొండములతో చెట్లను పట్టి యూగులాడించుచున్నవట.

ప్రవరుడు పాదలేపము కరగిపోయి, తనయూరికి వెళ్ళలేక, ఒక కోనలోకి అడుగిడగా

కం. మృగ మద సౌరభ విభవ
ద్విగుణిత ఘనసారసాంద్రవీటీగంధ

స్థగితేతర పరిమళమై
మగువ పొలుపుఁ దెలుపు నొక్క మారుత మొలసెన్.

కస్తూరి, పచ్చకప్పురము మొదలైన పరిమళద్రవ్యములు కలిసిన తాంబూలము యొక్క వాసన ఇతర పరిమళములను కప్పివేయగా జవరాలి జాడ తెలుపు నొక గాలి అల్లన వీచినదట.

ఆముక్తమాల్యదలో ఋతువర్ణన చేయుచు శ్రీకృష్ణదేవరాయలు గ్రీష్మర్తు వర్ణనమున

శా. 'తారుణ్యాతిగ **చూత**నూత్న ఫలయుక్తెలాభిఘారస్వన
ద్ధారా ధూపిత శుష్కదంబు హృత మాత్స్యచ్ఛేద పాకోద్గతో
ద్గారంపుంగన రార్చు భోగులకు సంధ్యావేళలం గేళికాం
తారాభ్యంతర వాలుకాస్థిత హిమాంతర్నారికేళాంబువుల్.'

భోగపరులైన పురుషులు మామిడిపండ్ల నూనెలతో తిరుగబోతవేసిన చేపలతో భోజనము చేసిన త్రేపుల కనరు వాసన పోగొట్టుకొనుటకై, శృంగారవనములందలి ఇసుకలో దాచియుంచుట వలన అతిశీతలమైన టెంకాయనీళ్ళను సంధ్యాసమయమున త్రాగుచుందురని స్వభావోక్తి రమ్యముగా చెప్పినాడు.

వర్షాకాలవర్ణనమున రాయలు ముసురులో నిప్పుకొరకై ఇల్లిల్లు తిరిగెడి ఇల్లాలి పాట్లను వర్ణించిన తీరును స్వభావోక్తియే. ఆకాశమనెడి నాట్యభూమిలో మిగుల నైపుణ్యముతో మబ్బుల గుంపనెడి కాళికా శక్తి నాట్యము చేయగా, ఆమె మొగమునుండి రాలు అగ్నికణములో అన్నట్లు ఆరుద్ర పురుగులు భూమిపై గుంపులుగ పడినట్లును కృష్ణరాయలు వర్షర్తువును వర్ణించినాడు.

తే.గీ. గగన రంగస్థలంబున మిగులఁబ్రౌఢి
మమునఁ గాళిక నీలి కోలము నటింపఁ
బొరి మొగంబున రాలు నిప్పుక లనంగ
గుంపులై రాలె మహి నింద్రగోపకములు.

ఆ వర్షాసమయమున కురకటము, ద్రోణము, తంటెగూర, చింతచిగురు పొరటినూనెతో నావిరి తేఱుచున్న మూడు నెలలకు పండు కుఱుచయూరికల కూళ్ళుమెక్కి, పుత్రులు పొలమునకేగ, తాము తమ మంచముల కోళ్ళకు గట్టిన దూడలు తమ శరీరములు నాకుచుండగా మంచము క్రింద మేక యెరువు వలన రాజు కుంపటులుంచుకొని తమ గొప్ప దనముట్టిపడ రెడ్లు పవ్వళించిరట.

మ. గురుగుం జెంచలిఁ దమ్మిలేఁ దగిరిసాకుందిత్రిణీపల్లవో
త్కరముంగూడఁ బొరంటి నూనియలతోఁ గట్టావికుట్టారుగో

గిరములెక్కి, తమిం బసుల్పొలము వోఁ గ్రేపులెయిన్నాక, మే
కెరువుం గుంపటి మందమెక్కిరి ప్రభుత్వెకాప్తి రెడ్లజ్జడిన్.

శరత్కాలమేఘములు సంధ్యాకాలమునందలి ఎఱుపు రంగుచే సగము కెంపు వర్ణములు గలవిగా చేయబడినవై నిద్ర మేల్కాంచిన విష్ణుమూర్తికి పట్టు కర్పూర నీరాజనములో యున్నట్లు ఆకసమున సంచరించినవని రాయల ఉత్ప్రేక్ష.

ఆ.వె. సాంధ్యరాగలహరి సామిరంజితములై –తిరిగె మింట నిదుర తెలిసినట్టి
యిందిరాధిపతికి నెత్తు కర్పూర నీ – రాజనంబు లన శరద్ఘనములు.

హంసలు పాలు నీళ్ళను వేఱుచేయగా, అగస్త్యుడు నీటిని బురదను వేఱు చేసి పరమహంస యైనట్లు శరదృతువు నందు ఉదకములు కలుషరహితములై నిర్మలము లయ్యెనని రాయల భావన.

కం. హంసము క్రౌంచము తొలి రా
మాంసల రుచి వచ్చెఁదాను మలయము శిఖఁబాల్
హంస విఱువ నీర్విఱిచెను
హంసమున కగస్తి పరమహంసం బగుటన్.

వసంతర్తువు నందు మోదుగులు పుష్పింపగా ఆ మొగ్గ ఎఱ్ఱనై వంకరగా ఉండుట వలన అప్పుడు పుట్టిన మన్మథునకు వసంతర్తువనియెడు మంత్రసాని నాభినాళచ్ఛేదము చేసిన నెత్తురు తోడి కొడవలివలె నుండి విరహులకు ఛేదకమయ్యెనని

తే.గీ. అవని నపుడు నవోదితుండైన యట్టి – మరునకుం గుసుమర్తువ న్మంత్రసాని
బొడ్డు కోసిన కొడవలిఁ బోలె విరహి – దారకంబయ్యెఁ గింశుక కోరకంబు.

మాధవుడని విష్ణునకు తగిన పేరుగల వసంతుడు, సూర్యప్రతాపము బలి ప్రతాపమువలె అడగిపోవునట్లు, పాతాళమర్త్య స్వర్గ లోకములను వరుసగా మకరంద పుష్పరజముచేత మూడడుగులచేత ఆ త్రివిక్రముని వలె ఆక్రమించెనట. వసంతర్తువులో సూర్యుడంత విస్తారముగా వేడిమి చూపడని భావం.

పరమభాగవతోత్తముడైన మాలదాసరి మార్గమధ్యమున రెండు కోసుల నిడివి గల యూడలతో, శాఖోపశాఖలతో, ఫలభరితమైన వటవృక్షమును వర్ణించుచు, ఆ చెట్టు కొమ్మలందలియాకుల మీద పురుగులు తొలిచి రంధ్రములు కావింపగా, ఆ రంధ్రములనెడి అక్షరములతో ఆకులనెడు జాబులతో ఆ వృక్షము అచ్చట బ్రహ్మరక్షస్సున్నది, ఈ త్రోవను రావలదని వ్రాసి పంపుచున్న లేఖలో అన్నట్లుగా వాయువశమున దూరముగా కొట్టుకొని వచ్చి ఆకులు మార్గస్థులకు తెలియజేయుచున్నట్లు, ఆ పుణ్యఫలము చేత కలిగినవో

యన్నట్లున్న గొప్ప పండ్లచేత నొప్పుచున్న ఒక మఱ్ఱిచెట్టును చూచినట్లు రాయల సాపహ్నవోత్ప్రేక్ష.

'కాంచన్నైష్ణవు డర్ధ యోజన జటాఘాటోత్థ శాఖోపశా
ఖాంచజ్జూట చరన్మరుద్రయ దవీయఃప్రేషితో ద్యచ్ఛదో
దంచ త్కీటకృత వ్రణచ్ఛలన లిప్యాపాది తాధ్వన్య ని
స్సంచారాత్త మహాఫలోపమ ఫలస్ఫాయద్వటక్ష్మాజమున్.'

వసుచరిత్రకారుడు రామరాజభూషణుడు శుక్తిమతీనది తన బిడ్డలను తెల్లని తామరలనే పొత్తిళ్ళలో నిడికొని, తామరలనే శంఖములను బోలిన ఉగ్గిన్నెలలో పూదేనెలనెడి మకరందాన్ని ఉగ్గుగా పోయుచు, అలలచే కలువ తొట్టెలనెడి ఊయల నూపుచు, కలువలలోని మకరందాస్వాదనకై వచ్చిన తుమ్మెదల ఝంకార నాదమే జోలపాటలుగా చేసి సాకినట్లుగా వర్ణించినాడు.

చం. 'జలకములార్చి పాండు జలజచ్ఛదపాళికఁగప్పి తమ్మిసం
కుల ఁదెలిదేనె లుగ్గులిడి క్రొందరగల్ గదలించు కల్వతొ
ట్టెలల ఁగుమారు ఁగూతును ఘటించి భజించు నదీలలామ కో
మల కుముదాగతాళికుల మంజురవంబున జోలవాడుచున్.' ✦

CARROTS: THE RAW FACTS

- Romans and Ancient Greeks believed them to be an aphrodisiac
- Caligula held a banquet for his Senate and served only dishes made of carrots in the hope that it would make them 'rut like wild beasts'
- Carrots were not orange until the Dutch worked to cultivate the strain for the ruling House of Orange
- Earlier versions were white, purple, red, yellow, green or black
- Carrots were first grown as a medicine not a food
- Britons were encouraged to eat them during the Second World War with the slogan: 'Carrots keep you healthy and help you see in the blackout'
- The longest ever grown was 19ft 1in. The heaviest weighed in at 18.9lb
- Eating too many can lead to a condition called carotenemia, causing the skin to turn yellowish orange
- The cultivated carrot first appeared in Britain in the 1400s, but the Romans brought wild carrots in the second century
- Cultivated carrots originated in Afghanistan

అమరం

– మల్లాది హనుమంతరావు, హైదరాబాదు.

యస్య జ్ఞానదయాసింధోరగాధస్యానఘా గుణాః ।
సేవ్యతామక్షయో ధీరాః స శ్రియై చామృతాయ చ ॥

అమరకోశం సంస్కృతంలో శ్లోకరూపంలో ఉన్న అద్భుతమయిన నిఘంటువు. సంస్కృత విద్యార్థుల చేత బాల్యంలోనే, మొట్టమొదటే ఇది వల్లె వేయించటం సంప్రదాయం.

అమరకోశాన్ని అమరసింహుడనే జైనుడు రాశాడట. ఈయన శంకరాచార్యుల సమకాలికుడు. మహాపండితుడు. శంకరుల దిగ్విజయం సందర్భంలో, ఆయన అమరసింహుడిని వాదానికి పిలిచారట. శంకరులతో తను వాదించి గెలవలేననే భయం వల్ల అమరసింహుడు, జైనుడైనా, సరస్వతిని ఉపాసించాడట. ఆమె దయదల్చి 'వాదనకి ముందు, నీకూ శంకరుడికి మధ్య ఒక తెర కట్టి, నన్ను ఆవాహన చేయి. నేను వచ్చి నీ బదులు శంకరుడి ప్రశ్నలకు జవాబిస్తాన'ని చెప్పిందట. అలాగే వాదం మొదలయిందట. అమరసింహుడి బదులు సాక్షాత్తూ సరస్వతే సమాధానాలిస్తున్నదని శంకరుడికి తెలిసిపోయిందట.

'తల్లీ! వేదబాహ్య మతం అవలంబించిన నాస్తికుడి పక్షాన నువ్వెలా వాదిస్తావమ్మా?' అని శంకరుడు ప్రార్థించగా తల్లి అంతర్ధానమయిపోయింది. వాదంలో అమరసింహుడు ఓడిపోయి, ఆ పరాభవం సహించలేక తను రాసిన గ్రంథాలన్నీ ఒక్కొక్కటే నిప్పులో వేసి కాల్చేయడం ప్రారంభించాడట. ఆ విషయం శంకరులకు తెలిసి ఆయనే వచ్చి, 'నీ మతం వేరయితేనేమి, నీ గ్రంథాలు గొప్పవి. వాటిని నాశనం చేయవద్దు' అని వారించాడట. అప్పటికి కాలకుండా ఒక్క పుస్తకమే మిగిలిందట. అదే అమరకోశం.

పై శ్లోకం అమరకోశంలో మొదటి శ్లోకం.

ధీరాః – ధీరులారా!

యస్య జ్ఞానదయాసింధోః అగాధస్య అనఘాః గుణాః – ఏ జ్ఞాన, కరుణా సముద్రుని కయితే అంతులేని సద్గుణాలున్నాయో, 'సః అక్షయః' – ఆ క్షయములేని ఈశ్వరుడు

సేవ్యతామ్ – సేవించబడాలి.

శ్రియై చ అమృతాయ చ – సంపద కొరకు, అమృతత్వానికి (మోక్షానికి).

ఒకానొకప్పుడు సంస్కృతం నేర్చుకొనే కొంటెకుర్రాళ్లు, కొందరు బడిలోంచి రహస్యంగా జారుకొనే ధ్యాసలో, గురువుగారికి అమరం అప్పజెప్పేప్పుడు పై శ్లోకాన్ని 'యస్య జ్ఞాన దయాసింధోః – గోడ దూకితే అదే సందోః' అని చేప్పేసి భంగపడ్డారని ఓ పిట్టకథ! ✦

మూలికలు

– స్వామి అరుళానంద

నేల ఉసిరి చెట్టు :– ఇది ఒక దైవీక మూలిక. సాధారణంగా దీనిని పసికర్లకు ఔషధముగా వాడతారు. శరీరములో వచ్చే అన్ని వ్యాధులకు ఇది ఒక మంచి ఔషధము. ఇది వాడితే ముఖ్యముగా మూత్ర సంబంధిత వ్యాధులు నివారించబడును. దీనిలో ఇనుప ధాతువులు ఎక్కువగా ఉన్నాయి. చక్కెర వ్యాధి మన శరీరములోని కాలేయములో ఒక భాగమయిన క్లోమ గ్రంధి లోపముతోనే ప్రారంభం అవుతుంది. కాలేయము నుండి ఉత్పత్తి అయ్యే ఆమ్ల నీరు, క్లోమ గ్రంధి నుండి వచ్చే ఇన్సులిన్ ఆహారాన్ని జీర్ణం చేసి ఆహారం లోని గ్లూకోజ్‌ను శరీరము లోని ప్రతి కణానికి తీసుకు వెళతాయి. క్లోమ గ్రంధి సరిగా లేనిచో ఇన్సులిన్ ఉత్పత్తి బలహీన పడుతుంది.

పసికర్లకు మందు లేదని చాలా మంది భయపడుతూ ఉంటారు. షుగర్ వ్యాధి, పసికర్లు బాగా ముదిరినప్పటికీ మూలికతో ఔషధం తయారు చేసి వాడితే క్లోమగ్రంధి పనితీరు మళ్ళీ సాధారణ స్థితికి వస్తుంది. వ్యాధి తగ్గుతుంది. ఈ రోజుకి దీని గురించి ఇంకా చాలా పరిశోధనలు జరుగుచున్నవి. శరీరము బలహీనముగా ఉన్నవారికి, హెచ్.ఐ.వి. (ఎయిడ్స్ వ్యాధి) ఉన్నవారికి ఈ మూలికను ప్రధానముగా తీసుకుని వేరే మూలికలు కూడా కలిపి వాడి కొంత వరకు ఫలితం సాధించారు. ఇంకా సిద్ధ ఆయుర్వేద వైద్యులు తీవ్ర పరిశోధనలు చేస్తూనే ఉన్నారు. షుగర్ వ్యాధి వల్ల వచ్చే శరీరము వాపు, రక్తహీనత, బలహీనం మొదలగు వాటికి గుంటగరాకు అనే మూలికను వాడుతున్నారు. దీనిలో పసుపు వుువ్వు, తెలుపు పూలు పూసేవి అని రెండు రకాలు ఉన్నవి. పసువుపూలు పూసే చెట్లనే శరీరం లోపలికి వాడే మందులలో ప్రధానముగా వాడుతారు.

చక్కెరవ్యాధికి కొన్ని మూలికలు అన్నీ కలిపి తయారు చేసిన మందు ఈ మధ్య పరిశోధనలలో వెల్లడయినది. దాని గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

పొడపత్రి – 100 గ్రాములు; సిరియనంగై – 25 గ్రాములు; నేరేడు విత్తనాలు – 150 గ్రాములు; వేపాకు – 100 గ్రాములు; మెంతులు – 150 గ్రాములు; పరంగి చెక్క – 100 గ్రాములు; తిప్పతీగ సత్వం – 100 గ్రాములు; నల్ల తులసి – 100 గ్రాములు; మారేడు ఆకు – 50 గ్రాములు; తంగేడు పువ్వు పొడి – 50 గ్రాములు; గరిక – 50 గ్రాములు; త్రిఫలా – 150 గ్రాములు.

ఇవి అన్నీ విడి విడిగా పొడి చేసి పై బరువు ప్రకారం కలిపి పూటకు 2–3 గ్రాములు

చొప్పున ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం వాడితే చక్కెర వ్యాధి మాత్రమే కాకుండా దానికి సంబంధించి మన శరీరములో వచ్చే వ్యాధులు అన్నీ తగ్గిపోవచ్చని చెప్పబడినది. ఈ ఔషధము మనము తయారు చేసి ఎవరికీ ఇవ్వలేదు, పరీక్ష చేయలేదు. కాని ఇది శరీరానికి వేడి చేయవచ్చని అనుకుంటాను. ఈ మందు వాడితే తప్పక ఫలితం వస్తుంది. వేడి తగ్గుటకు మజ్జిగ లేదా తీపి లేని కొబ్బరి బోండా నీళ్ళు త్రాగవచ్చు. ఈ ఔషధము కనుక క్రమం తప్పకుండా వాడితే కాలేయము పనితీరు మెరుగుపడి ఇక మందు వాడవలసిన అవసరము ఉండదని పరిశోధనలు తెలుపుచున్నవి. చక్కెర వ్యాధికి సిద్ధ ఆయుర్వేదం గాని హోమియో మందు గాని ప్రయోగం చేసేవారు వాటితోపాటు మామూలుగా వాడే అలోపతి మందులు వాడక పోవటం మంచిది. అన్నీ వాడితే మనకు సరిఐన ఫలితం రాదు. కొన్ని గ్రంథాలలో 100 సంవత్సరముల వయస్సు కలిగిన వేప చెట్టు పంచాంగ చూర్ణం వాడవచ్చని వ్రాశారు. ఇట్లా రకరకాల ఔషధములు, మూలికలు అన్నీ నీడలో ఆరబెట్టి పొడి చేసి వాడాలని చెప్పబడినది.

ఆయుర్వేదములో సెంధూరములు కూడా తయారు చేసి చక్కెర వ్యాధికి ఇస్తున్నారు. పటిక, శిలాజిత్తు, సముద్రరాయి మొదలగునవి అన్నీ సహజసిద్ధంగా లభించే ధాతువులు. వీటిని సెంధూరంగా చేసి వాడటం, ఇనుము, రాగి, వెండి, బంగారం మొదలగు లోహాలు అన్నీ క్రమంగా శుద్ధి చేసి మూలిక రసంతో నూరి, పుటంపెట్టి, పస్పం, సెంధూరంగా చేసి ఇస్తున్నారు. ఈ లోహ పాషాణాలు సెంధూరాలు, పస్పాలు వాడేవారు అనుభవజ్ఞులయిన వైద్యుల పర్యవేక్షణలో వాడటం మంచిది. చక్కెర వ్యాధికి 1. అయసెంధూరం, 2. ఆరుముగ సెంధూరం, 2. గౌరి చింతామణి, 4. పటిక లింగ సెంధూరం, 5. నాగ సెంధూరం, 6. అభ్రక సెంధూరం మొదలగునవి డాక్టర్ పర్యవేక్షణలో వాడితే చక్కెర వ్యాధి తీవ్రత నుండి బయటపడవచ్చు.

వాత, పిత్త, శ్లేష్మ శరీర తత్వాల వారికి వేర్వేరు మూలికల ద్వారా విడివిడిగా మందులు తయారు చేసి ఇస్తే త్వరగా గుణం కనబడుతుంది.

కఫ శరీర తత్వం వారికి – కరక్కాయలు, తుంగ ముస్తెలు, పసుపు, కస్తూరి పసుపు, ములగ చెక్క, దేవదారు, కోష్టం, అఖిల్ చెక్క, గంధం చెక్క, క్రోసని వాము, విలామచ్చ వేరు, తిప్పతీగ, జాజిమల్లి – మొదలగునవి ప్రధానముగా వాడిన పస్పు, చూర్ణ, సెంధూరములు బాగా పని చేయును. అని చెప్పబడినది. మిగిలిన వివరములు వచ్చే సంచికలో...

ఆశ్రమ వార్తలు

1. 29-8-2014 శుక్రవారం శ్రీ వినాయక చవితి సందర్భముగా చీరాల శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మవారి దేవాలయములో వినాయకుని మట్టి ప్రతిమలు మరియు వ్రతకల్ప పుస్తకములు శ్రీ అరుళానందట్రస్టువారిచే భక్తులకు ఉచితముగా అందజేయబడినవి.

2. 3-9-2014 బుధవారం చీరాల లోని అవధూత స్వామివారి ఆరాధన మహోత్సవ కార్యక్రమములో శ్రీశ్రీశ్రీ అరుళానందసరస్వతిస్వామివారు పాల్గొన్నారు.

3. 4-9-2014 గురువారం చీరాల లోని శ్రీ రామదూత గోసంరక్షణ సంఘం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన గోశాలను శ్రీశ్రీశ్రీ అరుళానందసరస్వతిస్వామివారు ప్రారంభించినారు.

4. 7-9-2014 ఆదివారం శ్రీశ్రీశ్రీ అరుళానంద సరస్వతి స్వామివారి జన్మదినోత్సవం శ్రీ సదాశివ బ్రహ్మేంద్ర ఆశ్రమము, చిల్లకల్లులో జరిగినది. 6-9-2014 నుండి లక్ష్మీగణపతి హోమం, కామాక్షి హోమం, మృత్యుంజయ హోమం, నవగ్రహ హోమం, శ్రీ మండాది రామక్రిష్ణ అవధాని గారు, విజయవాడ వారి ఆధ్వర్యములో జరుపబడినది. 7వ తేది ఉదయం గం. 10-30 ని॥లకు వేదపండితులచే శ్రీశ్రీశ్రీ అరుళానంద సరస్వతి స్వామివారికి పాదపూజ జరిగినది. అనంతరం భక్తులందరికీ స్వామివారు ఆశీస్సులు అందించారు. తీర్థప్రసాదవినియోగం అనంతరం భక్తులకు అన్నదానం జరిగినది. ఈ సందర్భమును పురస్కరించుకొని చీరాల చుట్టుప్రక్కల ఆశ్రమ సంబంధిత దేవాలయములలో విశేష పూజా కార్యక్రమములు జరుపబడినవి. చీరాల శ్రీ మహాలక్ష్మమ్మ మందిర కమిటి వారు దేవాలయములో విశేష పూజలు జరిపించి, ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు దుప్పట్లు, పండ్లు, పాలు రొట్టెలు పంచిపెట్టినారు. అదేవిధంగా వృద్ధాశ్రమము లోని వృద్ధులకు కూడ ఇవి అందజేయుటతో పాటు అన్నదానం కూడా జరిపించినారు. తమిళనాడులో శ్రీ స్వామివారు తపస్సుచేసుకున్న సురుళి కొండపైన సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి, నెరూరు శ్రీ సదాశివబ్రహ్మేంద్రస్వామివారి సమాధివద్ద మరియు శ్రీ జ్యోతిమౌనగురు నిర్వాణస్వామి సమాధి, కసవనంపట్టి లోను 7-9-2014 వ తేదీన విశేష పూజలు జరిపించబడినవి, అన్నదానకార్యక్రమం నిర్వహించబడినది. పశుమలై లోని శ్రీశ్రీశ్రీ లలితానందసరస్వతిస్వామివారి సమాధివద్ద కూడ విశేషపూజలు జరిపించబడినవి.

సమాజములో ఉగ్రవాదం అనేది ఉండరాదు. దీనికి ముఖ్యకారణం ఎటు చూసినా ఆశే. మనం అందరిమీద ప్రేమను పెంచుకోవాలి. క్రోధం, శతృత్వం మొదలగు ఆలోచనలు రాకుండా అందరం కలిసి ఈ భరత భూమిని ప్రశాంత ధర్మభూమిగా ఉంచుటకు పాటుపడాలి.

5. 9-9-2014 మంగళవారం ఉదయం శ్రీశ్రీశ్రీ అరుళానంద సరస్వతి స్వామివారు కొంతమంది భక్తుల ఆహ్వానం మేరకు విశాఖపట్నం వెళ్ళారు. స్వామివారి భక్తులయిన శ్రీ వంశీకృష్ణ, శ్రీ గోపాలకృష్ణ, శ్రీ హనుమంతు - వారి స్వగృహమునందు స్వామివారికి పాదపూజ జరిగినది. అనంతరం స్వామివారు భక్తులతో కలిసి సింహాచలం శ్రీ నరసింహస్వామి క్షేత్రము దర్శించి పూజ జరిపించారు. 11-9-2014వ తేదీన అరసవల్లి శ్రీ సూర్యనారాయణ దేవస్థానము మరియు శ్రీకూర్మం (కూర్మావతారము) దేవస్థానములకు వెళ్ళినారు. దేవస్థానము వారు స్వామివారిని ఆహ్వానించి పూజా కార్యక్రమములు జరిపించినారు. ఆ రోజు మధ్యాహ్నం తిరుగు ప్రయాణము అయి ఆశ్రమమునకు చేరుకున్నారు.

ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుంది. ✦

వృక్షరాజము

మామిడి చెట్టు - ఆమ్ర వృక్షము

మామిడిని శాస్త్రపరిభాషలో మాంగిఫెరా అనే ప్రజాతికి చెందిన, అనకార్డియేసి అనే పుష్పించే మొక్కల కుటుంబానికి చెందినదిగా గుర్తిస్తారు. ఈ ప్రజాతికి చెందిన అనేక జాతులు సహజంగ వన్య మామిడి రకాలుగా పెరుగుతూ కనిపిస్తాయి. ఇది దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియాలకు చెందినదైనప్పటికీ, ప్రపంచవ్యాప్తంగ సాగుచేయబడుతున్న ఉష్ణ / ఉప ఉష్ణమండలపు ఫలాన్నిచ్చే ప్రధానమైన మొక్క. తినదగిన దీని రసయుతమైన టెంకెగల ఫలాల కోసం ముఖ్యంగ దీనిని పెంచుతారు. ఈ ప్రజాతిలో గల 69 జాతులలో (మాంగిఫెరా) ఇండికా అనే మన దేశపు మామిడి జాతి భారతదేశం, బర్మాలలో ఆవిర్భవించింది. భారత్, పాకిస్థాన్, ఫిలిప్పైన్స్ దేశాలు దీని ఫలాన్ని **తమ జాతీయ ఫలం**గా గ్రహించాయి. దీనిని బంగ్లాదేశ్ తన జాతీయ వృక్షంగా గుర్తించింది. అనేక సంస్కృతుల లో దీని ఫలాలను, ఆకులను వివాహాది శుభకార్యాలలో, మతపరమైన ఉత్సవాలలో, పండుగలలో, పర్వదినాలలో, వేడుకలలో, ఇతర సాంప్రదాయ కార్యక్రమాలలో తోరణాలుగ కట్టి అలంకరణలలో భాగంగ వాడుతారు.

మన దేశపు మామిడి (మాంగిఫెరా ఇండికా) జాతికి చెందిన చెట్లు 35-40 మీ. (115-131 అ.) వరకు ఎత్తు, 10 మీ. (33 అ.) వరకు వ్యాసం గల పై భాగం ఉండేలా పెరుగుతాయి. ఇవి దీర్ఘకాలంపాటు జీవిస్తాయి. 300 సంవత్సరాలకు పైగా ఫలసాయాన్నిస్తున్న చెట్లు కూడా ఉన్నాయి. లోతైన నేలలో దీని తల్లివేరు 6 మీ. లోతు వరకు దిగబడి, విపరీతంగ విస్తరించిన **శోష** వేర్లను కలిగి ఉంటుంది. వీటితోపాటు అనేక స్థాపక వేర్లు నేలలో అనేక అడుగుల లోతుకు చొచ్చుకుపోయి ఉంటాయి. దీని ఆకులు సతతహరితమైనవి, సరళమైనవి, ఏకాంతరమైనవి, 15-35 సెం.మీ. పొడవు, 6-16 సెం.మీ. వెడల్పు కలిగి ఉంటాయి. లేత ఆకులు నారింజ-పింక్ రంగులో ఉండి పెరుగుతున్న కొద్దీ వేగంగ నునుపైన ముదురు ఎరుపు రంగుకు, ముదురు ఆకుపచ్చ రంగుకు మారతాయి. దీని పుష్పాలు శిఖరస్థానంలో ఉండే 10-40 సెం.మీ. పొడవైన పానికిల్ రకపు పుష్పవిన్యాసంలో ఉంటాయి. ఒక్కో పుష్పం చిన్నదిగ, తెలుపురంగులో, కొంచెం తీపి వాసనతో ఉంటుంది. మామిడిలో 400కు పైగా రకాలున్నాయి. వీటిలో చాలా వాటి ఫలాలు వేసవిలో పక్వమౌతాయి. కొన్ని రకాలు రెండు పంటలిస్తాయి. దీని

కాయ పక్వమయ్యేందుకు మూడు నుండి ఆరు మాసాలు పడుతుంది.

దక్షిణ ఆసియాలో మామిడిని వేల సంవత్సరాలుగ సాగుచేస్తున్నారు. క్రీ.పూ. 5-4 శతాబ్దాల మధ్య నాటికి ఇది తూర్పు ఆసియాను చేరింది. క్రీ.శ. 10వ శతాబ్దం నాటికి తూర్పు ఆఫ్రికాలో దీని సాగు మొదలైంది. తర్వాత ఇది పెరిగేందుకు అనువైన శీతోష్ణస్థితులున్న బ్రెజిల్, వెస్ట్ ఇండీస్, మెక్సికో లలో దీని సాగు ప్రారంభమైంది.

ప్రస్తుతం ప్రపంచంలోని మామిడి సాగు మొత్తంలో దాదాపు సగం భారతదేశంలోనే జరుగుతున్నది. తర్వాతి స్థానం చైనాది. మామిడి పండ్ల ఉత్పత్తిలో భారత్ అగ్రగణ్యమైనదైనా, అంతర్జాతీయ మామిడి పండ్ల వాణిజ్యంలో భారత్ వాటా ఒక శాతాన్ని మించదు. తన ఉత్పత్తిలో సింహభాగాన్ని భారత్ తానే వినియోగించుకుంటుంది.

రుచి, గుజ్జు విషయంలో వివిధ రకాల మధ్య వ్యత్యాసమున్నప్పటికీ, సాధారణంగ మామిడి పండ్లు తియ్యని రుచితో ఉంటాయి. మామిడి కాయను పచ్చిగ, పుల్లగ ఉన్నప్పుడే మన ఆహారంలో వివిధ రూపాలలో వాడటం అందరెరిగినదే. అలాగే పక్వమైన మామిడి పండ్లను ఎంతో ఇష్టపడి తింటారు. పచ్చి మామిడి తురుమును ఎండబెట్టి నిల్వచేసికొని వాడుకోవటం కూడా తెలిసిందే. తెలుగువారికి మామిడి రుచులు ప్రత్యేకం.

100 గ్రా. ల మామిడిలో 60 కి.కెలోరీల శక్తి ఉంటుంది. మామిడి తొక్కు గుజ్జులలో కెరోటినాయిడ్‌ల వంటి వర్ణద్రవ్యాలు, పాలీఫీనాల్‌లు, ఒమేగా-3 మరియు -6 పాలీ అన్‌శాచ్యురేటెడ్ ఫాటీ ఆమ్లాలు ఉంటాయి. మాంగిఫెరిన్ అనే జాంథోనాయిడ్ మామిడిలో మాత్రమే కనిపిస్తుంది. వివిధ మామిడి రకాలలో ఈ రసాయనాలు, పోషకాంశాలు మారతాయి. మామిడి ఆకులు, కొమ్మలలో ఉండే నూనెలను, స్రావాలను తాకినపుడు కొందరిలో డెర్మటైటిస్ (చర్మవ్యాధి) కలగవచ్చు.

సాంస్కృతికపరమైన ప్రాముఖ్యత

తూర్పు భారతదేశపు దర్భాంగ ప్రాంతంలో మొగల్ చక్రవర్తి అక్బర్ లక్ష మామిడి చెట్లతో మామిడి తోటను నాటాడంటారు. సాంప్రదాయంగ అంబిక అనే జైన దేవతను మామిడి చెట్టు నీడలో కూర్చున్న భంగిమలో చూపుతారు. హైందవంలో గణేశుడు పరిపక్వమైన మామిడి పండును పట్టుకొని ఉన్నట్లుగ ఉండటం భక్తుల పరిపూర్ణతకు సంబంధించిన మోక్షప్రాప్తికి సంకేతంగ భావిస్తారు. సరస్వతీ దేవి ఆరాధనలో మామిడి పూతను ఉ

పయోగిస్తారు. తెలుగు, కన్నడ లోగిళ్ళలో ఉగాది పర్వదినాన ఆరగించే ఉగాది పచ్చడిలో పచ్చి మామిడి ముక్కలది ప్రత్యేక స్థానం.

ఎండు మామిడి తొక్కలను, గింజలను ఆయుర్వేద ఔషధాలలో వాడతారు. మామిడి పిందె ఆకారాన్ని కుట్లు, అల్లికలు, ఆభరణాల తయారీలలోనేకాక, అనేక కళారూపాలలో భారతదేశం, ఇరాన్ తోపాటు అనేక దేశాలలో అనాదిగ వాడుతుండటాన్ని గమనించవచ్చు. తమిళనాట మామిడి, పనస, అరటి పండ్లను వాటికిగల తీపి రుచి, వాసనలవల్ల 'రాయల్‌ఫ్రూట్స్'గ వ్యవహరిస్తారు.

ఉర్దూకవి మీర్జా అసదుల్లా ఖాన్ గాలిబ్ తనకు మామిడి పండ్లపట్లగల ఇష్టాన్ని తెలిపే ఎన్నో కథలు ప్రస్తావించాడు. విశ్వకవి రవీంద్రుడు తనకు మామిడి అంటే గల మక్కువకు ప్రతీకగా అన్నట్లు మామిడి పూత గురించి **'ఆమెర్ మోంజోరి'** అనే పేరుతో కవితలు వ్రాశాడు. మహాకవి కాళిదాసు మామిడి పండ్లను ప్రశంసిస్తూ పాడాడు.

ఆస్ట్రేలియాలో సాంప్రదాయంగ ప్రతి సంవత్సరం కాపులోని ఒక పళ్ళెపు మొదటి పండ్లను ధర్మకార్యానికై వేలానికి పెట్టి అమ్ముతారు.

ఆమ్రఫలం – సంస్కృత వాఙ్మయము :

శ్లో॥ ఆమ్రశ్చాతో రసాలోఽసౌ సహకారోఽతిసౌరభః ।
మాకందః పికబన్ధుః స్యాద్రసాలః కామవల్లభాః ॥ 1

శ్లో॥ ఆమ్రో గ్రాహీ ప్రమేహాఽసకఫపిత్తవ్రణాఞ్జయేత్ ।
తత్ఫలం బాలమత్యమ్లం దోషత్రయాఽసజిత్ ॥ 2

శ్లో॥ పక్వం తు మధురం వృష్యం స్నిగ్ధం హృద్యం బలప్రదమ్ ।
గురు వాతహరం రుచ్యం వర్ణ్యం శీతమపిత్తలమ్ ।
రసస్తస్య సరః స్నిగ్ధో రోచనో బలవర్ణకృత్ ॥ 3

శ్లో॥ సహకారం చ వాతఘ్నం పిత్తశ్లేష్మ వినాశనమ్ ।
కషాం మధురం వృష్యం గురు స్నిగ్ధం విశేషతః ॥ 4

శ్లో॥ పక్వామ్రం జనయేదాయుమసి శుక్రబలప్రదమ్ ।
శుష్కామ్రం తు కషాయామ్లం భేదనం కఫవాతజిత్ ॥ 5

– మదనపాల నిఘంటుః ।

శ్లో॥ ప్రఫుల్లచూతఙ్కురతీక్షణసాయకో
ద్విరేఫమాలా విలసద్ధనుర్గుణః ।
మనాంసి వేద్ధుం సురతప్రసఙ్గినాం
వసన్తయోద్ధా సముపాగతః ప్రియే ॥ ఋతుసంహారః -6.1

శ్లో॥ వాపీజలానాం మణిమేఖలానాం
శశాఙ్కభాసాం ప్రమదాజననామ్ ।
చూతద్రుమాణాం కుసుమాన్వితానాం
దదాతి సౌభాగ్యమయం వసన్తనః ॥ ఋతుసంహారః -6.3

శ్లో॥ తామ్రప్రవాళస్తబకావనమ్రాః
చూతద్రుమాః పుష్పితచారుశాఖాః ।
కుర్వన్తి కామం పవనావధూతాః
పర్యుత్సకం మానసమఙ్గనానామ్ ॥ ఋతుసంహారః -6.15

6.1, 6.3, 6.15 ల వ్యాఖ్యకై 'ఋతుసంహారః - మృణాలినీవ్యాఖ్య' చూడగలరు. ✦



If you keep your faith unshaken and your heart always open to me then all difficulties, however great, will contribute the greater perfection of your being.

- The Mother.



గోమాహాత్మ్యము

- రచయిత - కీ॥శే॥ అవ్వారి గోపాలకృష్ణమూర్తి శాస్త్రి

వసువులకు కూతురు, ఆదిత్యులకు చెల్లి, రుద్రులకు తల్లి, అమృతమునకు నిలయము, అయిన గోమాతను 'శ్రీమాత'గా గౌరవించుకొన్న వారు భారతీయులు. మానవులకే కాదు సకల జంతువులకు మేలు కలగాలని కోరుకొనుట, వారి సహృదయతకు నిదర్శనము. "శం నో అస్తు ద్విపదే, శం చతుష్పదే".

భూమాతా, గంగామాతా, గోమాతా అంటూ ప్రకృతిని దైవంగా సంభావించిన సంస్కృతి ఇది. తానున్న గ్రామం (దేశం) తోబాటు, విశ్వమంతా సంపదలతో పరిపుష్టం కావాలని కోరుకొన్న వేదధర్మానికి ఆధారమైనది గోవు. సర్వదేవతా స్వరూపంగా ఆ గోవును పూజించు కొన్న సంప్రదాయం వీరిది. యజ్ఞనిర్వహణకు దేవతారాధనకు గో సంపద ప్రధాన ద్రవ్యము.

గోవు యొక్క గొప్పతనాన్ని వేదాల నుండి (నమో గోభ్యః) వివిధములైన ప్రాంతీయ భాషల వఱకు, అన్నీ వేనోళ్ళ కీర్తించాయి. క్షీరసాగరమునుండి పుట్టిన మహాలక్ష్మికి, సహోదరియైన కామధేనువుయొక్క సంతతియే ఈ గోసమూహము. కృష్ణుడు, గోవులను, గోపాలకులను రక్షించి, గోవిందుడైనాడు. లోకములచే అభినందనీయుడైనాడు.

గోమహిమను కీర్తించినా, భక్తితో విన్నా, గోవును పవిత్రంగా చూచినా నమస్కరించినా, దానము చేసినా, శ్రద్ధగా పోషించినా, మానవులకు పాపములు పరిహరింపబడతాయి. సమస్త మంగళములు సిద్ధిస్తాయి. గోదానము చేసిన వారితోబాటు, వారి వంశములోని వారికి, పుణ్యలోకాలు లభిస్తాయి. భయములు, ఆపదలు తొలగిపోతాయి.

గోమూత్రం, గోమయం, గోక్షీరం, గోదధి (పెరుగు) గోఘృతం (నెయ్యి) ఈ ఐదు, పంచగవ్యములు. వీటిని పద్ధతి ప్రకారం స్వీకరిస్తే ఎముకలలో, చర్మంలో గూడు కట్టుకొని ఉన్న పూర్వజన్మకృత పాపములన్నింటిని, నిప్పుకట్టెలను దహించినట్లు నశింపజేస్తాయి. శుభకార్యములన్నింటిలోను ఈ పంచగవ్య ప్రాశన జరుగుతుంది. దశదానములలోను, గోదానము మొదట పేర్కొనబడింది. శిశుపోషణలో, తల్లిపాల తర్వాత

ఔషధగుణములు కల ఆవుపాలు శ్రేష్ఠతమములనుట సత్యము. అనుభవసిద్ధము. గోవులే ధనములు. పురుషార్థ సాధనములు. అవి యెక్కడ సుఖంగా ఉంటే, అక్కడ శాంతి సంపదలు వర్ధిల్లుతాయి.

ఈ విధంగా సాగింది శ్రీ అవ్వారి గోపాలకృష్ణమూర్తిశాస్త్రి గారి 'గోమాహాత్మ్యము' గ్రంథము. ఇది ఒక గోవిజ్ఞాన సర్వస్వము. ఇందులో 'గోపూజా విధానము' కూడా చేర్చి ముద్రించుట మిక్కిలి ప్రయోజనమును చేకూర్చేదిగా ఉన్నది.

శాస్త్రిగారు ఇందులో దిలీపుడు చేసిన గోసేవావ్రతము, దశరథుడు, అంబరీషుడు చేసిన గోదాన వ్రతము, గౌతముని గోప్రదక్షిణ ఫలము, భూభారభరణంలో గోవుకున్న ప్రాధాన్యత, గోపూజాఫలము, గోరక్షణ చేసిన బాల శివాజీ వీరగాథ మొ॥ విషయములెన్నో చక్కగా వివరించారు. గోవు సత్యనిష్ఠను తెలియజేసే 'గోవ్యాఘ్రసంవాదము', గోమహిమమును తెలియజేసే సందర్భములను వివిధ పురాణముల నుండి సప్రమాణములుగా వర్ణించారు. గోవు గొప్పతనాన్ని నిరూపించే నాటి మహర్షుల వాక్యములతో బాటు, నేటి మహనీయుల వాక్యములను కూడా ఉదాహరిస్తూ హృదయంగమముగా వివరించారు. గోవధ నిషేధాన్ని పూర్వులు అమలు పరచిన పద్ధతులను ఉపదేశించి, ఇప్పటివారు అనుసరింప వలసిన విధానాన్ని ఉద్ఘాటించారు. పాశ్చాత్యుల సద్భావనలను ప్రకటించారు. ఆధునికులు చేసినప వివిధ పరిశోధనాంశములను సోదాహరణంగా వెల్లడించారు. గో సంపద, మానవులకు ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని చేకూర్చేదిగా తెలియజేస్తూ, అది చతుర్విధ పురుషార్థ సాధనముగా పరిణమించిన విధానాన్ని నిరూపించారు. శాస్త్రిగారు దైవభక్తులు, గొప్ప ఉపాసకులు. శాస్త్ర పరిజ్ఞానంతో బాటు దేశభక్తి, ధర్మచింతన వీరిలో సమృద్ధిగా ఉన్నాయి. 'అవ్వారి' అన్న ఇంటి పేరు సమృద్ధిని తెలియజేస్తోంది. గోపాలకృష్ణమూర్తి అన్నపేరు గోప్రీతిని ప్రకటిస్తోంది. శాస్త్రిగారు శ్రీ హనుమచ్చరితామృతము, శ్రీకృష్ణచరితామృతము, శ్రీభగవన్నామామృతము, తులసీపూజా మొదలగు గ్రంథములు రచించి సహృదయులైన భక్తులకు ఆధ్యాత్మిక రహస్యములను, ఉపాసనామార్గములను ఉపదేశించి ధన్యులైనారు. భక్తితో వారి వాగమృతాన్ని ఆస్వాదించినవారు పుణ్యాత్ములవుతారు. ఇది ప్రతి ఒక్కరు చదివి, భద్రపరచుకొన వలసిన గ్రంథం. పునర్ముద్రణ ప్రయత్నం చేసినవారి కుమారులు అభినందనీయులు.

డా॥ తూములూరి శ్రీదక్షిణామూర్తిశాస్త్రి, పొన్నూరు.

ప్రతులకు : వెల : రూ. 35/-
అవ్వారి వెంకట హనుమ దీక్షితులు, వరగాని పోస్టు, గుంటూరు జిల్లా, 522 235, సెల్ : 9010480721
అవ్వారి ఉమాశంకర దీక్షితులు, పాత గుంటూరు, సెల్ : 9440790381